



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 24 మార్చి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 152

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. దశమి రా.12.34, ఉత్తరాషాఢ రా.12.24, వర్జ్యం ఉ.8.07 నుంచి 9.45 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.35 నుంచి 1.22 వరకు తిరిగి మ. 2.55 నుంచి 3.42 వరకు

## లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ పోడ్ కాస్ట్
# ఇక 10 భాషలలో

● గుజరాతీ, తెలుగు, పంజాబీ, బెంగాలీ, కన్నడ, మరాఠీ, అస్సామీ, ఒడియా, తమిళం, మలయాళంలలో ● రెండవ పోడ్ కాస్ట్‌లో ప్రధాని మోడీ ఆసక్తికర సంభాషణలు ● అనువాదాలను పోస్టు చేసిన పబ్లిక్ బ్రాడ్ కాస్టర్ దూరదర్శన్ ● ప్రపంచ శాంతితో సహా పలు అంశాలపై ఆసక్తికర సమాధానాలు ● తన గత జీవితం, రాజకీయాలు, ప్రస్తుత పాలనపైనా చర్చ ● అంతర్జాతీయ ఘటనలు, యుద్ధాలు, ట్రంప్ నిర్ణయాలపైనా జవాబులు

ఆదివారం విడుదలైన లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ పోడ్ కాస్ట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ కనిపించారు. దాదాపు మూడు గంటలపాటు జరిగిన సం భాషణలో ప్రధాని మోదీ తన బాల్యం, వ్యక్తిగత క్రమశిక్షణ, దౌత్యం, నాయకత్వం మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు రష్యా కౌంటర్ వ్లాదిమిర్ పుతిన్ తో సహా ప్రపంచ నాయకులతో తన సంబంధాల గురించి మాట్లాడారు. మోడీతో కలిసి లెక్స్ ఫ్రిడ్ మాన్ పాడ్ కాస్ట్ లో జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ తో చర్చించారు. ఆదివారం నాటి లెక్స్ పాడ్ క్యాస్ట్ రెండవ పోడ్ కాస్ట్ గురించి మరిన్ని వివరాలలోకి వెళితే అమెరికన్ పరిశోధకుడు మరియు పోడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్ మాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాడ్ క్యాస్ట్ ఎపిసోడ్ ఇప్పుడు 10 కంటే ఎక్కువ భాషలలో అందుబాటులో ఉందని, దానిని వినమని ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రధాని ఆదివారం అన్నారు. ఇటీవలి పాడ్ క్యాస్ట్ ఇప్పుడు బహుళ భాషల్లో అందుబాటులో ఉంది! ఇది సంభాషణను విస్తృతత ప్రేక్షకులకు అందుబాటు లోకి తీసుకురావడానికి ఉద్దేశించబడింది.



6 లో

## మైనారిటీలను చెడుగా చూపాలని బీజేపీ వ్యూహం
వక్ఫ్ బిల్లుపై కాంగ్రెస్ నేత

● వక్ఫ్ బిల్లుతో వారి రాజ్యాంగంపై దాడి
● కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ కీలక వ్యాఖ్యలు

వివరాలు-6లో



## లద్దాఖ్‌లో చైనా కౌంటీలు.. సరిహద్దు వివాదంలో కొత్త మలుపు



6 లో

● ఇటీవలే లద్దాఖ్‌లో ఇరు దేశాలు సైన్యాన్ని ఉప సంహరణలు ● ఉద్రిక్తతలు తొలగిపోతున్న పసమయంలో కొత్త కుట్రలు ● తాజా పరిస్థితులపై భారత్ ఆగ్రహం!

## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను
# ఘనంగా నిర్వహించాలి

● అంచనాకు మించి భక్తులు వేడుకలకు హాజరయ్యే అవకాశం ● భారీ ఏర్పాట్లు చేయండి ● వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియం పరిశీలన ● ప్రజా పాలనలో సర్వమతాల సముద్దరణకు ప్రభుత్వం కట్టుబడిఉంది ● తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధి ● రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

దక్షిణ అయోధ్య అయిన భద్రాచలంలో సీతా రాముల కల్యాణ ఉత్సవాన్ని తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది ప్రజలు భక్తి తో వీక్షిస్తారని , ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని , ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.



3 లో

# బీసీలను ఏకం చేస్తాం

● బీసీ రాజకీయ నాయకుల్లో చైతన్యం రావాలి ● మండలిలో బీసీల సమస్యల గురించి తాను మాట్లాడుతుంటే బీసీ ఎమ్మెల్సీలు వెళ్లిపోయారు ● బీసీలను మోసం చేస్తే బీసీ నేతలను సైతం ప్రశ్నించాలి ● బీసీల సమస్యలను పట్టించుకునే పత్రికలను ఆస్వాదించాలి ● ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



3 లో

## దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు
# ఏం సంబంధం?

● తెలంగాణ జీడీపీలో ఆదిలాబాద్, ములుగు, ఆసిఫాబాద్ వెనకబడి ఉంటే... వాటా అక్కర్లేదా? ● లిక్కర్ దొంగలంతా ఒకే చోట జమై మోదీపై దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నరు ● ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానేలేదు ● కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది.



3 లో

## నేటి నుంచి పార్లమెంట్‌లో
# అరకు కాఫీ స్టాళ్లు



6 లో

**ఇప్పటికే 2 కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి**

పార్లమెంట్ ప్రాంగణంలో 2 కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు ఆయన అవకాశం కల్పించారు. సంగం 1,2 కోర్టు యార్డ్ వద్ద స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ అనుమతించారు. ఆయన ఆదేశాలతో రెండు స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని లోక్‌సభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు జారీ చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సన్ రైజర్స్
# సూపర్ విక్టరీ

● ఉప్పల్ స్టేడియంలో బౌండరీల వర్షం ● రాజస్థాన్ పై 44 పరుగుల తేడాతో గెలిచిన సన్ రైజర్స్ ● సన్ రైజర్స్ తరపున తొలిసారిగా ఆడుతున్న ఇషాన్ కిషన్ ● 47 బంతుల్లో 106 నాటౌట్ ● 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగులు చేసిన సన్ రైజర్స్ ● గతేడాది 287/3 స్కోరు చేసిన సన్ రైజర్స్ ● ఐపీఎల్‌లో అత్యధిక స్కోరు రికార్డు నమోదు చేసిన ఎస్ఆర్ హెచ్ ● నేడు రెండు పరుగుల తేడాతో ఆల్ టైమ్ రికార్డు మిస్



8 లో

ఐపీఎల్ సీజన్లు మారినా, సన్ రైజర్స్ హైదరాబాద్ దూకుడులో మార్పే లేదు. ఎస్ఆర్ హెచ్ బ్యాటర్లు గత సీజన్ లో బౌలర్లను ఎలా చీల్చిచెండాడారో, ఈ సీజన్ లోనూ అదే విధంగా ఆడుతున్నారు.

## హౌతీలపై అమెరికా
# భారీ దాడులు



6 లో

**మరో యుద్ధం వచ్చినట్లేనా.?**

అమెరికా, దాని మిత్ర దేశాలకు చెందిన నౌకలపై దాడులు చేస్తున్న హౌతీ తిరుగుబాటు దారులపై కొన్ని రోజులుగా దాడులు చేస్తున్న అమెరికా తాజాగా.. యెమెన్లోని హొదైదా నగరంలోని విమానాశ్రయంపై దాడులు చేసింది. యెమెన్ ఉత్తర ప్రావిన్స్ సాదాలోని సహార్, కితాఫ్ ప్రాంతలపై అమెకన్ దళాలు బాంబు దాడులు నిర్వహించాయి. సెంట్రల్ ప్రావిన్స్ మారిబ్పై.. ఐదు సార్లు వైమానికి దాడులు చేశాయి.

## సీఎం రేవంత్ రెడ్డి
# దమ్మున్న మగాడు

● అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక ఘట్టం ● ఏ ముఖ్యమంత్రి తీసుకోని నిర్ణయం రేవంత్ రెడ్డి తీసుకున్నారు ● బడుగు బలహీన వర్గాలను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీయే ● బీజేపీ, బీఆర్ఎస్ దొందు దొందే ● చీకట్లో అలై బలై పగట్లో తిట్ల వర్షం ఆ పార్టీల నిజ స్వరూపం ● మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ

కాంగ్రెస్ పార్టీ చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర తిరగ రాశరని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ ఎస్సీ బిల్లుల ఆమోదాన్ని హర్షిస్తూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



3 లో



# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ గారు ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణా రూపొందించిన విశ్వా వసు నామ సంవత్సర పంచాంగమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అర్చకులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దానికి భగవంతుని కృపప ఉండాలని దానికి అర్చకులుగా మీ వంతు సహకారంగా క్షేమంగా సుభిక్షంగా ఉండేందుకు ప్రతినిత్యం భగవంతుని అర్చన చేయాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్చకులకు ప్రతినెలా వేతనాలు అందే విధంగా చూస్తున్నామని త్వరలో కూడా ధూప దీప నైవేద్య అర్చకులకు మెరుగైన వేతనం అందే విధంగా కృపషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శైలజ రామయ్య ర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ గారు, అడిషనల్ కమిషనర్ కృపష్ణవేణి, రీజనల్ కమిషనర్ రామకృపష్ణారావు పాల్గొని పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మాట్లాడుతూ నామ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం సుసపన్నం గా వెలుగొందుతుందని అన్నారు. అర్చకుల ఆశయ సాధన కొరకు రాష్ట్ర సంఘం నిర్విరామంగా శ్రమిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు అన్నవజ్జల ప్రసాద్ శర్మ తిరునగరి వెంకటాద్రి స్వామి కోశాధికారి నందనం హరికిషన్ శర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణి కుమార్ శర్మ కన్వీనర్ అమరేశ్వర శర్మ విశాలాక్షి ఉపాధ్యక్షులు మహేషు, ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు అర్చకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్

# నిజస్వరూపం బహిర్గతం

● తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు ● దక్షిణ భారత అభివృద్ధిపై బీజేపీ దృక్పథం ● కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసంగంలో కీలక అంశాలు వెలువడ్డాయి. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గాల వునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నిజస్వరూపం బయటపడిందని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన సమావేశంలో ఈ రెండు పార్టీలు పోటీపడి మాట్లాడిన తీరు, దేశంలో లేని సమస్యను సృఎష్టించి బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పనిచేయడం, వారి అసలు ఉద్దేశ్యాన్ని బహిర్గతం చేసిందని తెలిపారు. డీలిమిటేషన్ అంశంపై ఇప్పటివరకు పార్లమెంట్లో కానీ, కేబినెట్లో కానీ ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టంగా తెలిపారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు దక్షిణాదికి అన్యాయం జరుగుతోందన్న తప్పుడు ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. తమిళనాడులో డీఎంకే పాలన అవినీతితో నిండిపోయిందని, స్టాలిన్ కుటుంబ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను దాచిపెట్టేందుకు డీలిమిటేషన్ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృఎషి చేస్తోందని, భవిష్యత్తులో కూడా అదే విధంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ దక్షిణాదిలో బలపడకూడదన్న కుట్రతో కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ పార్టీలు కలసి దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల పట్ల తమ విధేయతను నిరూపించుకున్న బీజేపీ, రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా వివక్ష లేకుండా అభివృఎద్ధి పనులను కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. నియోజకవర్గాల వునర్విభజన గురించి చట్ట ప్రక్రియ చాలా స్పష్టమైనదని, ముందుగా జనాభా లెక్కల సేకరణ జరగాల్సి ఉంటుందని, ఆ తర్వాతే చర్చలు, నిర్ణయాలు తీసుకోవచ్చని వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ కలిసి డీలిమిటేషన్ అంశాన్ని కేంద్రంపై దుష్ప్రచారానికి వాడుకోవడం తగదని పేర్కొన్నారు. గత పదిన్నరేళ్లుగా నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృఎద్ధి చెందుతుందని, సమర్థవంతమైన పరిపాలనతో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని వివరించారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని, దేశ అభివృఎద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

హుస్నాబాద్ అభివృద్ధిపై సమీక్ష మంత్రి పోన్నం ప్రభాకర్ కీలక సూచనలు




తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృఎద్ధిపై మంత్రి పోన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల అదనపు కలెక్టర్లు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వరి కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీ త్వరలో జరగనుంది. ఉగాది నుంచి నల్గొండ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమవుతుందని, ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నా, అధికారులు వాటిని పరిష్కరించకుండా, మంత్రివర్గ దృఎష్టికి తేవకుండా ఉంటే, ఆందోళనలకు కారణం అధికారులే అవుతారని మంత్రి హెచ్చరించారు.

# పెంచిన రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలి

● అందుకోసం ప్రభుత్వం జీవో జారీ చేయాలి ● 42 శాతంకు పెంచుతూ రెండు బిల్లులు పాస్ చేయడం చారిత్రాత్మకం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతిజ్ఞతలు ● 26 బి.సి సంఘాల సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన రిజర్వేషన్లను వెంటనే అమలు చేసేందుకు జీవో జారీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృఎష్ణయ్య డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 29 శాతం నుంచి 42 శాతంకు పెంచుతూ అలాగే స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచుతూ రెండు బిల్లులు పాస్ చేయడం చారిత్రాత్మకం అందుకు ముఖ్యమంత్రికి కృఎతిజ్ఞతలు తెలువుతున్నాం. ఆదివారం బి.సి భవన్ లో 26 బి.సి. కుల సంఘాల నాయకులు శ్రీ మణికంత, రాజు నేత అధ్యక్షతన సమావేశం జరిపారు. భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్. కృఎష్ణయ్య ప్రసంగిస్తూ ఈ బిల్లు చట్టం చేయాలి. వెంటనే ప్రభుత్వం రెండు జీవోలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ బిల్లులను కేంద్రానికి పంపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులువుకోవాలని చూడడం సరికాదు. బీహార్, తమిళనాడు ప్రభుత్వాలు గతంలో అనుసరించిన విధాన ప్రక్రియను ఇక్కడ కూడా పాటించాలని కోరారు. బీహార్ లో, తమిళనాడులో రిజర్వేషన్లు పెంచినప్పుడు బిల్లులు పాస్ చేయడానికి చట్టాలు చేసినప్పుడు మొదట ఉవోలు జారీ చేసి ఉద్యోగాలు భర్తీ చేశారు. తర్వాత కొందరు కోర్టు పోయినప్పుడు. సుప్రీంకోర్టు రిజర్వేషన్లను కొట్టివేస్తే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ చేసింది. ఈ ధపా సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలుస్తుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీ చట్టం చేసింది. అలాగే సుప్రీంకోర్టు ఈడబ్లూఎస్ కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కొనాలలో చూస్తే కేసు గెలుస్తుంది. చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు. కావున కేసు గెలుస్తుంది. జయలలిత గతంలో తమిళనాడు బీసీల కొరకు తమిళనాడు నుండి అఖిలపక్షాన్ని తీసుకొని వచ్చి ఢిల్లీలోనే ఉండి ఇక్కడ బిల్లు పాస్ అయ్యేంతవరకు తమిళనాడు బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ అయ్యేంతవరకు ఇక్కడి ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే బిహార్ లో ఇటీవల అసెంబ్లీలో బిల్లు పాస్ అయిన ప్రభుత్వం జారీ చేసింది. ఉద్యోగాలు కూడా భర్తీ చేశారు. ఆ తరువాత కోర్టులో కేసు వేశారు. ఇక్కడ కూడా మొదట న్యాయ నివుణులను సంప్రదించాలి. అని సలహా ఇచ్చారు. ఈ ప్రక్రియ అంత పాటించి కూడా కేంద్రం మీద నెత్తి చేతులు దులువు కోరాదు. మొత్తం ప్రణాళిక పాటించాలని కోరారు. చట్టసదలలో బీసీ.లకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా సమగ్ర కులగణనను చేపట్టాలని డిమాండి చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు నీటి కోటా కల్పించాలని, విద్య, ఉద్యోగాలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు పెంచాలని అన్నారు. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లుకల్పించాలని, బీసీ విద్యార్థులకు 100 శాతం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఓబీసీ సిట్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యుస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మణికంత, రాజు నేతి, నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, మోదీ రామ్ దేవ్, భాస్కర్ ప్రజాపతి రమాదేవి, గుజ్జరి రాఘవేందర్, యాదయ్య గౌడ్, నర్సింహా గౌడ్, నరేశ్ ముదిరాజ్, స్వామి గౌడ్, రవీందర్ యాదవ్, కుమార్: యాదవ్ మల్లేశం, బాలయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రాలతో చర్చించాకే

## డీలిమిటేషన్‌పై ముందుకెళ్లాలి: కేకే



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః దేశంలోని అన్ని రాష్ట్రాలతో చర్చించాకే కేంద్రం డీలిమిటేషన్పై ముందుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డీలిమిటేషన్ అంశంపై చర్చలు జరుగుతున్నాయన్నారు. పార్లమెటులో చట్టం ఆమోదం పొందాకే కేంద్రం డీలిమిటేషన్ చేయాలన్నారు. పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం ఇంకా పెరగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కొన్ని రాష్ట్రాలు కేవలం సీట్లు గురించి మాత్రమే పోరాడటం లేదు.. పార్లమెంటులో తమ గళానికి ప్రాధాన్యత ఉండాలని అంటున్నాయని కేకే అన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే

● అడుగడుగునా తెలంగాణకు అన్యాయమే ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఏండ్లకేండ్లు ఈ ప్రాంతాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు అడుగడుగున అన్యాయమే చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనని విమర్శించారు. వీళ్లలో ఒకరు మంచోళ్లు, మిగతావాళ్లు లంగలు అన్నట్టు కాదని, ఇద్దరూ ఇద్దరేనని వ్యాఖ్యానించారు. బీజేపీ 1998 నుంచి తెలంగాణను మోసం చేస్తోందని, ఇక కాంగ్రెస్ పార్టీ మోసాల గురించి చెప్పనక్కరలేదని, ఏండ్లుగా మోసమేనని అన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా మోదీ ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షల చొప్పున వేస్తానని అన్నారని, మరి మీ ఖాతాల్లోకి రూ.15 లక్షలు వచ్చినయా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రూ.15 లక్షలు కాదు కదా.. కనీసం 15 రూపాయలు ఇయ్యకపోయినా కరీంనగర్లో బీజేపీకి ఓట్లు మాత్రం బాగనే గుద్దుతున్నరని వ్యాఖ్యానించారు. అంతేగాక ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలిస్తానని మోదీ చెప్పిండని, మరి 11 ఏళ్లలో 22 కోట్ల ఉద్యోగాలు రావాలని, మరె వచ్చినయా అని ప్రశ్నించారు. అక్కడ బీజేపీ మోసం, ఇక్కడ కాంగ్రెస్ మోసం అని విమర్శించారు. అక్కడ బీజేపీ.. ఖాతాల్లో నగదు, ఉద్యోగాల పేరు చెప్పి మోసం చేసిందని, ఇక్కడ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 420 అబద్ధవు హామీలు, చేతగాని మాటలతో మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. తాను చెప్పిన నక్క కథ కాంగ్రెస్ గురించో, బీజేపీ గురించో కాదని, కాంగ్రెస్, బీజేపీ ఇద్దరి గురించని అన్నారు. కథలో నక్క రంగు బయటపడినట్టే వీళ్ల అసలు రంగు కూడా బయటపడే రోజు వస్తదని వ్యాఖ్యానించారు. బీజేపీ మోసం నిన్న ఇయ్యాల మొదలైంది కాదని చెప్పారు.

కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 1998లో ఒక ఓటు వేయండి రెండు రాష్ట్రాలు ఇస్తమని బీజేపీ కాకినాడలో ఒక తీర్మానం చేసింది. మరి బీజేపీ రాష్ట్రం ఇచ్చిందా..? ఇయ్యలే. కాకినాడ తీర్మానాన్ని కాకి ఎత్తుకుపోయింది. బీజేపీ అయ్యాల్నే అట్ల మోసం చేసింది. ఇగ కాంగ్రెస్ మోసం గురించి చెప్పనక్కరలేదు. ఆ పార్టీ మొదటి నుంచి తెలంగాణను మోసం చేస్తూనే వచ్చింది. కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తమని చెప్పిన ఓట్లేసింద్రు. ఇందిరమ్మ రాజ్యంల ఎంత అరాచకం జరిగిందో కొందరు మర్చిపోయినట్లున్నరు. అని వ్యాఖ్యానించారు

ఇయ్యాల భూమికి జానెడున్నోడు, మూడు ఫీట్లున్నోడు ఎగిరెగిరి పడుతున్నడు కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ పార్టీలు రెండూ తెలంగాణ ప్రజలను ఏళ్లుగా మోసం చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపైనా, రేవంతడ్డిపైనా, బీజేపీపైన విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టిన సందర్భాన్ని గుర్తుచేశారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టినప్పుడు చేసిన వాగ్దానాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. తాను గొంగలి వురుగునైనా ముద్దాడుతా.. కుష్ఠురోగినైనా కౌగిలించుకుంటా.. ఆరెస్సెస్ నుంచి ఆర్ఎస్యూ దాకా, లెఫ్ట్ నుంచి రైట్ దాకా అన్ని పార్టీలను కలువుకుపోతా.. మీరు ఓట్లేసి మమ్మల్ని ఎంపీలు, ఎమ్మెల్యేలు చేస్తే ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధిస్తా.. మధ్యలో తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి.. అని నాడు కేసీఆర్ చెప్పిన సందర్భాన్ని గుర్తుచేశారు. అంతటి చిత్తశుద్ధితో కేసీఆర్ పార్టీ పెట్టారని అన్నారు. ఇయ్యాల భూమికి జానెడు ఉన్నోడు, మూడు ఫీట్లు ఉన్నోడు ఎగిరెగిరి పడుతున్నడని, తెలంగాణ గురించి ఏం తెల్వనోడు గూడా కేసీఆర్ ఏంజేసిండని మాట్లాడుతున్నరని ఎద్దేవా చేశారు. కాలం మనది కానప్పుడు వానపాములు కూడా నాగుపాములై బుసలు కొడుతుంటే చూడాలని, గ్రామ సింహాలు కూడా సింహాల లెక్క గర్జిస్తుంటే చూడాలని చెప్పారు

### ప్రజలకు సేవలు అందించడంలోనే

# నిజమైన ఆనందం

**ఎంపీ ఎం రఘునందన్ రావు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; ప్రజలకు సేవలు అందించడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ లేని రఘునందన్ రావు అన్నారు. ఆదివారం మెదక్ ఎంపీ ఏం రఘునందన్ రావు వుట్టినరోజు సందర్భంగా పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు అభిమానులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థంగా సేవను అందించడంలోనే రాజకీయ నేతలకు ఆనందం ఉంటుందన్నారు. ఎంపీ రఘునందన్ రావు జన్మదిన సందర్భంగా బైండ్ల కుమార్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మెదక్ పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య మెట్రో రైలు సాధించడం జరిగింది విద్యార్థుల కోసం నవోదయ విద్యాలయాలు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న రఘునందన్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలతో, బంధు, మిత్రుల తో కలిసి ఆనందంగా జీవించాలని , ప్రజా జీవితంలో తిరుగులేని నాయకుడిగా వెలుగొందాలని, మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవకు మారుపేరుగా నిలువాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా మోర్చ మాజీ అధ్యక్షులు, దిశా కమిటీ మెంబర్ కొల్లోల సుజాత, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగడి బాలరాజు, రామచంద్రపురం పట్టణ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్, దిశా కమిటీ మెంబర్స్ సుజాత న్యాయవాది రామ్మోహన్ బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి, పవన్ ముదిరాజ్, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### దక్షిణాది రాష్ట్రాల ప్రత్యేక

## దేశం డిమాండ్ కచ్చితంగా వస్తుంది



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః డీలిమిటేషన్ (నియోజకవర్గాల వునర్విభజన) అంశం దక్షిణాది రాష్ట్రాలను కుదిపేస్తోంది. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను వునర్విభజన చేస్తే లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గిపోతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణాదికి చెందిన రాష్ట్రాలు డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తున్నాయి. తాజాగా ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తే... దక్షిణాది ప్రత్యేక దేశం కావాలనే డిమాండ్ కచ్చితంగా వస్తుందని అన్నారు. దక్షిణాదిన తిరుగుబాటు వస్తుందని చెప్పారు. బీజేపీపై డీలిమిటేషన్, బీసీ రిజర్వేషన్ల కత్తులు వేలాడుతున్నాయని... వాటిని సమర్థవంతంగా చేయకపోతే బీజేపీకి ఇబ్బందులు తప్పవని అన్నారు.

# ఎల్ అండ్ టీపైనా క్రిమినల్ ప్రాసిక్యూషన్

● మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో లోపాలు ● సీకెంట్ పైల్స్ నిర్మాణంలో వైఫల్యంతోనే మేడిగడ్డ ఏడో బ్లాక్ కుంగింది ● దాని పునర్నిర్మాణ ఖర్చును నిర్మాణ సంస్థ నుంచే వసూలు చేయాలి ● తుది నివేదికలో విజిలెన్స్ సిఫార్సు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణం, నిర్వహణ సమయంలో ఇంజినీర్లు, కాంట్రాక్టు సంస్థ నిర్లక్ష్యం, నిర్మాణంలో లోపాలు ఏడో బ్లాకు కుంగడానికి కారణమై ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందని, ప్రాజెక్టు లక్ష్యం నెరవేరలేదని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పేర్కొంది. బ్యారేజీ నిర్మాణంలో కీలకమైన సీకెంట్ పైల్స్ వేయడంలో తీవ్ర లోపం జరిగిందని, ప్రైమరీ పైల్స్ వేసిన ఒకట్రెండు రోజుల్లో ఆర్సీసీ సీకెంట్ పైల్స్ వేయాల్సి ఉండగా.. నెల నుంచి నెలన్నర తర్వాత వేశారని వెల్లడించింది. సీకెంట్ పైల్స్ ఎలా వేయాలన్నదానిపై తమ అంతర్గత డాక్యుమెంట్నే నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ–పీఈఎస్ అమలు చేయలేదని, నీటిపారుదల శాఖకు చెందిన ఫీల్డ్ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోయారని పేర్కొంది. ఫీల్డ్ ఇంజినీర్లకు సీకెంట్ పైల్స్ గురించి అవగాహన లేదని, ఉన్నతస్థాయి ఇంజినీర్లు పర్యవేక్షణ చేయలేదని పేర్కొంది. సీడీవో ఆమోదించిన డ్రాయింగులను అమలు చేయలేదని, లోపభూయిష్ఠ నిర్మాణం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని వివరించింది. సీకెంట్ పైల్స్ నిర్మాణంలో లోపం వల్ల రాఫ్ట్ కింద పైపింగ్ ఏర్పడి గుంతలు ఏర్పడ్డాయని, అంతిమంగా ఏడో బ్లాక్ కుంగిందని విజిలెన్స్ తుది నివేదికలో స్పష్టం చేసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ చర్యలు కూడా కారణమని, ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లడానికి కారణమైందని, 2021 డ్యాం సేఫ్టీ చట్టం, పీడీపీపీ చట్టం–1984, పీసీ యాక్టు–1988, ఐపీసీలోని 120(బీ), 336, 409, 418, 423, 426 ప్రకారం సంస్థపై క్రిమినల్ ప్రాసిక్యూషన్కు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి సిఫార్సు చేసింది. మేడిగడ్డ ఏడో బ్లాకు స్థానంలో కొత్తది నిర్మించడానికి అయ్యే వ్యయాన్ని నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని సూచించింది. క్రిమినల్ ప్రాసిక్యూషన్కు సిఫార్సు చేసిన 17 మంది ఇంజినీర్లపైనా ఈ చట్టాల ప్రకారమే చర్య తీసుకోవాలని సూచించింది

### చిన్న ఉద్యోగం అని

## చులకన భావనతో చూడొద్దు




తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: చిన్న ఉద్యోగం అని చులకన భావంతో చూడవద్దు, ఇంటిని వీడి అడుగు బయట పెట్టండి అని మహిళలను ఉద్దేశించి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు వ్యాఖ్యానించారు. నీవు నీ కాళ్ళమీద నిలబడ్డప్పుడు మాత్రమే ప్రశ్నించగల్గుతావ్, బ్రతకగలుగుతావ్ అని హరీశ్రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో మహిళా జాబ్ మేళాను హరీశ్రావు ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి వందలాది మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ.. జీవితంలో ఎవరైనా మొదటి అడుగుతోనే ప్రారంభిస్తారు. ఎన్నో విజయగాథలు చూసి, అనుభవంతో చెబుతున్నాను. టాటా, బిర్లా వంటి పెద్ద పెద్ద బిలినీయర్లు చిన్నచిన్న జాబ్లతోనే జీవితం ప్రారంభించారు. చిన్న ఉద్యోగమైనా నీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది, ఇది మీకు జీవితంలో మొదటి అడుగు మాత్రమే. ఇందులో నాలుగు వేల ఉద్యోగాలు ఉన్నాయి.. అవి సిద్దిపేట పిల్లలకు రావాలనేది నా ఆలోచన. జాబ్ మేళ ద్వారా జీవితంలో ముందుకు సాగాలి అని హరీశ్రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పింది. గత ప్రభుత్వంలో నోటిఫికేషన్ వేసినవాటికి సర్టిఫికేట్స్ మాత్రమే ఇచ్చి మేమే ఇచ్చామని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా, రుణమాఫి, తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఎనుములను నమ్మితే అన్ని ఎగావేతలే అని ప్రజలకు తెల్సిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం లో 95 శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చాం. పేదరికం నుండి వచ్చిన సల్మా నేహా అనే మహిళ నాలుగు ఉద్యోగాలు సాధించింది. అడుగు ముందుకు వేయండి మీకు ఎం ఇబ్బంది ఉన్న నేను చూసుకుంటానని హరీశ్రావు భరోసానిచ్చారు.

# దర్మరక్షణకే బజరంగదళ్ లక్ష్యం

### విశ్వహిందూపరిషత్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హిందూ ధర్మ పరిరక్షణ కోసమే బజరంగ్ దళ్ ఆవిర్భవించిందని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్, రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి అన్నారు. భారతీయ వైభవాన్ని ప్రపంచ దేశాలకు చాటేందుకు బజరంగ్దళ్ నిరంతరం సంఘర్షణ చేస్తోందని వివరించారు. ప్రతి బజరంగ్దళ్ కార్యకర్త తన మన ధన వూర్వకంగా ధర్మకార్యంలో పాలుపంచుకోవాలని సూచించారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వైకుంఠ వురం శ్రీ వేంకటేశ్వర స్వామి మందిరంలో బజరంగ్దళ్ భారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదావు 600 మంది కార్యకర్తలు త్రిశూల్ దీక్ష పొందారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ధర్మకార్యంలో ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలన్నారు. హిందూ అమ్మాయిలను చెర బట్టి, మతమార్పిడి చేసే దుర్మార్గుల విషయంలో కఠినంగా ఉండాలన్నారు. మాయమాటలు చెప్పి మతమార్పిడికి పాల్పడే దుండగులకు తగిన బుద్ధి చెప్పే విషయంలో ముందుండాలని సూచించారు. దేవాలయాల భూములు కబ్జాకు గురవుతున్నాయని, దేవాలయాల విషయంలో పాలకుల వివక్షను ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి స్వార్థవూరిత పాలకుల కుట్రలను ఎండగట్టాలన్నారు. ముక్కోటి దేవతలకు నిలయమైన గోవులను రక్షించి ధర్మాన్ని నిలబెట్టాలన్నారు. ప్రతి గ్రామానికి ఒక ఆంజనేయ స్వామి మందిరం ఏ విధంగా ఉంటుందో .. అదేవిధంగా ప్రతి గ్రామానికి బజరంగ్దళ్ కార్యకర్త అవసరం కూడా ఉందన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ.. క్రమశిక్షణ, పట్టుదలతో జీవితంలో రాణించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు సూచించారు. ఉద్యోగం, వ్యాపారం, చదువు, సంస్కారం అన్ని విషయాలలో బజరంగ్దళ్ కార్యకర్త సమాజానికి ఆదర్శంగా ఉండాలని పిలువునిచ్చారు. పేద, ధనిక, నిమ్న ,అగ్ర వర్ణాల భేదం లేకుండా హిందువులంతా సంఘటితమై నిలబడాలని పేర్కొన్నారు. అందుకు బజరంగ్దళ్ కార్యకర్త మూల స్తంభం అన్నారు. సమాజంలో పెరిగిపోతున్న డ్రగ్స్ కల్చర్, లోన్ యాప్స్ ద్వారా అత్యధికంగా హిందువులే నష్టపోతున్నారని ఈ విషయంపై హిందూ యువత జాగ్రత్తగా మసులుకోవాలని సూచించారు. కుటుంబ విలువలు పాటిస్తూ.. సమాజాన్ని సన్మార్గంలో నడిపించాల న్నారు. విధర్మీయుల దాడిని ఎదుర్కొనేందుకు త్రిశూల్ దీక్ష ఉపయోగపడుతుందని చెప్పారు. ధర్మరక్షణ విషయంలో చత్రపతి శివాజీ, చత్రపతి శంభాజీ మహారాజుల వీర పోరాటం.. బలిదానం ప్రతి హిందూ యువకిశోరాలు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. రాబోవు రోజుల్లో హిందువుల మధ్య ఐక్యత రాగం పెంచి, ధర్మాన్ని నిలబెట్టేందుకు కార్యకర్తలు కంకణం కట్టుకోవాలని సూచించారు. అంతకుముందు అయోధ్య రాముడు, ఆంజనేయస్వామి, భరతమాత చిత్రపటాలకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. త్రిశూల్ దీక్ష తీసుకున్న యువకిశోరాలపై వేద పండితులు ప్రత్యేకంగా కురిపించిన పూలవర్షం ఆకర్షణగా నిలిచింది. కార్యకర్తలు జైశ్రీరామ్ నినాదాలతో సభ ప్రాంగణాన్ని మార్మోగించారు. మహిళలు పెద్దలు భారీ సంఖ్యలో హాజరై హిందూ సంఘటన కార్యక్రమంలో పాలుపంచుకోవడం విశేషం. విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ రాష్ట్ర సహ ప్రముఖ్ మధురనేని సుభాష్ చందర్ త్రిశూల్ దీక్ష అవసరం ,దాని గొప్పదనం గురించి వివరించారు. ప్రతి కార్యకర్త నిష్టతో ధర్మం కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ రాష్ట్ర ప్రశిక్షణ ప్రముక్ ముఖేష్, శ్రీధర్ గౌడ్, బజరంగ్ దళ్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి దమ్మున్న మగాడు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర తిరగ రాశరని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ ఎస్సీ బిల్లుల ఆమోదాన్ని హర్షిస్తూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ, ప్రాజెక్టులు కట్టింది, పరిశ్రమలు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాలోనే అన్నారు. ఈ దేశంలో బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలోనే అన్నారు. బ్యాంకుల జాతీయ తరుణ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టి ఈ దేశంలో నిరుపేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన ఘనత ఇందిరా హయంల జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కే దక్కుతుందని, రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దమ్మున్న ముఖ్యమంత్రిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, ఓబీసీ సెల్ తూము వినయ్ కుమార్, తూము మనోజ్ కుమార్, సాధు ప్రతాపరెడ్డి, గూడెపు నాగరాజు, జి.వి.ఆర్, హూసీతోచర్, , తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాఠ్వుత్, వుప్పు రెడ్డి, పనింద్ర, ప్రకాష్, సంతోష్, శంకర్, శివ చౌదరి, పొదుగు అప్పారావు, బండి సుధా, పొన్నం రజిత, మారుతి, జోజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను
# ఘనంగా నిర్వహించాలి

- అంచనాకు మించి భక్తులు వేడుకలకు హాజరయ్యే అవకాశం ● భారీ ఏర్పాట్లు చేయండి
- వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియం పరిశీలన ● ప్రజా పాలనలో సర్వమతాల సముద్ధరణకు ప్రభుత్వం కట్టుబడిఉంది
- తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధి ● రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దక్షిణ అయోధ్య అయిన భద్రాచలంలో సీతా రాముల కల్యాణ ఉత్సవాన్ని తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది ప్రజలు భక్తి తో వీక్షిస్తారని , ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు
చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని , ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్ల పై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్ డబ్ల్యు ఎస్, శానిటేషన్, హెల్త్, రవాణా, ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్లపై వివరాలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. అంతకు ముందు నవమి వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ అన్ని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వేసవి అధికంగా ఉన్నందున మంచినీటి కేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేయాలన్నారు. స్నానఘట్టాలను, ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీలైనన్ని ఎక్కువగా ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కల్యాణం అనంతరం స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శన భాగ్యం కల్పించాలని తెలిపారు. ట్రాఫిక్ కు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా ముందుగానే ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచుకుని నవమి ఉత్సవాలను అట్టహాసంగా జరపాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో దామోదర్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన
# భద్రాచలం ఆలయ అర్చకులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన మంత్రి కొండా సురేఖ, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అర్చకులు, అధికారులు.సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు ఆహ్వానం అందించిన మంత్రి కొండా సురేఖ.
శ్రీరామనవని బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం. అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని అధికారులను ఆదేశించిన సీఎం ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ ఏకం చేస్తాం

- బీసీ రాజ్యాధికారాన్ని సాధిస్తాం ● బీసీల కోసం పరిసంపనైనా కౌగలించుకోవడానికి సిద్ధం
- బీసీ రాజకీయ నాయకుల్లో చైతన్యం రావాలి ● మండలిలో బీసీల సమస్యల గురించి తాను మాట్లాడుతుంటే బీసీ ఎమ్మెల్సీలు వెళ్లిపోయారు ● బీసీలను మోసం చేస్తే బీసీ నేతలను సైతం ప్రశ్నించాలి ● అగ్రవర్గాల చేతుల్లో మీడియా సంస్థలు
- బీసీల సమస్యలను పట్టించుకునే పత్రికలను ఆస్వాదించాలి ● ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలందరినీ ఏకం చేసి బీసీల రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో హైదరాబాద్ బేగంపేట్ లోని హోటల్ టూరిజం ప్లాజా లో జరిగిన బీసీ కమ్మిట్ కోర్ మీట్ జరిగింది. కార్యక్రమలో బీసీ ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బీసీ జేఏసీ చీఫ్ కో ఆర్డినేటర్ గా సూదగాని హరిశంకర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ
తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తాను శాసనమండలిలో బీసీల సమస్యల గురించి మాట్లాడుతుంటే బీసీ ఎమ్మెల్సీలు వెళ్లిపోవడం బాధ కలిగించిందన్నారు. బీసీలందరూ ఏకమై బిసి రాజకీయ నేతలు తప్పు చేస్తే ప్రశ్నించాల్సిన పరిస్థితి రావాలన్నారు. పత్రికా సంస్థలు అగ్రవర్గాల చేతిలో ఉన్నాయని, న్యూస్ పేపర్ లల్లో సగం పేజీ బీసీలది అయినప్పుడు రాజ్యాధికారం వస్తుందన్నారు. అందరిని కలుపుకొని పోవాలి. మండలిలో బీసీ ల గురించి మాట్లాసుతుంటే బీసీ సభ్యులు వెళ్లిపోయారు. ఓసి లు అభినందించారు. కానీ వాళ్ళ లోపల ఉండేది వేరు. జేయన్ టియు ప్రొఫెసర్ కు అన్యాయం జరిగింది వీసీ తో మాట్లాడితే ఫోన్ ఎత్తలే. ప్రసన్న హరికృష్ణ కు మద్దత్తు తెలిపితే సస్పెండ్ చేశారు. బీసీ ల కోసం కమిట్మెంట్ తో వచ్చిన నా పిల్లలమీద ఒట్టు. మనమీద ఉన్న ప్రేమ ఓటుగా మారినప్పుడే ఫలితం ఉంటుంది. ఉద్యమాన్ని నిలబెట్టాలంటే పరిక్కంప ను కూడా కౌగిలించుకోవడానికి సిద్ధం అని అన్నారు. స్టేట్ చీఫ్ కో ఆర్డినేటర్ గా నియమితులైన సూదగాని హరిశంకర్ గౌడ్ తెల్లప్పుడూ టైమ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి. అందరు సిద్ధంగా ఉండాలి. తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ ఇదే ఫైనల్. బీసీ వీరుల నాయకుల చరిత్ర బయటకు తీయాలి. జిల్లాల కమిటీలు కూడా బలోపేతం చేయాలి. యూ ట్యూబ్ ఛానెల్ లకు వెళ్లి మాట్లాడండి. బీసీ వాదం బలపడాలి. మీడియాలో రోజు ఉండాలి. రేవంత్ రెడ్డి ఫోటో వేసి బీసీ రాజ్యాధికారం అని కొంతమంది సభ పెడుతున్నారు. అది మానుకోవాలి. సోషల్ మీడియాను విసతృతంగా వాడుకోవాలి. హరిశంకర్ గౌడ్ కు అందరు సహకరించాలి. ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో వి. ప్రకాష్, వట్టె జానయ్య యాదవ్, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, మాజీ ఎమ్ బీసీ కమిషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ప్రజపతి, కొడెపాక కుమారస్వామి, తెలంగాణ విఠల్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ భాగయ్య, పొఫెసర్ శ్రీనివాస్, ప్రొఫెసర్ వెంకట రాజయ్య, ప్రసన్న హరికృష్ణ, జై హింద్ గౌడ్, తమ్మడబోయిన అర్జున్, సయ్యద్ రఫీ, చెన్నోజు రవి కిరణ్, పర్వతం వెంకటేశ్వర్లు, తిరుమని నాగరాజు, వేములవాడ మధన్ మోహన చారి, ఎల్లబోయిన ఓదెలు యాదవ్, సుతారపు రంగన్న, బంధారపు నర్సయ్య గౌడ్, సిద్ధగోని సుదర్శన్, బడే సాబ్, మల్లిఖార్జున్, గోపి రజక, డాక్టర్ సాంబ శివ గౌడ్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, రాఘువేంద్ర గౌడ్, రిటైర్డ్ డీఈఓ విజయ్ కుమార్, సింగారపు రవీందర్, బీ శంకర్ ఆరె కటిక, ప్రొఫెసర్ దేవల్ల సమ్మయ్య, శంకర్ పల్లి మధు, డీఎస్ చారి, భూసారపు శ్రీనివాస్, వడ్డేపల్లి మాధవ్ మేరు, వెంకటరమణ, పంజాల శ్రవణ్ గౌడ్, నాగరాజు గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మానికి ప్రతీక భారతదేశం

### ఎంపీ ఈటల రాజేందర్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సనాతన ధర్మానికి ప్రతీక మన భారతదేశం అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం జేఎన్టీయూ లో హాలో హైదరాబాద్ క్రీడా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ సంవత్సర మహిళా దినోత్సవ అవార్డుల వేడుకలలో పాల్గొని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ బహుమతులు అందజేశారు. ఈ సంధర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ అనాదిగా స్త్రీలు పూజించబడుతున్న సమాజం భారతదేశం. మనదేశంలో మొదట్లో మాతృస్వామిక వ్యవస్థ ఉండేది. మన సనాతన ధర్మం సంస్కృతి సంప్రదాయాలను అన్నీ స్త్రీలను పూజించేవే. మన బోనాలు అమ్మవారిని కొలిచేవే. విద్యకు సరస్వతి
సంపదకు లక్ష్మి శక్తి పీఠాలు అన్నీ అమ్మవార్లే. ప్రపంచానికి విశ్వగురు స్థానాన్ని సొంతం చేసుకున్న దేశం మనది. మళ్లీ ఆ స్థానం కోసం కృషి చేస్తున్న దేశం మనది. భిన్నత్వంలో ఏకత్వం మన దేశం. మోదీ వచ్చాక ప్రపంచ వ్యాప్తంగా మన సంస్కృతి గొప్పతనం పెరిగింది. సర్వేజనా సుఖినో భవంతు అని కోరుకొనే ఏకైక దేశం భారతదేశం అని అన్నారు ఆరోగ్యాన్ని కాపాడేది ఆశా వర్కర్లు.. అన్నంపెట్టే అమ్మ అంగన్వాడీ టీచర్..ధాన్యం కొనేది మహిళా సంఘాలు.. నిర్వహిస్తుంది మహిళలు. ఒక్కమాటలో చెప్పాలంటే గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ భారాన్ని మోస్తుంది స్త్రీ అని అన్నారు. మహిళలకు తొక్కుడు బండకు ఉన్నంత ఓపిక ఉంటుంది. భార్య చనిపోతే భర్త పెళ్ళి చేసుకుంటాడు కానీ పిల్లలు ఉంటె జీవితం త్యాగం చేసి పిల్లలకోసం స్త్రీ ఉంటుందన్నారు. నేను నడవాలంటే కూడా మా జమునమ్మ పని చేసి డబ్బులు ఇవ్వాల్సిందే అని అన్నారు. ఆర్మీ పోలీస్ అంతరిక్షం ఎక్కడ చూసినా మహిళలు ముందున్నారు. స్త్రీలు పట్టించుకోని కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నాయన్నారు. గొప్ప కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్న మహిళలకు మనస్పూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపికి అధికారం : ఎంపీ డీకే అరుణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం ఖాయమని ఎంపీఎంపీ డీకే. అరుణ అన్నారు. ఆదివారంగద్వాల ఎస్. వి. ఈవెంట్ హాల్ లో జిల్లా బీజేపీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డీకే. అరుణ, ఆదోని ఎమ్మెల్యే పార్ధ సారధి, నగర్ కర్నూల్ బీజేపీ కాంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, పార్టీ జనరల్ సెక్రెటరీ డీకే. స్నిగ్ధారెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎంపి డీకే అరుణమ్మ ను గజమాలతో జిల్లా నూతన కార్యవర్గం తరవున ఘనంగా సత్కరించారు.నూతన అధ్యక్షులు రాక్మానాజనేయులు ని సన్మానించేందుకు భారీగా తరలివచ్చిన బోయ వాల్మీకి కులస్థులు, ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ తెలంగాణాలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలువు తథ్యమని అన్నారు. కార్యకర్తలు ఆత్మ విశ్వాసంతో పనిచేయాలనీ, నూతన అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో కార్యకర్తలు అంతా కష్టపడి పని చేయాలనీ సూచించారు. జిల్లా నూతన కమిటీ కి, ముఖ్యంగా నూతన అధ్యక్షులు రామనంజనేయులు కు అభినందనలు తెలిపారు. భూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేస్తారాణి నమ్ముతున్నాను 70 వేల ముస్లింల ఓట్లు ఉన్న ఆదోనిలో బిజెపి ఎమ్మెల్యే గా పార్ధ సారధి గెలిచి వచ్చారు. పార్ధ సారధి గెలువును స్ఫూర్తిగా గద్వాల ప్రజలు బిజెపిని బలపర్చాలన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో 20 వేల మెజారిటీ ఇచ్చి ఇప్పటికే గద్వాలలో బీజేపీ విజయం తథ్యం అని కార్యకర్తలు నిరూపించారు. తప్పకుండా గెలుస్తాము అన్న నమ్మకం కార్యకర్తలు పెంచుకోవాలి. కాంగ్రెస్ పనైపోయింది,టిఆర్ఎస్ పార్టీ అరాచకాలను వద్దనుకుని కాంగ్రెస్ ను గెలిపించారు. కు వ్యతిరేకంగా పోరాటలు చేసింది మేము సీటును తన్నుకుపోయింది కాంగ్రెస్ అని అన్నారు. అయితే మిషపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చినదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఈ ఒక్క హామీ కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదు, ప్రజలంతా ఈ విషయాలను గమనించాలి మేము మోసం చేయలేదని, మేము కూడా బీజేపీ తరవున హామీలు ఇచ్చాము, కానీ అధికారం కోసం పాకులాడే పార్టీ బీజేపీ కాదు ఈ దేశం కోసం, ఇక్కడి ప్రజల ఆర్థిక ప్రగతి కోసం పని చేసే నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే మన ప్రధాని మోదీ అని అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ
# కృతజ్ఞతా మార్చ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు 42 శాతం రిజ్వర్వేషన్, ఎస్సీ వర్గీకరణ, రాజీవ్ యువ వికాసం వంటి నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంతడ్డికి ధన్యవాదాలు తెలువుతూ హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కృతజ్ఞతా మార్చ్ నిర్వహించారు. సచివాలయం వద్దనున్న రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు చేపట్టిన ర్యాలీలో యూత్ కాంగ్రెస్ శ్రేణులు సీఎంకు కృతజ్ఞతలు తెలువుతూ ముందుకుసాగారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం పక్కనున్న మైదానంలో థ్యాంక్యూ రేవంత్ అన్నా అని ప్రచురించిన 40 అడుగుల ఫ్లెక్సీని డ్రోన్ల సహాయంతో ఎగరేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా రోహిత్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేయించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని, అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం సీఎం రేవంతడ్డి 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చారని తెలిపారు. తెలంగాణలో నిరుద్యోగ యువతు వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడే విధంగా ప్రోత్సహించేందుకు దేశంలో మరెక్కడా లేనివిధంగా రాజీవ్ యువ వికాసం పేరుతో రూ. 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయమందించి స్వయం ఉపాధి కల్పన దిశగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో సీఎంకు తెలంగాణ సమాజం తరవున కృతజ్ఞతలు తెలువుకునేందుకు ఈ కృతజ్ఞతా మార్చ్ నిర్వహించామని రోహిత్ ముదిరాజ్ వెల్లడించారు. ఇలాగే సీఎం రేవంతడ్డి ఈ ఐదేళ్లపాటు మరెన్నో బృహత్తర కార్యక్రమాలు చేపడుతూ అభివృద్ధిని పరుగులెత్తిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటున్నామని ఆకాంక్షించారు. అలాగే ప్రతిపక్షాలు ముఖ్యమంత్రిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. గతంలో బీఆర్ఎస్ రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిందని..... 2014లో అధికారం చేపట్టిన మొదటి ఏడాది, అలాగే 2018లో అధికారం చేపట్టిన మొదటి ఏడాది లోవు చేసిన అభివృద్ధి ఎంత అని ప్రశ్నించారు. బీఆర్ఎస్కు బుద్ధి చెప్పేందుకు యావత్ తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. డబ్బులిచ్చి తమ ప్రభుత్వాన్ని కొందరు తిట్టించే ప్రయత్నం చేస్తున్నారని.... అదే భాషలో సమాధానం చెప్పడం తమకు తెలిసినప్పటికీ అధికారంలో ఉన్నందున సంయమం పాటిస్తున్నామన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ గాంధేయ సిద్ధాంతాలను పాటిస్తుందన్న రోహిత్ బీఆర్ఎస్ నేతలు ఇదే తరహాలో డబ్బులిచ్చి తమను తిట్టించే ప్రయత్నం చేస్తే మీకు అర్థమయ్యే భాషలోనే సమాధానం చెప్తామని హెచ్చరించారు.

# మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్‌కి మంత్రి పొన్నం కౌంటర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన వారు తామే ఉద్ధరించామని చెప్పడం దురదృష్టకరమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కేటీఆర్ కరీంనగర్ కి వచ్చి కరీంనగర్ ఉద్ధరించాం.. కరీంనగర్ మనకు జన్మనిచ్చింది అని చెప్పారు. 2004 పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ నినాదాన్ని కాపాడడానికి 2006 లో జరిగిన ఉప ఎన్నికల్లో అధికారం మా కాంగ్రెస్ పార్టీకి అధికారం ఉన్నప్పటికీ తెలంగాణ నినాదాన్ని బతికించడానికి అత్యధిక మెజారిటీ తో కేసీఆర్ ను గెలిపించారని అన్నారు. గడియారం సాక్షిగా నా చర్మం ఒలిచి చెప్పులు కుట్టించిన పర్వాలేదు అన్నారు.కేటీఆర్ ను సూటిగా పలు ప్రశ్నలు అడుగుతున్న మొత్తం మెడికల్ కాలేజీలు సిద్దిపేట ,జగిత్యాల ,గోదావరి ఖని అన్ని ప్రాంతాల్లో ఇచ్చే వరకు కరీంనగర్ కు ఎందుకు ఇవ్వలేదన్నారు.
ఎవరు అడ్డంపడ్డారు అని అడుగుతున్న...? కరీంనగర్ కి సంబంధించి అప్పర్ మానేరు పూర్తి కాకుండానే రంగ నాయక సాగర్ ,మల్లన్న సాగర్ ,కొండ పోచమ్మ సాగర్ ఎందుకు పూర్తయ్యాయి...? కరీంనగర్ ప్రజలు రాజకీయ పునర్జన్మ ఇస్తే కరీంనగర్ రామగుండం రొడ్డును ఎందుకు 8 లైన్ల రొడ్డుగా మార్చలేదు..? శాతవాహన యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజి పెట్టాలని ఆనాడే మేం తీర్మానం చేసిన మీరు శాతవాహన యూనివర్సిటీ లో ఎందుకు ఇంజనీరింగ్ కాలేజి పెట్టలేదు ..?కరీంనగర్ లండన్ ,న్యూయార్క్ లాగ చేస్తామన్నారు.. కరీంనగర్ ను ఎందుకు చేయలేదన్నారు. పోలీస్ హరస్ చేస్తున్నారని అంటున్నారు..గతంలో భూ ఆక్రమణ కేసులో ఎందుకు స్పందించలేదు..ఇప్పుడు ఎందుకు స్పందిస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో మా పార్టీ ఉన్న ఏ పార్టీ ఉన్న చర్యలు తీసుకోవాలని మా ప్రభుత్వం కోరిందన్నారు. భూ ఆక్రమణ దారులకు మీరు మద్దతు ఇస్తున్నారా ..?మేము గాని మా పార్టీ నాయకులు గాని అమాయకులను వేధించమని మేం చెప్పమా..? మీరు చెప్పినట్టు వినకపోతే అమాయకులను వేధించడమే కాదు వారి పాలిట శాపంగా మారారన్నారు.రాజకీయంగా పార్టీ పుట్టింది ఇక్కడ రాజకీయంగా జన్మనిచ్చింది ఇక్కడ మీరు జిల్లాకు ప్రత్యేకించి చేసింది ఏమిటి అని అన్నారు. ఈ ప్రాంతానికి ప్రత్యేక కార్యక్రమాలు జరగాల్సిన అవసరం ఉండే జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి ఇవ్వలేకపోయారు, భూ ఆక్రమణ లకు సంబంధించి దాన్ లు మీ పక్కన ఉన్నారు..నేను అనలేదు..మాజీ మేయర్ మీ ఎమ్మెల్యే గురించి ఎంత మాట్లాడారుమీ ఎమ్మెల్యే ఆ మేయర్ గురించి ఎంత చెప్పారన్నారు.మీ బాగోతాన్ని బయట పెట్టుకున్నారు కేటీఆర్ కి కనిపించడం లేదా..?.కేటీఆర్ దీనిపై స్పందించాలి,ఈ రాష్ట్రం ఆర్థిక సంక్షోభానికి కారణం వాళ్ళేనన్నారు. ప్రత్యేకించి కరీంనగర్ పాలన లో రైతులు అధిక తూకం తో మోసపోయారని, సివిల్ సప్లై మంత్రి జిల్లాకు చెందిన వ్యక్తి అయి ఉండి దానిని ఏమైనా ఆపారా..దీని మీద మీరు విజయోత్సవ సభ జరుపుతారా.. అని ప్రశ్నించారు 25 సంవత్సరాల పార్టీలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పకుండా విజయోత్సవాలు చేస్తారా? మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పారు.. కర్రు కాల్చి వాతపెట్టారన్నారు.రాజకీయ పార్టీ దేశంలో దక్షిణ భారత దేశంలో నే కాకుండా దేశంలోని చాలా ప్రాంతీయ పార్టీలు వచ్చాయని, బండి సంజయ్ ని అడుగుతున్న దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలు దేశంలో తెచ్చిన కుటుంబ నియంత్రణ సంస్కరణలు అమలు చేయడం ఆశిక్ష మనకి భవిష్యత్తులో ప్రాధాన్యత తగ్గిస్తే ఊరుకుంటామా అని ప్రశ్నించారు.అలా జరగకుండా 1971 జనాభా లెక్కల ప్రకారం చేయాలని చెబుతున్నాం, లేదంటే ఇప్పుడున్న ఎంపీ స్థానాల ప్రకారం చేయాలని చెబుతున్నాం అని అన్నారు. రాష్ట్రంలో మరిన్ని ఎంపి స్థానాలు పెరగాలని అభిప్రాయపడ్డారు.

# దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధం?



- తెలంగాణ జీడీపీలో ఆదిలాబాద్, ములుగు, ఆసిఫాబాద్ వెనకబడి ఉంటే... వాటా అక్కర్లేదా?
- లిక్కర్ దొంగలంతా ఒకే చోట జమై మోదీపై దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నరు ● 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేశారు
- ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానేలేదు ● బీఆర్ఎస్ దొంగ నోట్లను ముద్రించింది
- బీదర్ లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ను నడిపింది బీఆర్ఎస్ నాయకుడే ● టీచర్లరా....మీ భవిష్యత్ కోసం తపస్ లో చేరండి
- కరీంనగర్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారుఅని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. నిన్న చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సంజయ్ హాజరై ప్రసంగించారు. టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్. ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా.
మీకోసం కొట్లాడేది, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే. అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టిక్కెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం అని అన్నారు. తెలంగాణ సాధనలో టీచర్ల, ఉద్యోగుల పాత్ర మరువలేం. 42 రోజుల సకల జనుల సమ్మె చేసి తెగించి కొట్లాడి రాష్ట్రం సాధించుకున్నరు. టీచర్లను, తపస్ నాయకులను నేను కోరేదొక్కటే... సమస్యలపై పోరాడండి. తపస్ తల్చుకుంటే విద్యాశాఖను సమూలంగా ప్రక్షాళన కావాలి. టీచర్ల సమస్యలు పరిష్కారం కావాలే. ప్రభుత్వం ఉద్యోగం నుండి తీసేస్తదనే భయం మీకు వద్దు. మిమ్ముల్ని కాపాడుకునే బాధ్యత మాది. ఎందుకంటే విద్యా శాఖను అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి తుపాకీ రాజ్యం తేవాలని కాంగ్రెస్ భావిస్తోంది. మోదీ ప్రభుత్వం విద్యార్థులకు కలం అందించి మహానుభావులుగా తీర్చిదిద్దాలని చూస్తుంటే... కాంగ్రెస్ అందుకు భిన్నంగా పాఠ్యపుస్తకాల్లో అర్బన్ నక్సల్స్ భావజాలాన్ని జొప్పించి తుపాకీ రాజ్యం కోసం కుట్రలు చేస్తుంటే సమాజానికి ఏ సందేశం పంపినట్లు? అసలు ఏ ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి అర్బన్ నక్సల్స్ ను విద్యా కమిషన్ లో నియమించారో సమాధానం చెప్పాలి. ఈ విధానాన్ని తపస్ కచ్చితంగా వ్యతిరేకించి ఉద్యమం ప్రారంభించాలి.
ఎంతకాలం బతికామన్నది కాదు.. బతికి ఉన్నంత కాలం జీవితమంతా స్ఫూర్తిదాయకంగా ఉండేలా పోరాడాలి. హీరోలెక్క బతకాలే తప్ప జీరో కావొద్దు. 317 జీవోసహా టీచర్ల సమస్యలపై నిరంతరం పోరాడి జైలుకు పోయింది బీజేపీయే. ప్రజల కోసం కొట్లాడితే నాపై 109 కేసులు పెట్టారు. తపస్ నాయకులు కూడా టీచర్ల సమస్యలపై, ప్రజల కోసం పోరాడండి. ఉద్యోగం కోల్పోతే వాళ్లకే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుంటాం. ఎందుకంటే ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే తేలిపోయింది. రాష్ట్రంలో ఇన్ని సమస్యలుంటే ఇవేమీ పట్టని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని చెన్నై పోయి డీలిమిటేషన్ పేరుతో రాజకీయాలు చేస్తారా? మోదీ ప్రభుత్వంపై విషం కక్కడం తప్ప ప్రజలుకు ఈరెండు పార్టీలు చేస్తున్నదేమిటి?. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి :GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.30/SE/SLPZ/GHMC/2024-25, తేది: 22-03-2025
పని పేరు: సర్కిల్-19, సర్కిల్-20, సర్కిల్-21 & సర్కిల్-22, SLPZ, GHMC (9 ఐటంలు) లో సిసి రోడ్డు వేయడం, తీవ్రంగా దెబ్బతిన్న రోడ్డును సిసితో మరమ్మతులు చేయడం మరియు బలోపేతం చేయడం, ఆర్‌సిసి పైపు, & బాక్స్ డ్రెయిన్ డ్రెయిన్ నిర్మాణం, బ్యాలెన్స్ పనులు, బి.టి. రోడ్డు వేయడం.
అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 831.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం : 25-03-2025 మ॥ 1.00 గం॥ల నుండి 02-04-2025 మ॥ 1.30 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: SE, SLPZ, GHMC, సెల్: 7331186858.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, శేరిలింగంపల్లి జోన్, GHMC
DIPR.RO.No.12095-PP/CL/Advt/1/2024-25 , Dt: 23-03-2025

## ఆశలు తలరాతలు




ఎన్నో అందమైన ప్రేమ కథలు
రోజు పుడుతూనే ఉంటాయి క్రొత్త కథలు
కొన్ని సఫలం మరికొన్ని విఫలం
సఫలమైతే సంతోషం
విఫలమైతే విచారం

కొన్ని కథలకు ఉండదు మజిలి
హృదయం అతి సున్నితం
అద్దం అతి సున్నితం
హృదయమైన అద్దమైన
చివరకు విరిగి ముక్కలు అవుతుంది

హృదయానికి ఉంటాయి కొన్ని ఆశలు
మరికొన్ని మమతలు
ఆశలు అన్ని నెరవేరవు
తలరాతలు అన్ని ఒకేలా ఉండవు
ఆశలు తలరాతలు శత్రువులు
అవి ఎన్నటికీ కలవని రైలు పట్టాలు

సముద్రం ఆటుపోట్లులకు గురౌతోంది
అలలు కనుసైగ చేస్తున్నాయి
ఒడ్డున కూర్చోమంటున్నాయి
మనసులో తుఫాను చెలరేగుతోంది
ఆశలతో పోరాటం కొనసాగుతోంది
నా మనసుకు తెలియలేదు నిజం
చివరి వరకు ఎవరు తోడురారన్న చేదునిజం
కొందరు దోచుకున్నారు
కొందరు దోచుకోబడ్డారు

**అరుణ డేనియల్**
**9000606889**

## ఉగాది ప్రత్యేకత



వచ్చే వచ్చే కొత్త ఏడు
తెచ్చే తెచ్చే ఆశలు బోలెడు
తెలుగింట సంబరం-తాకేను అంబరం
షడ్రుచులను తెచ్చేనంట మన ఉగాది
జీవిత గమనాలకు అవే పునాది
బెల్లమేమో తీపికి గుర్తు అంట,
జీవితమంతా అవ్వాలి తియ్యని పంట..
చింతాకేమో పులుపుకు చిహ్నం అంట,
నేర్పుగా ఉండాలని నేర్పేనంట..
మిరపేమో కారానికి గుర్తు అంట,
కష్టాన్ని ధైర్యంగా ఎదురించాలంట..
ఉప్పేమో ఉత్సాహానికి చిహ్నం అంట,
నూతన ఉత్తేజాన్ని నింపేనంట..
వేప పువ్వు చేదుకు గుర్తు అంట,
చెడు నుండి మంచిని వేరు చేసేనంట..
లేత మామిడి వగరుకు చిహ్నం అంట,
ఎదురయ్యే సవాళ్లను ఎదురించేనంట..
తెలుగింట సంబరం-తాకేను అంబరం

**ఇమంది అశోక్ కుమార్,**
**9392869899.**

## పవిత్ర మాసం రంజాన్



రంజాన్ మాసం ఒక మహత్తర మాసం
ఒక అద్భుతమైన మాసం
పవిత్ర మాసం, ఉపవాసల మాసం
మానవులందరికీ పూర్తి ఖురాన్
అందిన మాసం
అల్లా అంటాడు దివ్య ఖురాన్ లో
రంజాన్ నెల మీకు,
మానవులందరికీ
ప్రసాదిస్తున్నాను
30 రోజులు ఉపవాసాలు ఉంటూ
ఖురాన్ పఠనంతో, రాత్రి తరావీ నమాజుతో
సద్భావంతో మెలుగుతూ తఖ్వాను పొందితే
నేనే స్వయంగా దాని ఫలితం ఇవ్వగలను
నిజమే మనిషి నెలరోజుల పాటు
ఒక నియమాన్ని పాటిస్తే
అతని జీవితంలో మార్పు సాధ్యం
రంజాన్ అనేది ప్రతి మనిషి
జీవితానికి పరీక్ష లాంటిది
ఈ పరీక్షలో నెగ్గితే
అతని జీవితం సఫలమే
రంజాన్ నెలరోజులు ఉపవాసాలు పాటిస్తే
బీదవారి ఆకలి రోదనలు కనిపిస్తాయి
సమాజ బాధ్యతలు పెరుగుతాయి
అందుకొరకే అల్లా ఈ మాసంలో
ఒక నియమం పెట్టాడు, అది జకాత్
జకాత్ అంటే దాతృత్వం
బీదవారి జీవితాల్లో ఒక వెలుగు
తన దగ్గర వున్న సంపదలో
అది బంగారు నిల్వలు కాని
నగదు నిల్వలు కాని
రెండున్నర శాతం బీదవారికి సమర్పించాలి
అప్పుడు తన దగ్గర వున్న సంపద
పవిత్ర మౌతుంది
చూడండి ఈ జకాత్ ధనం
బీదవారికి అందినపుడు
వారి జీవితాల్లో ఆనందం
ఎలా వెల్లివిరుస్తుందో
వారి ఆనందం ఒక అద్భుతం
ఆ బీదవారు కూడా రంజాన్ మాసాన్ని
రంజాన్ పండుగను ఆనందంగా
జరుపుకుంటారు
రంజాన్ పండుగకు ముందు
ఫిత్ర దానం కూడా బీదవారి జీవితాల్లో
వెలుగులు నింపుతుంది
ఉపవాసం శాస్త్రీయంగా కూడా లాభకారియే
శరీరంలోని రుగ్మతలను కడిగేస్తుంది
మనసులోని మాలిన్యాన్ని పారద్రోలుతుంది
నెల రోజుల ఉపవాసంలో
మనిషి మరో మనిషిని అర్థం చేసుకోవడం
అలాగే దుర్బుద్ధులను పాలద్రోలడం
ఒక మహా అద్భుతం
దీనినే 'తఖ్వా' అని పిలుస్తారు
ఇది పవిత్ర మాసం
రంజాన్ నెలలోనే సాధ్యం

**మహ్మద్ నసీరుద్దీన్**
**9440237804**

## గతము కంటే భవిత మేలు!



అందలమెక్కించిన వారికి తమ పాలనతో
వికారం(వికారి) తెప్పించడంతో మొదలెట్టి,
వెలుగులు నింపాల్సిన వారి బతుకుల్లో
చీకట్లు(శార్వరి) చిమ్మి,
దిక్సూచియై దారి చూపి
తెప్పయై(ప్లవ) కష్టాల కడలినుండి
ఒడ్డున పడేసే బదులు,
తమ చేతలతో మరిన్ని కష్టాలు తెచ్చిపెట్టి,
కంటిమీద కునుకు కరువయ్యేలా చేసి,
వారి జీవితాలను
శుభాలకు(శుభకృత్) దూరంచేసి, తమ...
బతుకులకు శోభను కలిగించక,
జీవితాల్లో వెలుగులు నింపక(శోభకృతు),
తన స్వార్థమే పరమావధియై ఏలిన
నాయకగణాన్నిజి
"క్రోధి"లో క్రోధంతో తరిమి,తరిమి కొట్టి,
తన మేధస్సుతో
విశ్వానికే... దారిచూపించే,ఆధారభూతమైన
నాయకుని పాలనలో,
తరించే రోజులకు (విశ్వావసు)
స్వాగతం పలుకుతూ,
సంబరాలు చేసుకుంటోంది ఆంధ్రావని.

**వేమూరి శ్రీనివాస్**
**9912128967**

# పిండోత్పత్తి క్రమం, సప్త ద్వీపాల, సప్త సముద్రాల ఆవిర్భావం

## శ్రీ మహాభాగవత కథ-28



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**



జీవుడికి పూర్వ జన్మలో చేసుకున్న కర్మానుసారం తిరిగి పునర్జన్మ ఇచ్చే మహానుభావుడు ఈశ్వరుడు మాత్రమే!! కాబట్టి జీవుడు దేహ సంబంధాన్ని పొందే క్రమంలో పురుషుడి వీర్యంగా మారి స్త్రీ గర్భంలో ప్రవేశిస్తాడు. ఒక్క రాత్రికి 'కలిల'మై (శుక్ర-శోణిత సంయోగం), అయిదు రాత్రులకు 'బుద్బుద' మై (బుడగ), పదవ దినానికి రేగు పండంత అయ్యి, ఆ పైన మాంస పిండమై, ఆపై గుడ్డు ఆకారాన్ని పొందుతాడు. ఆ మీద నెలకు శిరస్సు, రెండు నెలలకు కాళు-చేతులు పుడతాయి. మూడు నెలలకు గోళ్లు, రోమాలు, ఎముకలు, చర్మం, నవరంధ్రాలు కలుగుతాయి. నాల్గవ నెలకు రసం, రక్తం, మాంసం, మేధస్సు, ఆస్థి, మజ్జ అనే సప్త ధాతువులు ఏర్పడుతాయి. అయిదవ నెలకు ఆకలి దప్పికలు కలుగుతాయి. ఆరవ నెలలో మావి చేత కప్పబడి తల్లి కడుపులో కుడి భాగాన తిరుగుతూ, తల్లి తిన్న అన్నపానాదాల వల్ల తృప్తిని పొందుతాడు.

ఇక అక్కడి నుండి ధాతువులు (వాత, పిత్త, శ్లేష్మాలు) కలిగి, సూక్ష్మ జీవులతో నిండిన మలమూత్రాదుల గోతులలో తిరుగుతూ, క్రిములు పాకి భాద పెటుతుంటే మూర్ఛలో మునిగిపోతాడు. తల్లి తిన్న కారం, చెడు, ఉప్పు, పులుపు మొదలైన తీవ్రమైన రసాలతో బాధపడుతున్న శరీరావయవాలు కలవాడై మావితో కప్పబడి, బయటకు ప్రేగులతో కప్పబడి, మాతృగర్భంలో శిరస్సు వంచుకుని, వంగి పడుకుని ఉంటాడు. తన అవయవాలు కదల్చ లేక పంజరంలో చిక్కుకున్న పక్షిలాగా ఉంటాడు. భగవంతుడు ఇచ్చిన జ్ఞానంతో పూర్వ జన్మలలో చేసిన పాపాలను తలచుకుని దీర్ఘమైన నిట్టూర్పులు విడుస్తూ, కొంచే సుఖం కూడా లేకుండా ఉంటాడు.

ఏడవ నెలలో జ్ఞానం కలిగి, కదలికలు ప్రారంభమై, మలంలోని క్రిములతో కలసి ఒక్క దిక్కున ఉండకుండా, గర్భంలో సంచరిస్తూ, ప్రసూతి వాయువులకు కంపించిపోతూ ఉంటాడు. అప్పుడు దేహాత్మ దర్శనం కలిగి, తిరిగి గర్భవాస దుఃఖానికి చింతిస్తూ, బంధవ రూపములైన సప్త ధాతువులతో బద్ధుడై, రెండు చేతులు జోడించి, దీనవదనుడై, జీవుడు తాను ఎవ్వనిచే గర్భవాసవ క్లేశాన్ని అనుభవించడానికి నియమించా బడ్డాడో ఆ సర్వేశ్వరుడిని స్తుతిస్తాడు. ఇలా స్తుతిస్తూ, స్వచ్ఛమైన జ్ఞానం కలవాడిన జీవుడు గర్భం నుండి బయటకు రాకుండా తొమ్మిది మాసాలు గడుపుతాడు. ఆ తరువాత పదవ మాసం రాగానే జీవుడు అధోముఖుడై ఉచ్చ్వాస నిస్శ్వాసాలు లేకుండా దుఃఖంతో బాధపడుతూ, జ్ఞానాన్ని కోల్పోయి, రక్తసిక్తమైన శరీరంతో క్రిమిలాగా నేలమీద పడి ఏడుస్తూ జ్ఞానహీనుడై జడుడి లాగా అయిపోతాడు. తన భావాన్ని అర్థం చేసుకోలేని ఇతరుల వల్ల పెంచబడుతూ, తన కోరికలను చెప్పుకోలేక, అనేక పురుగులతో కూడిన ఒక పక్కమీద పడుకుంటాడు. అవయవాలలలో ఎక్కడ దురద వేసినా గోక్కోలేక, కూర్చోలేక, లేవలేక, నడవలేక, ఓపిక చాలక, జనాన్ని కోల్పోయి ప్రవర్తిస్తూ ఉంటాడు. ఈ ప్రకారం శైశవంలో ఆ అనుభవాలను పొందుతూ పెరుగుతుంటాడు జీవుడు.

**సప్త ద్వీపాల, సప్త సముద్రాల ఆవిర్భావం**

స్వాయంభవ మనువు కుమారుడు ప్రియవ్రతుడు, బ్రహ్మ ఆదేశానుసారం, తనకు మనస్సులో తపస్సు చేయాలని కోరిక ఉన్నప్పటికీ, రాజ్యాపలన చేయాలని నిర్ణయం తీసుకున్నాడు. అలా సుఖంగా రాజ్యపాలన చేస్తూ, విశ్వకర్మ ప్రజాపతి కుమార్తె అయిన బర్హిష్మతిని వివాహం చేసుకున్నాడు. ఆమె వల్ల సంతానం-పదిమంది కొడుకులను, ఒక కూతురును పొందాడు. రాజ్యపాలన చేస్తున్న రోజుల్లో ఒకనాడు, సూర్యుడు మేరుపర్వతానికి ఒకవైపున చీకటి కలిపించే సందర్భంలో, ఆ చీకటిని పోగొట్టడానికి, సూర్యుడి రథంతో సమానమైన వేగం, తేజస్సు కలిగిన రథాన్ని ఎక్కి, రాత్రులను పగలుగా చేస్తానని ఏడురోజులపాటు రెండో సూర్యుడిలాగా రథాన్ని పోనిచ్చాడు. రథ చక్రం తాకిడికి భూమ్మీద గోతులు ఏర్పడ్డాయి. అవే సప్త సముద్రాలయ్యాయి. ఆ సముద్రాల మధ్య భాగం ఏడు దీపాలయ్యాయి. మేరుపర్వతం చుట్టూ ప్రియవ్రతుడు తన రథంతో ఏడుసార్లు ప్రదక్షిణం చేశాడు కాబట్టి సముద్రాలు, ద్వీపాలి సప్త సంఖ్యలో వచ్చాయి.

ఆ సప్త ద్వీపాలు: జంబూ ద్వీపం, ప్లక్ష ద్వీపం, శాల్మలి ద్వీపం, కుశ ద్వీపం, క్రౌంచ ద్వీపం, శాక ద్వీపం, పుష్కర ద్వీపం. వీటిలో జంబూ ద్వీపం లక్ష యోజనాల పరిమితి కలది. అక్కడి నుండి ఒక్కొక్క ద్వీపం ముందుదాని కంటే తరువాతది రెండు రెట్లు పెద్దగా ఉంటుంది. ఇక సప్త సముద్రాలు ఇవి: లవణ సముద్రం, ఇక్షు సముద్రం, సురా సముద్రం,ఘృత(నేటి) సముద్రం, పాల సముద్రం, దధి (పెరుగు) సముద్రం, జల సముద్రం. సముద్రాలు ద్వీపాలకు అగడ్తల లాగా ఉన్నాయి. సముద్రాలు, ద్వీపాలు ఒకదానితో ఇంకొకటి కలిసి పోకుండా, సరిహద్దులు పెట్టినట్లు వరుస తప్పకుండా ఏర్పడడం చూసి, సకల జీవులూ విస్తుపోయాయి.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)**

# అవసరాల లోకంలో!

మనిషి బ్రతకడానికి డబ్బు అవసరం. డబ్బు లేకుండా ఏ పని జరుగదు. కానీ మనిషి ఆ అవసరం విషయంలో తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా చెప్పడానికి సంకోచించడం ఎప్పటి నుండో జరుగుతూనే ఉంది. దానికి ముఖ్య కారణం డబ్బు కన్నా మానవ సంబంధాలు గొప్పవన్న భావన సమాజంలో ధృఢపడిపోవడం వల్ల. డబ్బు అవసరాల వరకు పరిమితమైతే దాని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవడానికి ఏమి ఉండదు కానీ అది మనిషి నైతికతను ,విలువలను, స్వధర్మాన్ని ప్రభావితం చేయగల సాధనంగా మారడం వల్ల డబ్బును ఏ అంశంతో ముడిపెట్టకూడదు అన్న భావజాలం ఉత్తమ మనిషిలో ఉంటుందనే నమ్మకం బలపడిపోయింది. పైకి డబ్బు గురించి చెప్పకపోయినా డబ్బు వల్ల భద్రత, అనుబంధాల సవ్యత ఉండటం కూడా గమనించవచ్చు. కానీ దానిని ఆర్థి క సంబంధంగా కాకుండా మనిషికి ఉండే స్వభావ మంచితనం వల్ల ఇవన్నీ ఏర్పడుతున్నాయని అనుకోవడంలో మనిషికి తన చుట్టూ ఉన్న మనుషులు-సమాజం మీద నమ్మకం బలపడుతుంది. ఆ నమ్మకం వల్లే మనిషి తనలో ఉండే ఒంటరితనపు భయాన్ని కొంతవరకు మర్చిపోగలుగుతున్నాడు.కానీ ఆ భయం చెలరేగినప్పుడు, తానే ఆ సమాజపు నమ్మకాన్ని డబ్బుతో కొనుక్కోగలనని అనుకున్నప్పుడూ అది ప్రత్యక్ష వ్యాపార బంధంగా కనిపిస్తుంది.డబ్బు మనుషల జీవితాన్ని వ్యాపార దృక్కోణంలో చూసేలా చేస్తుందా అన్న అంశాన్ని వివినమూర్తి గారి కొత్తగా 'వ్యాపార బంధాలు' నవలలో స్పష్టం చేశారు. ఈ నవలలో ముఖ్య అంశం డబ్బు కేంద్రీత మానవ ఆలోచనలను, అంతకు మించి మనిషి స్వభావం లోని మంచితనం కూడా ఆ డబ్బును అధిగమించే అవకాశం ఉన్న మానవ హృదయాలను గురించి చెప్పడమే అయినా, దీనిని స్త్రీ వాద నవలగా కూడా భావించవచ్చు. ఎందుకంటే ఈ నవలా నాయకురాలు దుర్గ జీవితమే రచయిత చెప్పాలనుకున్న అంశాలకు ఊతంగా ఉంది కనుక.

ఈ నవలలో ముఖ్య పాత్ర దుర్గ. ఆమె తండ్రి రమణయ్య,తల్లి అన్నపూర్ణ. ఆమెకు ఓ చెల్లెలు లలిత. వీరిది మధ్య తరగతి కుటుంబం. ఇంట్లో రమణయ్యతో పాటు దుర్గ కూడా టీచర్‌గా పని చేస్తూ సంపాదిస్తుంది. దుర్గ మాధవరావుని ప్రేమించడం వల్ల గర్భవతి అవుతుంది. తన తండ్రికి విషయం చెప్పి మాధవరావు తండ్రితో మాట్లాడి రమ్మని పంపిస్తుంది.అప్పటి వరకు మాధవరావు మీద ఎటువంటి అనుమానం ఆమెకు కలుగలేదు. రమణయ్య మాధవరావు తండ్రి నూకరాజు ఇంటికి వెళ్తాడు. ఆ సమయంలో నూకరాజు మాధవరావు తన నుండి వచ్చే ఆస్తి,కట్నంగా వచ్చే డబ్బును వదులుకుని దుర్గను పెళ్లి చేసుకోవడానికి సిద్ధంగా లేదని, అతనికి అప్పటికే ఇంకో అమ్మాయితో వివాహం నిశ్చయమైందని,ఎవరికి దుర్గ విషయం చెప్పలేదని చెప్తాడు. నవల ఆరంభంలో నూకరాజు పాత్ర రమణయ్యతో వ్యాపార బంధాలే మానవుల మధ్య ఉన్నాయన్న భావనను స్పష్టం చేస్తాడు. నూకరాజు మాటలు రమణయ్యను కూడా ప్రభావితం చేస్తాయి. ఇంటికి వచ్చి అదే భావనను వ్యక్తం చేస్తాడు. ఆ తర్వాత మాధవరావు ఐదు వేల రూపాయలు ఇవ్వడం రమణయ్య జీర్ణించుకోలేకపోయినా, దుర్గ ఆ డబ్బు తీసుకుని, మానవ సంబంధాలన్నీ వ్యాపార బంధాలే అన్న అంశాన్ని తను ఎంతగా నమ్ముతుందో స్పష్టం చేస్తుంది. అప్పటి నుండి దుర్గ దృష్టిలో ఈ జీవితంలో ప్రతి ఒక్కరూ తన నుండి ఏదో ఒక రకంగా ఆర్థిక లబ్ది పొందాలనే తనతో ఉంటున్నారన్న ఆలోచనతో తన జీవితంలోని వ్యక్తులతో వ్యవహరిస్తూ ఉంటుంది.




ఈ నవలలో దుర్గ 'మనుషులు-డబ్బు' పట్ల ఏర్పరచుకున్న అభిప్రాయాలూ ఓ కోణమైతే, ఆమెకు తారసపడే జీవితాలు ఇంకో కోణం. ఆమెకు తారసపడిన వారెవరూ కూడా ఆమెలా ప్రత్యక్షంగా బలంగా ఈ కోణాన్ని సమర్థించిన వారు లేరు. మధ్యతరగతి తల్లి మనస్తత్వానికి ప్రతీక అయిన అన్నపూర్ణ తన కూతురిని తమ్ముడితో వివాహం చేస్తే ఎలాగోలా ఈ సమస్య నుండి గట్టెక్కుతుందని అనుకుంటుంది. సుందర్రావు ఉద్యోగ రీత్యా ఆమె కన్నా తక్కువలో ఉండటం వల్ల అప్పటి వరకు ఆ విషయం ఆలోచించకుండా అప్పుడే అది బయటపెట్టడం,తల్లి ఈ వివాహానికి డబ్బు కూడా ఇస్తాననడంతో దుర్గ ఈ బంధాలను మరోసారి వ్యాపార బంధాలుగా తేల్చేసి, ఆ సంబంధాన్ని వదులుకుంటుంది. తర్వాత సుందర్రావు ఆమె చెల్లెలు లలితను వివాహం చేసుకుంటాడు. దుర్గ గర్భస్రావం చేయించుకుని, కుటుంబంతో సంబంధాలు తెగతెంపులు చేసుకుని విడిగా ఉంటుంది. వృత్తిలో పదోన్నతి కూడా సాధిస్తుంది.

ఆమె జీవితంలోకి తర్వాత వచ్చిన వ్యక్తి గిరి. ఇతనికి వివాహమయ్యింది. ఇతనిది ఆదర్శ భావ లోకం. కమ్యూనిజం ఆలోచనల ద్వారా ప్రపంచాన్ని మార్చాలని, దానికి దుర్గ లాంటి వారు ఉపయోగపడతారని అతను అనుకుంటాడు. ఆమె మీద అతనికి ఆ విషయంలో పట్ల ఇంకో ఆసక్తి లేకపోయినా అతని మీద ఆశ పెంచుకున్న దుర్గ అతని వల్ల ఆ సాహిత్యం వైపు మళ్ళినా, అతనికి వివాహమయ్యిందని తెలియడం వల్ల, గిరి భార్య తండ్రి ఆమెను ఇంటికి వచ్చి అవమానించడం వల్ల ఆమె ఆత్మహత్యా ప్రయత్నం చేస్తుంది. ఆ సమయంలో ఆమెను కాపాడిన వ్యక్తి కృష్ణారావు. మానసిక స్వస్థతను కోల్పోయిన దుర్గ, మరలా కోలుకుని కృష్ణారావును ఒప్పించి వివాహం చేసుకుంటుంది.

మొదట తన కష్టంలో ఆదుకున్న వ్యక్తిగా అతన్ని నమ్మిన దుర్గ, అతని కుటుంబ వాతావరణం-అలవాట్లలో ఇమడలేకపోయినా కృష్ణారావును వదలలేక అతనితోనే ఉండిపోతుంది. అతను కార్మిక నాయకుడు. అతని సంతోషం కోసం అతని భావజాలాన్ని సమర్థించి, తన డబ్బు వల్లే అతని ప్రేమను కొనుక్కుంటున్న భావనలో ఉంటుంది. చివరకు ఆమె గర్భవతి అయ్యి ప్రసవించే సమయంలో ఆమె తల్లిదండ్రులు ఆమె మీద నిజమైన ప్రేమతో వచ్చినా, దానిని మొదట్లో నమ్మకపోయినా తనకు బిడ్డ పుట్టాక, పుట్టిన బిడ్డ ఏం ఆశించి తనకే పుట్టాడు?తను ఏమి ఆశించి అతన్ని ప్రేమిస్తుంది? వంటి అనేక అంశాలు ఆలోచించడం వల్ల ఆమెకు మానవ సంబంధాలు ఇంకా వ్యాపారంగా మారని మానవత్వం ఇంకా నిలబడే ఉందని దుర్గ నమ్మడంతో ఈ నవల ముగుస్తుంది.

మధ్యతరగతి జీవితాల్లో ఒకరూ సంపాదిస్తే మిగిలిన కుటుంబ సభ్యులు దాని ఆధారంగానే జీవిస్తారు. ఇక్కడ ఆ కుటుంబ పెద్ద వారిని పోషించడం తన బాధ్యత అనుకుంటాడే తప్ప దానిని ఓ వ్యాపారంగా భావించలేడు.దానికి తన ప్రేమకు చిహ్నంగా భావిస్తాడు.అక్కడ డబ్బు అవసరాలకు సాధనంగానే భావించబడుతుంది తప్ప మనుషుల మధ్య ఉండే ప్రేమానుబంధాలకు ప్రతీకగా మాత్రం కాదు. కానీ డబ్బు లేక జీవితాలు ఉక్కిరిబిక్కిరై మనిషి తనకు కావాల్సినవి కోల్పోయినప్పుడు, మనుషుల మీద నమ్మకం కోల్పోయినప్పుడు, మనుషుల కన్నా డబ్బే ముఖ్యమైనదని భావిస్తాడు. ఆ భావన ఏర్పడినాక ఆ మనిషి దృష్టిలో మార్పు రావడం తప్పేం కాదు కూడా.ఆ డబ్బును పరోక్ష సహకారిగా వాడగలిగితేనే డబ్బు ఆధారితమైన మానవ బంధాలు కూడా నిలబడతాయి అన్న లౌక్యం లేకపోతే ఆ డబ్బు ఉన్న ప్రయోజనం కూడా శూన్యమౌతుంది అని స్పష్టం చేసే నవల ఇది. మానవుడిలో మంచితనం అన్నది డబ్బు వల్ల ప్రభావితం కాదని స్పష్టం చేసే పాత్ర మాధవరావు తండ్రి నూకరాజుది.

నూకరాజుకి తనదైన ఓ ధర్మం ఉంది. ఆ ధర్మాన్ని ఎవరి మీద రుద్దే స్వభావం అతనికి లేదు. వ్యక్తి తనదైన ధర్మంతో తను నడవాలని నమ్మేవాడు.తన కొడుకు మాధవరావు దుర్గ పట్ల వ్యవహరించిన తీరును అతను వ్యక్తిగతంగా సమర్థించకపోయినా, అతను చేసింది తప్పు అని నమ్మినా తనంటే కొడుక్కి ఉన్న భయంతో ఆ తప్పును సరి చేయాలని అనుకోలేదు.మాధవరావుగా వ్యక్తిగా తన ధర్మం కలిగి ఉండాలని అనుకుని అతని జీవిత నిర్ణయ స్వేచ్ఛను అతనికే వదిలేశాడు. కానీ అతన్ని తన ఆస్తికి మాత్రమే వారసుడిగా భావించి, తన ధర్మానికి మాత్రం వారసుడు కాదని నమ్మి అతనితో మాట్లాడటం మానెయ్యడమే కాకుండా అతనిలో ఆ లోపించిన ధర్మానికి శిక్షగా తనకు తలకొరివి పెట్టే బాధ్యత అతనికి దక్కకుండా చేస్తాడు.

నూకరాజు పాత్ర ద్వారా రచయిత ఇంకో కొత్త కోణాన్ని పాఠకులకు చెప్పే ప్రయత్నం చేశారు. వ్యక్తిగా ఇంకో వ్యక్తి అభిప్రాయాలను గౌరవించడం ఎంత ముఖ్యమో, అలాగే తనకు విరుద్ధంగా ఉన్న అంశాల్లో ఆ మనిషిని దూరంగా ఉంచడం కూడా అంతే ముఖ్యమైన విషయం.ఒక దాని కోసం ఇంకోదాన్ని భరించే సగటు మానవ దృక్కోణం నుండి విడిపడిన పాత్ర ఇది. నాకు వ్యక్తిగతంగా నచ్చిన పాత్ర ఇది. దుర్గను కొంత ప్రభావితం చేసి, మనుషుల మీద నమ్మకం ఏర్పరచిన పాత్ర ఇది.

దుర్గ జీవితంలో ఉన్న మిగిలిన పాత్రలన్నీ కూడా అవసరాల కోసం డబ్బు మీద ఆధారపడ్డవే కానీ డబ్బే తమ జీవితంలోని వ్యక్తులతో బంధాలను నడుపుతున్నాయని నమ్మినవి కావు. డబ్బును మనుషులతో ముడిపెట్టకుండా, దాని స్థానాన్ని మనుషుల తర్వాత ఉంచడం కూడా జీవించడంలో మనిషి అలవర్చుకోవాల్సిన ఓ కళ అని స్పష్టం చేసే నవల ఇది. 1986 లో వచ్చిన ఈ నవల నేటికి తన సమకాలీనతను కోల్పోలేదు. మనిషి -డబ్బు ఈ సమాజం ఉన్నంత కాలం ఈ నవల సజీవంగానే ఉంటుంది.

**తేజస్వి**
**హైదరాబాద్**

## పుస్తకాల తోటలో (31)

**డా:అమ్మిన @ 7729883223.**

ప్రసిద్ధ ప్రౌఢ కథాశిల్పి, సిద్దిపేట కథల కల్పవృక్షం ఐతా చంద్రయ్య, వారికి ప్రౌఢ సాహిత్యం తో పాటుగా బాల సాహిత్యం పట్ల కూడా వాత్సల్యం ఉండటం తెలుగు బాలసాహిత్యపు అదృష్టంగా భావించాలి. విద్యార్థుల్లో దేశభక్తి నైతిక విలువలు పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా చంద్రయ్య గారి బాల సాహితి కృషి కొనసాగుతుంది, అందులో భాగంగానే ఆయన వ్రాసిన కథల్లో మేలైన 31 కథలను ఏర్చి కూర్చి "చదువు సంస్కారము" పేరుతో బాలల కథా సంపుటి వెలువరించారు. పులి సాయం పిల్లి గర్వం, మొదలు గుడ్డి నమ్మకం, వరకు సాగిన ఈ కథా ప్రస్థానంలో ప్రతి కథ ఒక ఆణిముత్యం అనాలి. మూగజీవాలను ముఖ్యంగా పెంపుడు జంతువులు వ్యవసాయ పనుల్లో సహాయపడే పశువులు విలువైన ధనంతో సమానం అని చాటి చెప్పి, పిల్లల్లో జీవ కారుణ్యం




పెంపొందించే మంచి కథ "పశువులు సంపదే!" కష్టపడి పని చేసి అభివృద్ధి సాధించటం లోని ఆనందం గురించి కళ్ళకు కట్టినట్టు చెప్పి భావి పౌరులకు కష్టం విలువ వివరించారు రచయిత "పరువు ప్రతిష్ట" కథలో... ఎదుటివారి బాధను తన బాధగా స్వీకరించడమే నిజమైన నాయకత్వం అనే ఉత్తమ నీతిని ఆవిష్కరించిన కథ "తన వంతు వస్తే...." కోతులు తమలోని సహజ సిద్ధమైన అల్లరి చేష్టలు అదుపులో ఉంచుకోక సింహం కోపానికి ఎలా బలి అయ్యాయో తెలియాలి అంటే ఈ కథ ఆసాంతం చదవాలి.

ఐకమత్యం ద్వారా లభించే లాభం గురించి వినూత్నంగా చెప్పిన మంచి కథ "పథకము" అహంకారపూరితమైన పులి రాజును అడవిలోని సాధు జంతువులన్నీ కలిసి తమదైన ఐక్యత ఆయుధంతో ఎలా మట్టుపెట్టాయో తెలియాలి అంటే ఈ కథను విధిగా చదవాలి.

ఎంతటి ప్రతిభ ఉన్న దానిని సరైన మార్గంలో నిత్యం వినియోగించకపోతే అది నిర్వీర్యం కావడం నిజం అనే విలువైన విషయం చెప్పడంతో పాటు ప్రతిపా ఆవిష్కరణ వికాసాలకు తోటి వారి ప్రభావంతో పాటు పరిసరాలు ఎంతగానో దోహదపడతాయి అనే చక్కటి సందేశం తో పాటు ఐక్యత భావంతో అపాయాలనుంచి ఎలా తప్పించుకోవచ్చో కళ్ళకు పెట్టినట్టు చెబుతూ స్నేహం విలువను చాటిన ఉత్తమ కథ "స్నేహము" దీనిని నేటి కాలం పిల్లలంతా విధిగా చదవాల్సిన అవసరం చాలా ఉంది.

తెలుగు భాష గొప్పదనం చాటిన మంచి కథ "అమెరికా అమ్మానాన్న" పెద్దలు బాధ్యతలు మరచి ప్రవర్తిస్తే జరిగే ప్రమాదాలు పిల్లల భవిత ఎలా కుప్పకూలుతుందో ఆవిష్కరించిన ఎంచక్కని కథ "బాధ్యత", చదువుతోపాటు సంస్కారం ఉంటేనే చదువు విలువ పెరుగుతుంది అని చాటిన కథ "చదువు సంస్కారం" ఇలా ఇందులోని ప్రతి కథ ద్వారా ఒక విలువైన విషయాన్ని పాఠకులకు పంచడంలో రచయిత చంద్రయ్య గారు శతశాతం విజయం సాధించారు అనడంలో అతిశయం ఎంత మాత్రం లేదు.

**చదువు సంస్కారం (బాలల కథలు), రచయిత: ఐతా చంద్రయ్య, పేజీలుబీ64, వెల: 70/- రూ, ప్రతులకు రచయిత చరవాణి: 93912 05299.**

## ప్రతి మనిషీ వినాల్సిన 'పిలుపు'

వచన, గేయ కవిత్వ ప్రక్రియల్లో రచనలు చేస్తూ సాగిపోతున్న నేటి తరం కవుల్లో ఒకడు అమృత రాజు. అమృత అతని ఇంటి పేరు, రాజు అతని పేరు. అతను విద్యార్థి ఉద్యమాల్లోంచి కవిగా రూపొందాడు. 2024 ఫిబ్రవరిలో తన మొదటి కవితల సంపుటి 'పిలుపు'తో సాహిత్యరంగంలోకి దూసుకొచ్చాడు. తన కూతురు జీతనకు అంకితమిస్తూ వెలువరించిన ఈ పుస్తకానికి కొన్ని ప్రత్యేకతలున్నాయి. ఇది వచన, గేయ కవితల మిశ్రమం. 45 కవితలున్న ఈ పుస్తకంలో 77% వచన కవిత్వం, 23% గేయకవిత్వం ఉంది. ప్రతి కవితకు తగిన చిత్రాన్ని జోడించి ముద్రించాడు. కవి ఇందులో తన కవిత్వాన్ని స్పష్టంగా విభజించాడు. స్మృతి కవితలన్నీ ఒక దగ్గర, వ్యక్తిగత జీవితానుభవాల్లోంచి రాసిన కవితలన్నీ ఒక దగ్గర, నిరుద్యోగం మీద రాసినవన్నీ ఒక దగ్గర.. ఇలా అన్నమాట. పుస్తకం వెనుక అట్ట మీదున్న అతని రెండు వాక్యాలు మనకు అతని కవిత్వ నేపథ్యాన్ని చెప్తాయి. ఆ రెండు వాక్యాలేమిటంటే "కనులది కాదు నా కవిత/ హృదయానిది/ దాని దుఃఖానిది/ సొంతానిది కాదు నా కవిత/ సమిష్టిది/ సమసమాజానిది". కవి దేని కోసం పరితపిస్తూ ఈ కవిత్వం రాసాడో అర్థమైపోతుందీ మాటతో. ఈ పుస్తకానికి ఒక సీనియర్ కవి(వడ్డెబోయిన శ్రీనివాస్), ఒక జూనియర్ కవి(వి. దిలీప్) ముందుమాటలు రాయడం కూడా ఓ ప్రత్యేకతే. రచయిత ఈ పుస్తకంలోని తన మాటలో తన ఈ కవిత్వం గురించి "నా తరానికి యాది.. మరో తరానికి పిలుపు" అని ప్రకటించుకున్నాడు. ఇక పుస్తకంలోని కవిత్వం విషయానికొస్తే ఇది 2015 నుండి 2023 మధ్యకాలంలో అంటే 8 సంవత్సరాల్లో రాసింది. దాదాపుగా ఇందులోదంతా సామాజిక కవిత్వమే. పుస్తకం తెరువగానే 'అవ్వా...' అనే శీర్షికతో కనబడే మొదటి కవిత తన తల్లి గురించి రాసుకున్నది. కవిత మొదట్లోనే "దుఃఖాన్ని దుక్కిలో వోసి/ కొడవలితో పొక్కిలి జేస్తూ/ నేను చూసి ఏడుస్తానని/ కొంగు చాటుగా నవ్వి/ పలకరించిన అవ్వా.../ నీ మట్టికాళ్ళకు దండాలే" అంటూ తన అవ్వకు నమస్కరిస్తాడు. కవి అలిశెట్టి ప్రభాకర్ గురించి రాసిన ఓ స్మృతి కవితలో "దేశ పేదరికమెంతో/ నాలుగు వాక్యాల్లో/ జోకినోడు" అంటాడు. చరిత్ర తెలుసుకోకుండా వైభవంగా జరుపుకుంటున్న మహిళా దినోత్సవాన్ని ఉద్దేశించి రాసిన 'సమీక్ష' అనే కవితలో "చేయాల్సిందిప్పుడు/ ఉత్సవం కాదు/ సమీక్ష/ గతానికైన గాయానికి/ వర్తమాన శిక్షకి/ భవిష్యత్ బాధకి/ సవివరమైన సమీక్ష" అని చెప్తాడు. ప్రయివేటు యూనివర్సిటీలు పెరిగిపోతున్న దుస్థితిని తెలుపుతూ రాసిన 'రండి బాబో.. రండి' కవితలో సర్కార్ మీద వ్యంగ్యంగా దుమ్మెత్తిపోస్తాడు. ఆరు ఖండికలుగా ఉన్న 'గీతాన్ని సృష్టిద్దాం' కవిత విశేషమైనది. ఇందులో మొదటి మూడు ఖండికలు ప్రేమ కవితా ఖండికల్లా ధ్వనిస్తాయి.




నాలుగో ఖండిక నుండి కవిత సామాజికమైపోతుంది.

నిరుద్యోగం ఈ దేశంలో యువతను పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్య. ఇందుకు జనాభా పెరుగుదల ఒక కారణమైతే ప్రధాన కారణం సరైన ప్రణాళికలు రూపొందించని ప్రభుత్వ యంత్రాంగం. ఈ నేపథ్యంలోంచి ఒక నిరుద్యోగ యువకుడిగా తన ఆవేదనను, తనలాంటి ఎందరో యువకుల ఆవేదనను 'మరోసారి నినదిస్తా' అనే కవితగా రాశాడీ కవి. "నిరుద్యోగం/ నేనే నేరం జేయకున్నా/ నా తప్పేమీ లేకున్నా/ అయ్యవ్వకు, ఊరుకు, సోపతిగానికి/ పరాయిని చేసింది/ పనికిరానివాడిగా/ పంచాయితీలో నిలబెట్టి/ పరువు తీస్తున్నది" అంటూనే అప్పుడు స్వరాష్ట్రం కోసం నినదించినవాణ్ణి ఇప్పుడిక నౌకరి కోసం నినదిస్తానంటూ ధైర్యాన్ని ప్రదర్శిస్తాడు. ఈ కవిత నిరుద్యోగిగా ఉన్న ప్రతి యువకుడి గుండెకు బలంగా తాకుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇక 'మనిషీ..' అనే కవితలో మనిషీ... అంటూ పిలుస్తూనే "నీకు లేదు మరుజన్మ/ దేవుడు, దయ్యం ఖర్మ/ మనువారసుల దోపిడీ పరికరాలవి/ ఊపిరాగి నేలపై పడేదాకా/ కాటేశాయని తెల్వదు" అని చాలా మంది ఒప్పుకోని నిజాన్ని, వ్యతిరేకించే వాస్తవాన్ని కుండబద్దలు గొట్టినట్లుగా నిర్భయంగా చాటాడు. ఓ కవితలో "మట్టికి విప్లవకారుడంటే ప్రేమ కదా/ ప్రతి విత్తనమూ తలెత్తుతుంది/ ఆ యోధున్ని చూడాలని" అంటాడు. ఎంత గొప్ప ఊహ ఇది.

తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో విద్యార్థుల పై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ, వాటిని ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ "ఆనాటి బంధీలం... మేం నేటికి ఖైదీలం" అని సాగే పాట రాసాడు. అధికారులను ధిక్కరిస్తూ విద్యార్థి నాయకులు మాట్లాడినట్టుండే ఈ పాట మనలో పౌరుషాన్ని రగులుస్తుంది. "మల్లెల్లో మంచి మల్లెల్లో/ ఎర్రమట్టిగుట్ట నీడల్లో" అంటూ మొదలవుతూ సాగే పాట మల్లంపల్లి మండల సాధనకై ప్రజానాయకులు చేసిన కృషిని కళ్ళ ముందు ఉంచుతుంది. అంత్యానుప్రాస అలంకారాలతో ఉండే ఈ పాట మనల్ని బాగా ఆకట్టుకుంటుంది. 'కదలిరా..' అనే శీర్షికతో పుస్తకంలో చివరగా ఉన్న పాటలో "శాస్త్రీయ విద్యకై పోరు జేద్దము/ సమాజ మార్పుకై దారులేద్దము/ కదలిరా విద్యార్థి కదలిరా" అంటూ చైతన్య పరుస్తాడు.

ఇంకా ఈ పుస్తకంలో పలువురు మహనీయుల మీద, వివిధ సామాజిక అంశాల మీద రాసిన వచన కవితలతో పాటుబీ మే డే, ఢిల్లీ రైతుల పోరు, స్త్రీ విముక్తి మొదలగు సామాజిక అంశాల మీద రాసిన పలు పాటలున్నాయి. ఇందులో రెండు అనువాద రచనలు కూడ ఉన్నాయి. ఇవి ఇంగ్లీష్ నుండి తెలుగులోకి కవి ద్వారా అనువాదమయిన పాలస్తీనా విముక్తి గీతాలు.

ఇలా భిన్న అంశాలతో, అందరికీ అర్థమయ్యే సులభ శైలిలో ఈ పుస్తకాన్ని రచించిన కవి అభినందనీయుడు. అతని పిలుపు ప్రతి మనిషీ వినాల్సింది. ఈ పిలుపు మరో తరానికి అందాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

**— కార్తీక రాజు**
**8977336447**

## కవిత్వపు ముచ్చట్లు జల




కవి డాక్టర్ మామిడి హరిక్రిష్ణ తో యువ కవి తగుళ్ల గోపాల్ మూడున్నర గంటలపాటు చేసిన ముఖాముఖి ని 95 పేజీల పుస్తకంగా వెలువడింది.ఈ కవిత్వపు ముచ్చట్లను జల- పేరుతో తీసుకు వచ్చారు.సుషుప్తి నుంచి. .ఒంటరీకరణ. ఊరికిపోయిన యాళ్ళ..మూడు భిన్న దశలు అని గోపాల్ పేర్కొన్నారు. అభివ్యక్తి లో ఒక్కో దశలో ఎన్నో పరిణామాలు కన్పిస్తాయన్నారు. వస్తువు శిల్పం లో వచ్చిన మార్పును ఈ కవిత్వాల్లో కన్పిస్తుందని గోపాల్ పేర్కొన్నారు అధ్యయనం తెలంగాణ తనం మామిడి లో కన్పిస్తాయని గోపాల్ తెలిపారు.మన తాత్వికత లోని సాంద్రత మన అధ్యయనం లోని దార్శనికత కాల్పనికట వాస్తవికత ఓ చోట కుప్పగా కన్పించడం ఇలాంటి విమర్శ పుస్తకాలవల్ల మనకు మనం తేటగా ఎదురవుతామని మామిడి పేర్కొన్నారు.రవీంద్ర భారతికి గ్రామేణజీవ కళను మామిడి తెచ్చారని గోపాల్ పేర్కొనడం విశేషం.ఓ జ్ఞాన ప్రవాహం వెనుక బతుకు మూలలను వెతికే ప్రయిత్నం జల- పుస్తకం చేసింది.జమిలి సాహిత్య వేదిక మామిడికి ఇస్తున్న కృతజ్ఞతాంజలి గా ఈ పుస్తకం రూపు దిద్దుకుంది.తెరమీద కథకు దారితీసిన తెర వెనుక కథను లోచూపును ఈ ముఖాముఖీ తెలుపుతుంది.

**తంగెల్లపల్లి కనకా చారి - హైదరాబాద్**

# వెస్పా కొత్త లగ్జరీ స్కూటర్ పోర్ట్‌ఫోలియో



ప్రముఖ ప్రీమియం స్కూటర్ల తయారీ కంపెనీ పియాజియో తన వెస్పా లగ్జరీ స్కూటర్లు, 2025 వెస్పా పోర్ట్‌ఫోలియోను హైదరాబాద్‌లో ప్రదర్శించింది. తన వెస్పా, అప్రిలియాలను అధీకృత మోటోప్లెక్స్ డీలర్ వద్ద పలు మోడళ్లను అందుబాటులో ఉంచింది. కొత్త వెస్పా ఎప్పటిలాగే ప్రత్యేకంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. – అత్యాధునిక వెస్పా టెక్ మరియు వెస్పా ఎస్ టెక్ వేరియంట్‌లను పరిచయం చేసింది, కీలెస్ ఇగ్నిషన్, ఇంటిగ్రేటెడ్ నావిగేషన్ మరియు టిఎఫ్‌టి డిస్ప్లే వంటి గొప్ప ఫీచర్లు ఉన్నాయి. – ప్రత్యేకంగా లేతరంగు గల 'వెస్పా ఎస్ ఓరో' లైనప్‌కు చెందింది.

ఈ కార్యక్రమంలో 2025 వెస్పా పోర్ట్ ఫోలియో సరికొత్త సాంకేతికతను కలిగి ఉండని పియాజియో వెహికల్స్ 2డబ్ల్యూ డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజురు రఘువంశీ మాట్లాడుతూ, "వెస్పా ఎల్లప్పుడూ ఒక రవాణా విధానం మాత్రమే కాదు. ఇది సాంస్కృతిక చిహ్నం మరియు అనేక తరాలకు స్వీయ వ్యక్తీకరణకు చిహ్నం. హైదరాబాద్‌లో మా అభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రత్యేక అనుబంధం ఉంది d 2025 వెస్పా పోర్ట్‌ఫోలియో కొత్త వెస్పాలు అత్యుత్తమ సాంకేతికతను కలిగి ఉన్నాయి ఎప్పటికీ పనితీరు, మరియు అమ్మకాలు మరియు సేవ తర్వాత సాటిలేని వాగ్దానం, కొత్త వెస్పా ఎప్పటిలాగే అద్భుతంగా మారుతుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. అని అన్నారు.

## అసోచామ్ 'ఇల్‌నెస్ టు వెల్‌నెస్' సమ్మిట్



న్యూఢిల్లీ : అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) ఆధ్వర్యంలో అసోచామ్ ఫౌండేషన్ సిఎస్ ఆర్ కోసం నిర్వహించిన 'ఇల్ నెస్ టు వెల్ నెస్' సమ్మిట్‌లో మొదటి రోజు, ప్రముఖ వైద్య నిపుణులు వాయు కాలుష్యం గుండె జబ్బులకు ఎంత ముఖ్యమైన కారకంగా మారిందని హైలైట్‌చేశారు.వివిధ ఉపిరితిత్తులవ్యాధులు."వాయు కాలుష్యంలో ప్రజలు దగ్గరం వల్ల ఉపిరితిత్తుల వ్యాధులు మాత్రమే వస్తాయని సాధారణ భావనకు దారితీసింది. అయితే, గుండె ఆరోగ్యంపై వాయు కాలుష్యం ప్రభావం చాలా ముఖ్యమైనది మనం అర్థం చేసుకోవాలి. వాయు కాలుష్యం హృదయ సంబంధ వ్యాధుల ద్వారా చంపుతుంది. పర్టిక్యులేట్ మ్యాటర్ 2.5 రక్తప్రవాహంలోకి ప్రవేశించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది మరియు శరీరం లోని కొలెస్ట్రాల్‌ను కలుషితం చేయగలదు. తీవ్రమైన గుండెపోటును ప్రేరేపించే పరిస్థితి"అని డాక్టర్‌సందీప్ బన్సల్,మెడికల్ సూపరింటెండెంట్, విఎంఎంసి & సఫ్దర్ జంగ్, హాస్పిటల్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, జిఓఐ కార్యక్రమంలో తెలిపారు. మా కేంద్రంలో, గత వారంలో 0.5 పర్టిక్యులేట్ మేటర్ పెరుగుదల గుండెపోటు కేసుల పెరుగుదలతో ముడిపడి ఉందని చూపించే ఒక అధ్యయనాన్ని మేము నిర్వహించాము. అయితే, ఇప్పుడు కీలకం ఏమిటంటే, వాయు కాలుష్యాన్ని నివారించే మార్గాలను కనుగొనడం, కార్డియోవాస్ను మెరుగుపరచడం మరియు వాటితో సహా సమర్థవంతమైన పరిష్కారాలను అన్వేషించడం మాలక్ష్యం అవినివరించారు.

## ఎస్ఎస్ఎఫ్ ప్లాస్టిక్స్ రూ. 550 కోట్ల ఐపీవో



ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) ద్వారా రూ. 550 కోట్లు సమీకరించేందుకు ఎస్ ఎస్ ఎఫ్ ప్లాస్టిక్స్ ఇండియా లిమిటెడ్, క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలు దాఖలు చేసింది. ప్రతిపాదిత ఐపీవో కింద రూ. 300 కోట్లు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్లు మరియు ప్రమోటర్ గ్రూప్ సంస్థలు రూ. 250 కోట్ల విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ ఎస్) మార్గంలో విక్రయించనున్నాయి. ప్రస్తుతం ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు కంపెనీలో 100 శాతం వాటాలు ఉన్నాయి. తాజా ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను రుణాల చెల్లింపునకు, ప్లాంటు మరియు మెషినరీ కొనుగోలు వంటి మూలధన వ్యయాల అవసరాలకు, ఇతరత్రా కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. బాటిల్స్, కంటైనర్స్, ఇంజినీరింగ్ ప్లాస్టిక్ కాంపోనెంట్లు మొదలైన వాటి డిజైనింగ్ నుంచి డెలివరీ వరకు వివిధ ప్యాకేజింగ్ సొల్యూషన్స్‌ను ఎస్ఎస్ఎఫ్ ప్లాస్టిక్స్ అందిస్తోంది. 2024 సెప్టెంబర్తో ముగిసిన ఆరు నెలల వ్యవధిలో ఎస్ ఎస్ ఎఫ్ ప్లాస్టిక్స్ రూ. 397.41 కోట్ల ఆదాయంపై రూ. 15.19 కోట్ల లాభం నమోదు చేసింది.ఈ ఇష్యూకి ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్ మెంట్ లిమిటెడ్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## హై ప్రెసిషన్ ఇంజనీరింగ్ ఉత్పత్తుల కోసం హిందాల్కో రూ. 45,000 కోట్లు పెట్టుబడి




ముంబై : ఆదిత్య బిర్లా గ్రూప్ ప్రధానమైన లోహ వ్యాపార సంస్థ అయిన హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్, మెటీరియల్ సరఫరాదారు నుండి ఇంజనీర్డ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ గా పరివర్తన చెందడాన్ని సూచిస్తూ ఒక ఆకర్షణీయమైన కొత్త బ్రాండ్ గుర్తింపును ఆవిష్కరించింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార్ మంగళంబిర్లా మాట్లాడుతూ,"నేడు, హిందా ల్కో ఒక చిన్న వ్యాపార సమ్మేళనంగా మారింది, 10దేశాలలో 52 ప్లాంట్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడే విభిన్నమైన అధిక-నాణ్యత ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తున్నాయి. అప్ స్ట్రీమ్ మరియు తదుపరి తరం అధిక-ఖచ్చితమైన ఇంజనీరింగ్ ఉత్పత్తులను తీర్చిదిద్దడానికి మేము అల్యూమినియం, రాగి మరియు స్పెషాలిటీ అల్యూమినా వ్యాపారాల కోసం రూ. 45,000 కోట్లను పెట్టుబడి పెట్టనున్నాం" అని అన్నారు. ఆయనే మాట్లాడుతూ హిందాల్కో యొక్క కొత్త గుర్తింపు మార్పుకు ఉత్ప్రేరకంగా, సమస్య పరిష్కారిగా మరియు పరిశ్రమలలో పురోగతికి శక్తినిచ్చే కొత్త పరిష్కారాల సహ-సృష్టికర్తగా మా పాత్రను ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్‌పాయ్ మాట్లాడుతూ" కొత్త బ్రాండ్ గుర్తింపు, ఇంజనీరింగ్ బెటర్ ఫ్యూచర్స్, మా ప్రధాన సూత్రాలు : పర్యావరణ పరిరక్షణ, వృత్తాకారత, మన్నిక మరియు ప్రెసిషన్ ఇంజనీరింగ్‌లను ప్రతిబింబిస్తుంది.." అని అన్నారు.

## "మార్డ్" నుండి "అడ్మీ" వరకు పురుషుల అవసరాలెన్నో ఏఎస్‌సిఐ నివేదిక

ముంబై : అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాస్ అకాడమీ, అన్ స్టీరియో టైప్ అలయన్స్ మరియు నాలెడ్జ్ పార్ట్నర్స్ రిలిజియస్ బ్రాండ్‌ల సహకారంతో, ఈ రోజు "మానిఫెస్ట్: మాస్కులినిటీస్ బియాండ్ ది మాస్క్ ఇన్కేప్ ఇన్ సొసైటీ మరియు ల్యాండ్ స్కేప్ ఎగ్జామినేషన్ వాల్యూంస్" నివేదికను ఆవిష్కరించింది. మీడియా. ICAS గ్లోబల్ డైలాగ్స్ సమ్మిట్ సందర్భంగా ASCI అకాడమీ యొక్క గ్లోబల్ అడ్డాలో విడుదల చేయబడింది, ఈ అధ్యయనం పురుషుల వర్ణన కోసం మరింత సూక్ష్మమైన మరియు విభిన్న మార్గాల కోసం పిలుపునిచ్చింది. డియాజియో, హిందుస్తాన్ యూనిలివర్ మోండెలెజ్, నెస్లే, సిప్లా హెల్త్, కోకా-కోలా, కోల్ గేట్, గేమ్‌లు 24X7, పెప్సికో, పి&జి, కెన్వ్యూ, బజాజ్ ఆటో మరియు డ్రీమ్ స్పోర్ట్స్ మద్దతుతో ఏఎస్ సిఐ అకాడమీలో థాట్ లీడర్షిప్ వర్క్‌లో ఈ అధ్యయనం భాగం. అయ్యాయి. ఏఎస్ సిఐ సెక్రటరీ జనరల్ మరియు సిఈఓ మనీషా కపూర్ మాట్లాడుతూ, "ప్రకటనలలో ప్రగతిశీల ప్రాతినిధ్యాలను పెంపొందించడంలో ఏఎస్ సిఐ దీర్ఘకాల నిబద్ధతపై ఆధారపడి, ఈ నివేదిక మగవారి యొక్క మనోహరమైన మరియు తరచుగా సంక్లిష్టమైన ప్రపంచాన్ని పరిశోధిస్తుంది, ఈ రోజు పురుషుల యొక్క విభిన్న వాస్తవాలను అర్థం చేసుకోవడానికి ఉపరితల చిత్రణలకు మించి ముందుకు సాగుతుందన్నారు. యుఎన్ ఉమెన్ ఇండియా కంట్రీ ఆఫీస్లోని కంట్రీ రిప్రజెంటేటివ్ సుసాన్ ఫెర్గూసన్ ఇలా అన్నారు, "యుఎన్ మహిళలచే ఏర్పాటు చేయబడిన అన్ స్టీరియో టైప్ అలయన్స్, సాధారణ మూస పద్ధతులకు సరిపోని స్త్రీ, పురుషుల చిత్రాలను ప్రోత్సహిస్తుంది. మీడియా మరియు ప్రకటనలలో విషపూరితమైన పురుషాధిక్యతలను బద్దలు కొట్టడం కేవలం వ్యాపారానికి మంచిది కాదు. స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు రిలిజియస్ బ్రాండ్స్, ఆధునిక సమాజంలో పురుషుల పాత్రల గురించి విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది.

# భీమవరంలో హట్సన్ ఆగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ డైలీ అవుట్‌లెట్

హట్సన్ ఆగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్, భారతదేశపు ప్రముఖ ప్రైవేట్ రంగం డైరీ కంపెనీ నేడు భీమవరం, ఆంధ్రప్రదేశ్‌లో 4000వ హట్సన్ ఆగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్, డైలీ అవుట్ లెట్ ను ప్రారంభించింది. వినియోగదారులకు నేరుగా ఉన్నతమైన నాణ్యత మరియు తాజాదనం గల డైరీ ఉత్పత్తులను అందచేయడంలో కంపెనీ వారి నిబద్ధతను ఈ ముఖ్యమైన విజయం సూచిస్తోంది. హట్సన్ ఆగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్, డైలీ ఎక్స్ క్లూజివ్ స్టోర్స్ కంపెనీ యొక్క రీటైల్ విస్తరణ వ్యూహంలో భాగంగా ఉంది. అరుణ్ ఐస్ క్రీమ్లు, ఆరోక్య, మరియు హానోబర్ సహా విస్తృత శ్రేణి బ్రాండ్లను అందిస్తుంది. ఈ స్టోర్స్ ఐస్ క్రీమ్లు, తాజా పాలు, పెరుగు, మజ్జిక, పనీర్, యోగర్డ్, చాకొలెట్స్, జ్యూసెస్, వెన్న మరియు ఇంకా ఎన్నింటినో విక్రయిస్తుంది. ప్రత్యక్ష వినియోగదారు సేల్ మాత్రమే కాకుండా, హట్సన్ ఆగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్, డైలీ అవుట్లెట్స్ తమకు సమీపంలో ఉన్న రీటైల్ అవుట్ లెట్స్‌కు కూడా సరఫరా చేస్తాయి మరియు ఉత్పత్తుల లభ్యతను పెంచుతాయి మరియు బ్రాండ్ అందరికీ చేరుకోవడాన్ని విస్తరిస్తాయి.

4000వ హట్సన్ ఆగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్, డైలీ అవుట్‌లెట్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ, ఆర్.జి. చంద్రమోగన్, ఛైర్మన్, హట్సన్ ఆగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్, ఇలా అన్నారు, "తాజా, ఉన్నతమైన నాణ్యత గల డైరీ ఉత్పత్తులను వినియోగదారులకు సన్నిహితంగా తీసుకురావడానికి భీమవరం, ఆంధ్రప్రదేశ్‌లో మా 4000వ HAP డైలీ ఎక్స్‌క్లూజివ్ స్టోర్ ప్రారంభోత్సవం అనేది కంపెనీ వారి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. హట్సన్ ఆగ్రో వారు వినూత్నత,



నాణ్యతల పైన ఎల్లప్పుడూ దృష్టి కేంద్రీకరిస్తారు మరియు డైరీ రైతులు మరియు ప్రాంఛైజ్ భాగస్వాముల కోసం కొత్త అవకాశాలను సృష్టించే సమయంలో అందుబాటులో ఉంచడాన్ని నిర్ధారిస్తారు. మా ఉనికిని విస్తరించడాన్ని కొనసాగించాలని, మా పంపిణీ నెట్ వర్క్ ను శక్తివంతం చేయాలని మరియు అలాంటి ఆధునిక రీటైల్‌ఫార్మాట్స్ ద్వారా కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచాలని లక్ష్యాన్ని కలిగి ఉన్నాము.

# గోద్రేజ్ జెర్సీ రూ.1000 కోట్ల విలువ పోర్ట్ ఫోలియోను లక్ష్యం



హైదరాబాద్: దక్షిణాదిపాడి పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న గోద్రేజ్ జెర్సీ, నేడు 2026 ఆర్థిక సంవత్సరం (FY26) కోసం దాని సరికొత్త 3X3 లీప్ ఫ్రాగ్ వ్యూహాన్ని ఆవిష్కరించింది. ఈ ముందస్తు ఆలోచనాత్మక చొరవకంపెనీ ఉత్పత్తి శ్రేణిని విస్తరించడం, విస్తృత స్థాయిలో మార్కెట్ లోకి చొచ్చుకుపోవడాన్ని ప్రోత్సహించడం, నిరంతర ఆవిష్కరణల ద్వారా వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. బాదం మిల్క్, పనీర్ మరియు పెరుగు అనే మూడు ప్రధాన ఉత్పత్తులపై దృష్టి సారించడం ద్వారా గోద్రేజ్ జెర్సీ పాల విలువ ఆధారిత పోర్ట్ ఫోలియోలో ఆధిపత్య శక్తిగా ఎదిగేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటోంది.

దీని గురించి గోద్రేజ్ జెర్సీ సీఈఓ భూపేంద్ర సూరిమాట్లాడుతూ, "మేము 2026 ఆర్థిక సంవత్సరం వైపు చూస్తున్నప్పుడు, అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో మేము మరింత లోతుగా వేళ్లూనుకోవచ్చని మేము గుర్తించాము. దీన్ని దృష్టిలో ఉంచుకుని 3X3 లీప్ ఫ్రాగ్ వ్యూహంతో మార్కెట్లో విస్తరణను వేగవంతం చేసేందుకు, మా వినియోగదారుల ఆఫర్‌లను మెరుగుపరచేందుకు, నిరంతర ఆవిష్కరణలు, వ్యూహాత్మక పెట్టుబడులు మరియు లక్ష్యంతో కూడిన భాగస్వామ్యాల ద్వారా స్థిరమైన వృద్ధిని సాధించేందుకు మాకు వీలు కల్పిస్తుంది. అదనంగా, మా విలువ ఆధారిత ఉత్పత్తులు (VAP) పోర్ట్ ఫోలియోను విస్తరించడం ద్వారా మా మార్కెట్ వాటాను గణనీయంగా పెంచుకోవాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. దక్షిణాదిలో పాల మార్కెట్లో మా నాయకత్వాన్ని బలోపేతం చేసుకుంటాము. ఈ వ్యూహాలతో, గోద్రేజ్ జెర్సీ రాబోయే రెండేళ్లలో తెలంగాణలో రూ.1,000 కోట్ల టాప్ లైన్ ఆదాయంలో మైలురాయిని సాధించేందుకు సిద్ధంగా ఉంది. మా మార్కెట్ వ్యాప్తి, ఉత్పత్తి ఆవిష్కరణలు మరియు వినియోగదారులతో లోతైన ఎంగేజ్‌మెంట్ ద్వారా ఇది ఉత్తేజితమవుతుంది" అని వివరించారు.

# ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ ప్రతిష్టాత్మక డి - వెర్స్ పురస్కారం

న్యూఢిల్లీ, మార్చి 21, 2025: ఒక మైలురాయి చర్యలో, ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతిష్టాత్మక డి-వెర్స్ భారతదేశంలో మొట్ట మొదటి మరియు ఏకైక వైకల్యం చేరిక సర్టిఫికేషన్‌తో సత్కరించబడింది, కార్పొరేట్ వైకల్యాన్ని చేర్చడంలో కొత్త ప్రమాణాలను నిర్దేశించడంలో దాని అద్భుతమైన చొరవకు.

రాష్ట్రపతి భవన్‌లోని అమృత్ ఉద్యాన్లో నిర్వహించిన పర్పుల్ ఫెస్ట్ 2025లో కీలకమైన డి - వెర్స్సర్టిఫికేషన్ ఫెలిసిటేషన్ వేడుక, సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ (సహకారంతో వికలాంగుల సాధికారత విభాగం సహకారంతో నిర్వహించబడింది. ఈ వేడుకలో వైకల్యం చేరికలో అసాధారణ నాయకత్వాన్ని ప్రదర్శించిన సంస్థలను సత్కరించారు, సమ్మిళిత కార్యాలయ విధానాలను పొందుపరచడం ద్వారా. వారి కార్పొరేట్ నైతికతలో ప్రాప్యత,సమాన నియామకం తదితర అంశాలు పరిగణలోకి తీసుకున్నారు.

వికలాంగుల చేరిక మరియు ప్రాప్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా ఉన్న ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతారు. రోజంతా జరిగిన ఈ కార్యక్రమంలో అనుకూల క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలు, నైపుణ్యాభివృద్ధి వర్క్ షాప్‌లు మరియు శక్తివంతమైన చర్చలు




జరిగాయి, ఇవి కార్పొరేట్ నాయకులు, విధాన నిర్ణేతలు మరియు చేరిక కోసం వాదించడమే కాకుండా దానిని చురుగ్గా సాధ్యం చేసే మార్పులను ఒకచోట చేర్చాయి.

# 700 పైగా నగరాలలో టాటా పవర్



1.5 లక్షల పైగా రూఫ్‌టాప్ సోలార్ ఇన్ స్టాలేషన్ దేశంలోనే నంబర్ వన్ రూఫ్‌టాప్ సోలార్ ప్రొవైడర్‌గా స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటూ టాటా పవర్ భారతదేశవ్యాప్తంగా 1,50,000 రూఫ్ టాప్ సోలార్ ఇన్స్టాలేషన్ల మైలురాయిని అధిగమించింది. దేశవ్యాప్తంగా రూఫ్ టాప్ సోలార్ ఇన్ స్టాలేషన్ల మొత్తం సామర్థ్యం ఇప్పుడు సుమారు 3జిడబ్ల్యూకు చేరింది. భారతదేశ పునరుత్పాదక విద్యుత్ పరివర్తనలో కంపెనీ పోషిస్తున్న కీలక పాత్రకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. 700 పైచిలుకు నగరాల్లో కార్యకలాపాలతో టాటా పవర్ రెన్యువబల్‌ఎనర్జీలిమిటెడ్‌లో భాగమైన టాటాపవర్ సోలార్ రూఫ్టాప్, సుస్థిరమైన మరియు విద్యుత్తును ఆదా చేసే భవిష్యత్ దిశగా భారత్ సాగిస్తున్న ప్రస్థానంలో ముందువరుసలో ఉంటోంది. టాటా పవర్ సోలారూఫ్ పేరిట మార్కెట్ చేయబడే టాటా పవర్ సోలార్ రూఫ్ టాప్‌తో విద్యుత్ బిల్లులు 80 శాతం తగ్గుదల, సోలార్ మాడ్యూల్స్ పై 25 ఏళ్ల వారంటీ, 4-7 ఏళ్ల పేబ్యాక్ వ్యవధిలాంటి పలు ప్రయోజనాలు ఉన్నాయి. సాధారణంగా 3-5 శాతం మేర వార్షికంగా పెరిగే విద్యుత్ టారిఫ్‌ల భారం నుంచి కూడా ఈ వ్యవస్థ రక్షణ కల్పిస్తుంది. కంపెనీ తమ తమిళనాడు ఫ్యాక్టరీలో ఏఎల్ఎంఎం ఆమోదిత సోలార్ ప్యానెళ్లను తయారు చేస్తోంది. పీఎస్ యూలు మరియు ప్రైవేట్ బ్యాంకులు సహా 20పైగా ఆర్థిక భాగస్వాముల ద్వారా టాటా పవర్ సరళతరమైన ఫైనాన్సింగ్ సొల్యూషన్స్ అందిస్తోంది. తద్వారా సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత చౌకగా, అందరికీ అందుబాటులోకి తెస్తోంది. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన వంటి పథకాలు మరియు తమ ఫ్లాగ్ షిప్ 'ఘర్ ఘర్‌సోలార్' ప్రచారకార్యక్రమాలు మొదలైన వాటి ద్వారా సౌర విద్యుత్ వినియోగాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల అమల్లో కంపెనీ కీలక పాత్ర పోషిస్తోంది. రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్ కస్టమర్లకు అనువైన సోలార్ రూఫ్ టాప్ సొల్యూషన్స్ అందించడం ద్వారా ఇంధన భద్రత, సుస్థిరత సాధించాలన్న భారత లక్ష్య సాధనకు కంపెనీ దోహదపడుతోంది. నిరాటంకంగా సర్వీస్, సపోర్ట్ అందించేందుకు కంపెనీకి దేశవ్యాప్తంగా 300 పైచిలుకు నగరాల్లో 575 పైగా చానల్ పార్ట్నర్లు, 400+ నగరాల్లో 225 పైగా అధీకృత సర్వీస్ భాగస్వాములు ఉన్నారు. రెసిడెన్షియల్ రంగంలో 1,22,000+ వినియోగదారులు సహా 1,50,000 కస్టమర్ల బేస్‌తో గృహాల యజమానులు, వ్యాపారాలు, పరిశ్రమలు ప్రాధాన్యమిచ్చే సోలార్ భాగస్వామిగా కంపెనీ పటిష్టమైన స్థానాన్ని దక్కించుకుంది. ఈ సంఖ్య మరింతగా పెరుగుతోంది. ఏడాదివ్యాప్తంగా టాటా పవర్ సోలారూఫ్ తమ ప్రచార కార్యక్రమాల ద్వారా భారత్‌లో రూఫ్ టాప్ సోలార్ పై విస్తృతంగా అవగాహన కల్పించింది. సౌర విద్యుత్తును వినియోగించుకోవాలంటూ అవగాహనను పెంపొందించేందుకు కుంభమేళా, ఛత్ పూజాలాంటి సందర్భాలను ఉపయోగించుకుంది. అలాగే, పైకప్పులను సౌర విద్యుదుత్పత్తి కోసం ఉపయోగించుకునేలా,శ్రేయస్సు మరియు వ్యక్తిగత వృద్ధికివనరుగా మార్చుకునేలా గృహాలయజమానులను ప్రోత్సహించేలా మకరసంక్రాంతి సందర్భంగా 2025 జనవరిలో తమ తాజా ప్రచార కార్యక్రమం 'ఆప్కీ రూఫ్, ఆప్కీ తాకత్'ను ప్రారంభించింది.

# వ్యవసాయ శ్రామిక శక్తిలో మహిళలు 64.4% : గోద్రేజ్ ఆగ్రోవెట్

ముంబై : ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అహ్మదాబాద్ (ఐఐఎంఏ) మరియు గోద్రేజ్ డిఈఐ ల్యాబ్ల సహకారంతో వైవిధ్యభరితమైన ఆర్&డి -కేంద్రీకృత ఆహారం, వ్యవసాయ-వ్యాపార సమ్మేళనం అయిన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), దాని రెండవ వ్యవసాయ మహిళా సదస్సులో "వ్యవసాయ వ్యాపారంలో మహిళలు - అవకాశాలు మరియు సవాళ్లు" అనే నివేదికను విడుదల చేసింది. భారతదేశ వ్యవసాయ శ్రామిక శక్తిలో మహిళలు 64.4 శాతం ఉన్నారని,అయినప్పటికీ అగ్ర వ్యవసాయ మరియు వ్యవసాయ సంబంధిత కంపెనీలలో 6 శాతం నుండి 10శాతం మంది మాత్రమే పనిచేస్తున్నారని నివేదిక వెల్లడించింది. ఈ నివేదికపై గోద్రేజ్ ఆగ్రోవెట్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ, "గోద్రేజ్ ఆగ్రోవెట్ వద్ద, వ్యవసాయ వ్యాపారం యొక్క భవిష్యత్తు విద్య, కార్యాలయ సమ్మిళితత్వం మరియు నాయకత్వ అభివృద్ధి ద్వారా మహిళలను సాధికారపరచడంలో ఉందని మేము విశ్వసిస్తున్నాము.మార్గదర్శకత్వాన్ని ప్రోత్సహించడం, పరిశ్రమ అవసరాలకు నైపుణ్యాలను సమలేఖనం చేయడం మరియు సమ్మిళిత పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడం ద్వారా, మేము అర్థవంతమైన మార్పును నడిపించడం, స్థిరంగా, సమానమైన రంగాన్ని నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అన్నారు.

"గత సంవత్సరం, వ్యవసాయ వేల్యూ చైన్‌లో 100,000 మంది మహిళలకు మద్దతు ఇస్తామని మేము ప్రతిజ్ఞ చేసాము. కేవలం ఒక సంవత్సరంలోనే 20,000మంది మహిళలపై మేము సానుకూల ప్రభావాన్ని చూపామని వెల్లడించటానికి నేను గర్వపడుతున్నాను" అని అన్నారు. ఐఐఎంఏ ఫ్యాకల్టీ సభ్యురాలు ప్రొఫెసర్ విద్యా వేమిరెడ్డి మాట్లాడుతూ, "భారత దేశంలోని వ్యవసాయ రంగం మనకు ఒక అద్భుతమైన వైరుధ్యాన్ని అందిస్తుంది. వ్యవసాయ శ్రామిక శక్తి మరియు విద్యా సమూహాలలో మహిళలు గణనీయమైన ప్రాధాన్యత కలిగి ఉన్నారు, అయినప్పటికీ గ్రాడ్యుయేట్లలో ఎక్కువ భాగం అధికారిక ఉపాధి నిర్మాణాలు, నాయకత్వ స్థానాల్లోకి ప్రవేశించరు. వ్యవసాయ వ్యాపార సంస్థలలోని అధికారిక ఉపాధిలో మహిళల భాగస్వామ్యం గురించి కీలకమైన పరిజానంను ఈ అధ్యయనం అందిస్తుంది" అని అన్నారు. వ్యవసాయరంగంలో లింగ అసమానతలను తగ్గించడానికి నివేదిక ఒక రోడ్మ్యాప్ను అందిస్తుందన్నారు. సదస్సులో, గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్పర్సన్ నిసాబా గోద్రేజ్ మరియు బలరామ్ సింగ్ యాదవ్ గోద్రేజ్ ఆగ్రో వెట్ ఉమెన్ ఇన్ అగ్రికల్చర్ స్కాలర్షిప్ను ప్రారంభిం చినట్లు ప్రకటించారు, ఇది వ్యవసాయ అధ్యయనా లను అభ్యసిస్తున్న ఐదుగురు విద్యార్థులకు మరియు తదుపరి




తరం మహిళా నాయకులను ప్రోత్సహిస్తుంది. గోద్రేజ్ ఆగ్రోవెట్, మానవ వనరుల విభాగాధిపతి మల్లికా ముత్రేజా మాట్లాడుతూ, "వ్యవసాయ అధ్యయనాలలో మొత్తం నమోదులో మహిళలు 30శాతం నుండి40శాతం వరకుఉన్నారు, అయినప్పటికీ అగ్రశ్రేణి వ్యవసాయ మరియు వ్యవసాయ సంబంధిత కంపెనీలలో 6 శాతం నుండి 10 శాతం మాత్రమే పనిచేస్తున్నారు. ఈ అసమానతలను తగ్గించడానికి పరిశ్రమ చురుకైన చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని ఇది వెల్లడి చేస్తుంది. సమ్మిళిత విధానాలను పెంపొందించడం, అవకాశాలను సృష్టించడం ద్వారా, ఈ అసమతుల్యతను పరిష్కరించడం మరియు మహిళలు ఈ రంగానికి తీసుకువచ్చే ఆవిష్కరణ మరియు స్థిరత్వంను తెరవడం చేయడం ద్వారా స్థిరమైన వృద్ధిని నడిపించడం సాధ్యమవుతుంది" అని అన్నారు.0

## ఎన్ఎండిసిలో నిరసనను ఉపసంహరించుకున్న యూనియన్లు

హైదరాబాద్ : ఎన్ఎండిసిలో 2025 మార్చి 6న ప్రారంభమైన నిరసనలకు స్వస్తి చెప్పాయి యూనియన్లు. 1వ షిఫ్ట్ నుండి పూర్తిగా విధులను తిరిగి ప్రారంభించాలని మరియు ఉత్తమ ఫలితాలను ఇవ్వడానికి వారి మద్దతు మరియు నిబద్ధతను అందించాలని యూనియన్ల సమాఖ్య తమ సభ్యులను కోరింది. ఉద్యోగులు విధులను తిరిగి ప్రారంభించారు మరియు అన్ని ప్రాజెక్టులలో సాధారణ కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఎన్ఎండిసి యాజమాన్యం దాని వెన్నెముకగా ఉన్న దాని శ్రామిక శక్తి యొక్క ప్రాముఖ్యతను గుర్తించింది మరియు పనిని తిరిగి ప్రారంభించాలనే ఈ నిర్ణయం సంబంధాన్ని మరియు నమ్మకాన్ని బలోపేతం చేస్తుంది. ఈ కీలకమైన జంక్షన్లో కార్యకలాపాలను తిరిగి ప్రారంభించడం వలన ఎన్ఎండిసి దాని ఉత్పత్తి లక్ష్యాలను వేగవంతం చేయడానికి మరియు చేరుకోవడానికి ఖచ్చితంగా సహాయపడుతుంది.

## నల్గొండలో హెూండా మోటార్ రోడ్డు భద్రత అవగాహన




నల్గొండ, మార్చి 2025: హెూండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా తెలంగాణలోని నల్గొండలో అవగాహన ప్రచారాన్ని నిర్వహించడం ద్వారా రహదారి భద్రతపై తన దృష్టిని బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో నవీన్ ఐటిఐ మరియు ప్రభుత్వ కళాశాలల నుండి 1900 మంది విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ముందస్తు రహదారి భద్రత విద్యపై దృష్టి సారించడంతో, అవగాహనను దాటి, శాశ్వత ప్రవర్తనా మార్పును ప్రోత్సహిం చేందుకు HMSI ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. ప్రాథమిక దశలోనే విద్యార్థులకు అవగాహన కల్పించడం,వారి పరిసరాలను ప్రభావితం చేయగల బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులను రూపొందించడంలో సహాయపడుతుంది. పాఠశాలలు, కళాశాలలు మరియు సంస్థలతో-ప్రభుత్వం మరియు ప్రభుత్వేతర- హెూండా మోటార్సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా నిమగ్నమవ్వడం ద్వారా రహదారి భద్రతను రోజువారీ జీవితంలో అంత ర్భాగంగా మార్చడం కొనసాగించింది. నల్గొండలో అవగాహన క్యాంపెయిన్‌లో సేఫ్టీ రైడింగ్ పాఠాలు, డేంజర్ ప్రిడిక్షన్ ట్రైనింగ్, గేమ్స్, క్విజ్‌లు, హెల్మెట్ అవగాహన మరియు రైడింగ్ ట్రైనర్ మాడ్యూల్స్ ఉన్నాయి. ఈ ఇంటరాక్టివ్ యాక్టివిటీలు రోడ్డు భద్రతా విద్య ఆకర్షణీయంగా మరియు ఆచరణాత్మకంగా ఉండేలా చూసింది, ఇందులో పాల్గొనేవారు రోడ్డు భద్రతా మార్గదర్శకాలను నేర్చుకోవడమే కాకుండా రోడ్డుపై ఉన్నప్పుడు బాధ్యతాయుత భావాన్ని పెంపొందించడంలో సహాయపడింది.

## కోటక్ మహీంద్రా బ్యాంక్ సిటిఓగా భవ్నిష్ లాథియా



ముంబై -కోటక్ మహీంద్రా బ్యాంక్ ఈరోజు బ్యాంక్కి కొత్త చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా భావిష్ లాథియా నియామకాన్ని ప్రకటించింది. నియామకాన్ని ప్రకటిస్తూ కోటక్ మహీంద్రా బ్యాంక్ ఎండి & సిఈఓ అశోక్ వాస్వానీ మాట్లాడుతూ, "గత మూడు సంవత్సరాలుగా మా సాంకేతిక కార్యక్రమాలను నడపడంలో భవ్నిష్ కీలక పాత్ర పోషిస్తున్నారు, మా టెక్నాలజీ ఎజెండాను నడపడానికి ప్రపంచ స్థాయి ఇంజనీర్ల బృందాన్ని రూపొందించారు. మరియు భవ్నిష్ నాయకత్వంతో, మేము మా ప్రతిష్టాత్మక ఎజెండాను సాధిస్తామన్నారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ సిటిఓ, భవ్నిష్ లాథియా మాట్లాడుతూ, "కొటక్ మహీంద్రా బ్యాంక్‌లో ఈ కొత్త పాత్రను పోషించడం నాకు గౌరవంగా ఉంది. సాంకేతికత మా వ్యూహంలో కీలకమైన డ్రైవర్గా ఉంది మరియు ఈ రంగంలో మా ప్రయత్నాలకు నాయకత్వం వహించడానికి నేను సంతోషిస్తున్నాను. మా ప్రతిభావంతులైన బృందంతో కలిసి, మా కస్టమర్లకు అందించడానికి అసాధా రణమైన విలువలను అందజేసేందుకు మేము కొనసాగుతామన్నారు.నాయకత్వ బృందాన్ని బలోపేతం చేయడానికి మరియు ఆవిష్కరణల ద్వారా వృద్ధిని నడపడానికి కోటక్ వ్యూహాత్మక ప్రయత్నాలలో భవ్నిష్ నియామకం భాగం. బ్యాంకింగ్ రంగంలో సాంకేతిక పురోగతిలో కోటక్ అగ్రగామిగా ఉండేలా చేయడంలో అతని నాయకత్వం కీలకం.

## ఎల్ అండ్ టి వేగవంత వృద్ధి కోసం సుబ్రమణియన్ శర్మ



లార్సెన్ & టూబ్రో డైరెక్టర్ల బోర్డు 2వ ఏప్రిల్ 2025 నుండి సుబ్రమణియన్ శర్మను హెూల్ టైమ్ డైరెక్టర్ & ప్రెసిడెంట్, ఎనర్జీ నుండి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్& కంపెనీ ప్రెసిడెంట్‌గా ఎలివేషన్ చేసినట్లు ప్రకటించడం సంతోషంగా ఉంది. రాబోయే ఏజిఎం ఆమోదానికి లోబడి రాబోయే ఏజిఎం ఆమోదానికి లోబడి అతని పదవీకాలాన్ని ఫిబ్రవరి 3, 2028 వరకు పొడిగించాలని బోర్డు నిర్ణయించింది. ఎల్&టి స్థితిస్థాపక వ్యాపార నమూనా, వ్యూహాత్మక వైవిధ్యం మరియు ఆవిష్కరణల పట్ల నిబద్ధత స్థిరమైన లాభదాయక వృద్ధికి స్థానం కల్పిస్తుంది. ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ, ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ మరియు సర్వీసెస్‌లో అవకాశాలను ఉపయోగించుకోవడం ద్వారా, ఎల్ & టి వాటాదారుల కోసం విలువ సృష్టిని కొనసాగించింది. బలమైన నాయకత్వ బృందం మరియు విభిన్నమైన పోర్ట్ ఫోలియో మద్దతుతో, కంపెనీ అధిక-పనితీరుగల బృందాలను నిర్మించడానికి మరియు అభివృద్ధిచెందుతున్న మార్కెట్ డైనమిక్లను నావిగేట్ చేయడానికి బాగా అమర్చబడింది. ఈ సందర్భంగా ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్, ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, "మా హైడ్రోకార్బన్ మరియు ఎనర్జీ వ్యాపారాలను మార్చడంలో, ఆవిష్కరణ, కార్యాచరణ నైపుణ్యం మరియు ప్రపంచ పోటీతత్వాన్ని నడిపించడంలో శర్మ కీలక పాత్ర పోషించారు. అతని ఔన్నత్యం చాలా అర్హమైనది, మరియు అతని నాయకత్వం ఎల్ అండ్ టి వృద్ధి పథాన్ని మరింత బలోపేతం చేస్తుందని నేను విశ్వసిస్తున్నాను."అన్నారు. ఎల్ అండ్ టి బలమైన వృద్ధి మరియు విస్తరణను చూస్తున్న సమయంలో ఈ కొత్త పాత్రను పోషించడం నాకు గౌరవంగా ఉంది. ఎల్ అండ్ టి సిఎం డి బోర్డు సభ్యులకు వారి నిరంతర విశ్వాసానికి ధన్యవాదాలు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక దృష్టికి మరియు వాటాదారుల కోసం స్థిరమైన విలువను సృష్టించేందుకు నేను ఎదురుచూస్తున్నాను" అని శర్మ చెప్పారు.

## మైనారిటీలను చెడుగా చూపాలని బీజేపీ వ్యూహం

### వక్ఫ్ బిల్లుపై కాంగ్రెస్ నేత

- వక్ఫ్ బిల్లుతో వారి రాజ్యాంగంపై దాడి
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ కీలక వ్యాఖ్యలు

బీజేపీ ప్రభుత్వం తీసుకురాబోతున్న "వక్ఫ్ బిల్లు"పై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తుందని, మైనారిటీలను చెడుగా చూపిస్తుందని బీజేపీపై విమర్శలు చేశారు. ముస్లింలు వారి మతపరమైన సంప్రదాయాలను నిర్వహించే హక్కుని కోల్పోవడంతో పాటు వక్ఫ్ పరిపాలనను బలహీన పరచడం వంటి లోపాలు బిల్లులో ఉన్నాయని ఆరోపించారు. తప్పుడు ప్రచారం చేసి, మైనారిటీలను చెడుగా చూపించడమే బీజేపీ వ్యూహమని అన్నారు. వక్ఫ్ బిల్లు రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. "వక్ఫ్ సవరణ బిల్లు-2024 అనేది బీజేపీ వ్యూహంలో భాగం. మన ప్రత్యేకమైన బహుళ మత సమాజంలో శతాబ్దాల నాటి సామాజిక సామరస్య బంధాలను దెబ్బతీసేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తోంది. తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తోంది. పక్షపాతాలను సృష్టిస్తోంది. తద్వారా వారిని చెడుగా చూపించడం, మతంతో సంబంధం లేకుండా పౌరుల సమాన హక్కులను, రక్షణ హామీలను ఇచ్చే రాజ్యాంగాన్ని నీరుగార్చడం" అని జైరాం రమేష్ అన్నారు. ఎన్నికల్లో లాభాల కోసం మన సమాజాన్ని, మైనారిటీ వర్గాల సంప్రదా యాలను, సంస్థల్ని కించపరిచడం బీజేపీ వ్యూహమని అన్నారు. "వక్ఫ్‌లను నిర్వహించడానికి మునుపటి చట్టాల ద్వారా సృష్టించబడిన అన్ని సంస్థల (జాతీయమండలి,రాష్ట్రబోర్డులు,ట్రిబ్యునళ్లు)అధికారాలు కోల్పోయేలా,ఉద్దేశపూర్వకంగా సమాజం తన స్వంత మత సంప్రదాయాలు, వ్యవహారాలను నిర్వహించుకునే హక్కును కోల్పోయేలా చురుకుగా ప్రయత్నిస్తున్నాయి" అని జైరాం రమేష్ అన్నారు. వక్ఫ్ భూముల్ని ఆక్రమించిన వారిని రక్షించడానికి ఇప్పుడు చట్టంలో రక్షణలు ప్రవేశపెడుతున్నారని ఆరోపించారు. "వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన వివాదాలకు సంబంధించిన విషయాలపై కలెక్టర్, ఇతర నియమించబడిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు వాటి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన విస్తృత అధికారాలు ఇవ్వబడ్డాయి. తుది నిర్ణయం తీసుకునే వరకు ఎవరి ఫిర్యాదుపైనా లేదా వక్ఫ్ ఆస్తి ప్రభుత్వ ఆస్తి అనే కేవలం ఆరోపణపైనా రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు ఇప్పుడు ఏదైనా వక్ఫ్ గుర్తింపును రద్దు చేసే అధికారాలను కలిగి ఉంటారు" అని ఆరోపించారు.



# హౌతీలపై ఆమెరికా భారీ దాడులు

### మరో యుద్ధం వచ్చినట్లేనా.?

అమెరికా, దాని మిత్ర దేశాలకు చెందిన నౌకలపై దాడులు చేస్తున్న హౌతీ తిరుగుబాటు దారులపై కొన్ని రోజులుగా దాడులు చేస్తున్న అమెరికా తాజాగా.. యెమెన్లోని హెుదైదా నగరంలోని విమానాశ్రయంపై దాడులు చేసింది. యెమెన్ ఉత్తర ప్రావిన్స్ సాదాలోని సహార్, కితాఫ్ ప్రాంతలపై అమెకన్ దళాలు బాంబు దాడులు నిర్వహించాయి. సెంట్రల్ ప్రావిన్స్ మారిబ్పై.. ఐదు సార్లు వైమానికి దాడులు చేశాయి. ఓ వైపు వైమానిక దాడుల సమాచారం తెలుస్తుండగానే.. యూఎస్ యుద్ధ విమానాలు ఎల్ హెుదైదా ఎయిర్పోర్టుపై దాడులకు దిగాయి. ఈ దాడిలో హౌతీ నావికా దళాల కమాండర్ మన్సూర్ అల్-సాది గాయపడినట్లుగా సమాచారం అందింది. అలాగే.. ఆల్-కథిబ్ ప్రాంతంలోని నావికా స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాంతంలోని ఉద్రిక్తతల నేపథ్యంలో హౌతీ తిరుగుబాటుదారుల నుంచి ఎదురయ్యే ప్రతిఘటనను తట్టుకునేందుకు పశ్చిమాసియాకు రెండవ విమాన వాహక నౌకను అమెరికా పంపుతోంది. అదనంగా, ప్రస్తుతం ఎర్ర సముద్రంలో పనిచేస్తున్న USS హ్యారీ ఎస్ ట్రూమాన్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్ను మరో నెల రోజుల పాటు అక్కడే మోహరించాల్సిందిగా.. అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేత్ ఆదేశించారు. రాబోయే వారాల్లో USS కార్ల్ విన్సన్, దానితో పాటు వచ్చే డిస్ట్రాయర్లు ఎస్కార్టుగా ఈ ప్రాంతంలో రక్షణ బాధ్యతలు నిర్వహిస్తాయని అమెరికా అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం.. విమాన వాహక నౌక కార్ల్ విన్సన్ జపాన్, దక్షిణ కొరియన్లతో కలిసి తూర్పు చైనా సముద్రంలో యుద్ధ విన్యాసాలు నిర్వహిస్తోంది. ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడులను ముగించే వరకు హౌతీ తిరుగుబాటు దారులపై దాడులు కొనసాగుతాయని ట్రంప్ యంత్రాంగం స్పషం చేసింది. మార్చి 15న, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యెమెన్లోని హౌతీ ఉగ్రవాదులపై నిర్ణయాత్మకమైన, శక్తివంతమైన సైనిక చర్య ప్రారంభించాలని అమెరికా సైన్యాన్ని ఆదేశించారు. మాజీ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ వారిపై ఉదాసీనంగా ఉన్నందునే హౌతీలు అమెరికాపై దాడి చేస్తూనే ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. హౌతీలను పూర్తిగా నిర్మూలించాలిస్తామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. వారు చేసేది న్యాయమైన పోరాటం కాదని, వారి లక్ష్యం ఎప్పటికీ నెరవేరదని ట్రంప్ తెలిపారు. ఈ నేపథ్యంల్లో.. హౌతీ కీలక నాయకులు, క్షిపణి నిల్వ సౌకర్యాలను లక్ష్యంగా చేసుకుని..యెమెన్లోని 30 కి పైగా లక్ష్యాలపై అమెరికా యుద్ధ విమానాలు, నౌకలు భారీ ఎత్తున దాడులు



నిర్వహించాయి. బుధవారం నాడు పశ్చిమ ప్రావిన్స్ అల్-జాఫ్ను, గురువారం తెల్లవారుజామున హెుదిదా, సాదాలో అమెరికా దళాలు దాడులు నిర్వహించాయి. యెమెన్లో ఇరాన్ మద్దతుగల హౌతీలపై తమ దళాలు 24/7 నిఘా కొనసాగిస్తాయని యుఎస్ సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. కాగా.. 2023 నుంచి హౌతీ ఉగ్రవాదులు USS యుద్ధనౌకలపై 170 సార్లు, వాణిజ్య నౌకలపై 145 సార్లు క్షిపణులు, వన్-వే అటాక్ డ్రోన్లను ప్రయోగించారు. యెమెన్లో హౌతీ తిరుగుబాటుదారులకు వ్యతిరేకంగా పెంటగాన్ సైనిక చర్యపై జాయింట్ స్టాఫ్ ఆపరేషన్స్ డైరెక్టర్ ఎయిర్ ఫోర్స్ లెఫ్టినెంట్ జనరల్ అలెక్సస్ గ్రిన్కెవిచ్ స్పందించారు. యెమెన్‌లోని 30కిపైగా లక్ష్యాలపై దాడులు నిర్వహించగా.. అలాగే.. ఉగ్రవాద శిక్షణా ప్రదేశాలు, మానవరహిత వైమానిక వాహన మౌలిక సదుపాయాలు, ఆయుధాల తయారీ సామర్థ్యాలు, ఆయుధాల నిల్వ సౌకర్యాలపై దాడులు చేస్తున్నట్లు గ్రిన్కెవిచ్ తెలిపారు.

## నేటి నుంచి పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాళ్లు

### ఇప్పటికే 2 కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి



ఢిల్లీ: పార్లమెంట్ ప్రాంగణంలో 2 కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు ఆయన అవకాశం కల్పించారు. సంగం 1,2 కోర్టు యార్డ్ వద్ద స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ అనుమతించారు. ఆయన ఆదేశాలతో రెండు స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని లోక్‌సభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంపై గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఇప్పటికే ఢిల్లీ వెళ్లారు. నేటి సాయంత్రం ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దేశ రాజధానికి వెళ్లనున్నారు. సోమవారం నుంచి మార్చి 28 వరకు వీటి ఏర్పాటుకు అవకాశం కల్పించారు.

## భారత అంతర్జాతీయ సరిహద్దులపై ఏఐ ఆధారిత నిఘా



ఢిల్లీ: అంతర్జాతీయ సరిహద్దుల వద్ద భద్రతను నిర్వహించడానికి అస్సాంలోని గువాహటి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు అధునాతన రోబోలను అభివృద్ధి చేశారని అధికారులు వెల్లడించారు. అత్యంత సవాళ్లతో కూడిన అంతర్జాతీయ సరిహద్దులను నిరంతరం పర్యవేక్షించడానికి ఈ ఏఐ ఆధారిత నిఘాతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఐఐటీ గువాహటిలోని డీఏ స్పాటియో రోబోటిక్ లాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్ అభివృద్ధి చేసిన ఈ రోబోలు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి గుర్తింపు పొందినట్లు తెలుస్తోంది. భారత సైన్యం ఇప్పటికే ఈ నిఘా వ్యవస్థ కోసం ఫీల్డ్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.
డీఎస్ఆర్ఎల్ సీఈఓ అర్నబ్ కుమార్ బర్మాన్ మాట్లాడుతూ.. మనుషుల గస్తీపై ఆధారపడే సంప్రదాయ భద్రతా చర్యలకు భిన్నంగా ఈ రోబోలు స్వయంప్రతిపత్తి వ్యవస్థను కలిగి ఉంటాయన్నారు. ఇవి అన్ని వాతావరణ పరిస్థితుల్లో సమర్థవంతంగా పని చేస్తాయని తెలిపారు. "నావిగేషన్, AI-ఆధారిత నిఘాతో కూడిన ఈ వ్యవస్థ సరిహద్దు రక్షణ, కీలకమైన మౌలిక సదుపాయాల నిఘా, వ్యూహాత్మక రక్షణ విషయాల్లో ఓ విప్లవాత్మక మార్పుకానుంది. జాతీయ, అంతర్జాతీయ భద్రత విషయంలో ఎదురవుతున్న సవాళ్లను తట్టుకోవడానికి ఏఐ ఆధారిత అత్యాధునిక నిఘా పరికరాలను అభివృద్ధి చేయాలనేదే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.
దుండగులు అంతర్జాతీయ సరిహద్దుల్లో డ్రోన్‌లను పంపడం, చొరబాట్లకు ప్రయత్నించడం వంటివి చేస్తే ఈ రోబోల సెన్సర్లు వెంటనే గుర్తించి అలర్ట్ చేస్తాయని అన్నారు. ఈ విధంగా రక్షణ జాతీయ భద్రతను బలోపేతం చేసే మరిన్ని ఆవిష్కరణలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.

## లద్దాఖ్‌లో చైనా కౌంటీలు.. సరిహద్దు వివాదంలో కొత్త మలుపు

- ఇటీవలే లద్దాఖ్‌లో ఇరు దేశాలు సైన్యాన్ని ఉప సంహరణలు
- ఉద్రిక్తతలు తొలగిపోతున్న పసమయంలో కొత్త కుట్రలు
- తాజా పరిస్థితులపై భారత్ ఆగ్రహం!



న్యూఢిల్లీ : భారత్-చైనా సరిహద్దు వివాదం పరిష్కారానికి చర్చలు జరుగుతున్న వేళ, చైనా మరోసారి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది. లద్దాఖ్ భూభాగంలోని కొంత ప్రాంతంలో రెండు కొత్త కౌంటీలుహెఆన్, హెకాంగ్‌ఏర్పాటు చేస్తున్నట్లు 2024 డిసెంబర్ 27న చైనా ప్రకటించింది. ఈ కౌంటీలు జిన్ జియాంగ్‌లోని హెుటన్ ప్రిఫెక్చర్‌లో ఉన్నప్పటికీ, వీటిలో కొంత భాగం భారత్ లద్దాఖ్‌లోని అక్సాయ్ చిన్లోకి చొచ్చుకొస్తుందని కేంద్రం ఆరోపిస్తోంది.
దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, ఈ దురాక్రమణను ఎన్నటికీ సహించబోమని స్పష్టం చేసింది.

**పార్లమెంట్‌లో ప్రకటన..**

విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో ఇలా వెల్లడించారు: "చైనా కౌంటీల ఏర్పాటు మా దృష్టికి వచ్చింది. ఈ కౌంటీల్లో కొన్ని భాగాలు లద్దాఖ్ పరిధిలోని భారత భూభాగంలోకి వస్తాయి. ఈ అక్రమ ఆక్రమణను మేం ఎప్పుడూ అంగీకరించలేదు. భారత సార్వభౌమత్వంపై మా స్థిరమైన వైఖరిని ఈ చర్యలు మార్చలేవు, చైనా బలవంతపు ఆక్రమణకు చట్టబద్ధతనూ ఇవ్వలేవు."
ఈ విషయంలో భారత్ దౌత్య మార్గాల ద్వారా నిరసన తెలిపినట్లు ఆయన తెలిపారు. చైనా ఈ కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాజెక్టులను కూడా చేపడుతోందని, దీనిపై తమకు సమాచారం ఉందని విదేశాంగ శాఖ వెల్లడించింది. అక్సాయ్ చిన్ను 1962 నుంచి చైనా నియంత్రిస్తున్నప్పటికీ, భారత్ దానిని తన భూభాగంగా భావిస్తుంది. ఈ కొత్త చర్యలు సరిహద్దు ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.

**భారత్ కూడా..**

చైనా చర్యలకు ప్రతిస్పందనగా, భారత్ సరిహద్దు మౌలిక సదుపాయాలపై దష్టి సారించింది. "గత దశాబ్దంలో సరిహద్దు అవసరాల కోసం బడ్జెట్ ను పెంచాం. సరిహద్దు రహదారుల సంస్థకు మూడు రెట్లు అధిక నిధులు, సొరంగాలు, వంతెనల నిర్మాణం చేపట్టాం," అని కీర్తివర్ధన్ సింగ్ వివరించారు. 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత ఉద్విగ్నంగా ఉన్న సంబంధాల నేపథ్యంలో, చైనా ఈ చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి.

## అమెరికాలో రెండు గ్రూప్‌ల మధ్య కాల్పులు

### న్యూమెక్సికోలో ఘటన - ముగ్గురు మృతి

వాషింగ్టన్:అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. న్యూ మెక్సికోలోని లాస్ క్రూసెజ్‌లో శక్రవారం రాత్రి రెండు గ్రూప్‌ల మధ్య



కాల్పులు చోటుచేసుకు న్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, 15 మంది గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం ఈ ఘటన రాత్రి 10 గంటలకు జరిగింది. మృతుల్లో ఇద్దరు టీనేజర్లు ఉన్నారు. గాయపడ్డ వారిలో అంతా 16 నుంచి 36 ఏళ్ల వయసు మధ్యలోనే ఉంటారని పోలీసులు తెలిపారు. గాయపడిని వారిని ఆసుపత్రు లకు తరలించారు. అనుమతి లేని ఓ కారు ప్రదర్శన సందర్భంగా రెండు గ్రూప్‌ల మధ్య ఈ కాల్పులు జరిగినట్లు లాస్ క్రూస్ పోలీస్ చీఫ్ జెరెమీ స్టోరీ పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## వాణిజ్య ఒప్పందాలు ఓ వాస్తవం.. భారత్ ప్రయోజనాలే ముందు: జైశంకర్

వాణిజ్య ఒప్పందాలకు ప్రస్తుత కాలంలో అత్యంత ప్రాధాన్యం ఉందని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలు అత్యంత కీలకమైనవి. ప్రస్తుత కాలంలో వీటి ప్రాధాన్యం బాగా పెరిగిపోయింది. ఈ వాస్తవాన్ని భారత్ గుర్తించాలి. ప్రస్తుతం మనం మూడు అత్యంత కీలక వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నాం. ఐరోపా సమాఖ్య, యూకేతో ఎఫ్‌టీఏ, అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాం. ఈ వారమే న్యూజిలాండ్‌తో కూడా వాణిజ్య ఒప్పందంపై చర్చలను ప్రారంభించాము. మరికొన్ని కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అలాంటి ప్రయత్నాలను మనం అభినందించాలని జైశంకర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో వాటి నుంచి వచ్చే లాభాలను జాగ్రత్తగా బేరీజు వేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. చర్యలు తీసుకోవడం.. తీసుకోకపోవడంలో ప్రయోజనాలను లెక్కలేసుకోవాలన్నారు. సున్నితమైన టెక్నాలజీ విషయంలో అటువంటి ఒప్పందాలతో ఇరు పక్షాలకు ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని చెప్పారు.
భారత్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం అనే విధానానికి ఇక నుంచి



అనుసరిస్తామని జైశంకర్ వెల్లడించారు. గతంలో చాలా వరకు ఆసియాన్ దేశాలతోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకొన్నట్లు వెల్లడించారు. ఈ దేశాలతో వాణిజ్యం పోటాపోటీగా జరిగిందని.. కానీ, గల్ఫ్, పశ్చిమ దేశాలతో చేసుకొన్న ఒప్పందాల్లో మాత్రం మిగులు సాధించినట్లు వెల్లడించారు. ప్రతీకార సుంకాల అమలుకు డెడ్‌లైన్ దగ్గరపడేకొద్దీ భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందంపై చర్చలను వేగవంతం చేస్తోంది.

## రాష్ట్రానికి కాక.. పార్టీకే అన్నామలై విధేయత: డీకే శివకుమార్



తమిళనాడు: నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడు సీఎం ఎంకే. స్టాలిన్ అధ్యక్షతన జరిగిన జాయింట్ యాక్షన్‌కమిటీ సమావేశంపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. వీటిపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. అన్నామలై రాష్ట్రానికి కాకుండా పార్టీకి విధేయతగా ఉన్నారని విమర్శించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జేఏసీ సమావేశం సమయంలో పార్టీ నేతలతో కలిసి అన్నామలై నిరసన చేశారు. ఆ సమయంలో కేరళ, కర్ణాటక రాష్ట్రాలను ఉద్దేశిస్తూ ఆరోపణలు చేశారు. వీటిపై తాజాగా శివకుమార్ స్పందించారు. 'అన్నామలైకి రాష్ట్ర విషయాల కంటే.. ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్‌షాలు దేశానికి ఏం చెబుతున్నారనేదే ముఖ్యం. ఆయనకు ఏదీ తెలియదు. అన్నామలై రాష్ట్రానికి కాకుండా పార్టీకి విధేయత చూపుతున్నారు' అని ఆయన విమర్శించారు. ఇక జేఏసీ సమావేశంలో పార్లమెంటు స్థానాలు తగ్గించడం ద్వారా రాష్ట్ర ప్రాతినిధ్యాన్ని కుదించేందుకు అనుమతిస్తే.. మాతృదేశంలోనే రాజకీయ అధికారంలేని పౌరులుగా మారిపోతామని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ పోరాటం పునర్విభజనకు వ్యతిరేకం కాదని, న్యాయంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాలని కోరుకుంటున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా 'న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన కోసం ఉమ్మడి కార్యాచరణ కమిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

## నోట్ల కట్టల ఆరోపణలు నిరాధారం.. జస్టిస్ యశ్వంత్ వర్మ



న్యూఢిల్లీ: అగ్నిప్రమాదం సందర్భంగా తన ఇంట్లో నోట్ల కట్టలు దొరికాయన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు ఆయన సుదీర్ఘ లేఖ రాశారు. తనకు, తన కుటుంబానికి ఆ నగదుతో ఎలాంటి సంబంధం లేదని, తమపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అర్ధరహితమని తెలిపారు.
"స్టోర్ రూంలో నేను కానీ, నా కుటుంబ సభ్యులు కానీ ఎలాంటి నగదు ఉంచలేదు. మాకు చెందిన నగదు దొరికిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదు" అని యశ్వంత్ వర్మ తెలిపారు. కాలిన నోట్ల కట్టలు కనిపించాయంటూ చెబుతున్న విజువల్స్ తనపై బురదజల్లి, తన ప్రతిష్టను భంగపరచేందుకు జరిగిన కుట్రగా కనిపిస్తోందన్నారు. వీడియోలోని కంటెంట్ చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు.
ప్రమాద స్థలిలో కనిపించినట్టు చెబుతున్న కాలిన నోట్ల కట్టలను తాను ఎప్పుడూ చుడలేదని అన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఏ అప్లికేషన్స్, కార్డుల ద్వారానే జరిగాయన్నారు. కాలిన నోట్లుగా చెబుతున్న కరెన్సీని తాము ఎప్పుడూ చూడలేదని జస్టిస్ వర్మ వివరణ ఇచ్చారు. అగ్నిప్రమాదం జరిగిందని చెబుతున్న స్టోర్‌రూమ్‌లో పాడైపోయిన ఫర్నిచర్లు, బాటిల్లు, వాడిన కార్పెట్లు వంటివి మాత్రమే ఉంచేవాళ్లమని, మెయిన్ రెసిడెన్స్‌కు ఎలాంటి అనుసంధానం లేదని, కచ్చితంగా అది తన ఇంట్లో రూమ్ కాదని ఆయన తెలిపారు.
మంటలను ఆర్పే సమయంలో తన కుటుంబ సభ్యులు, సిబ్బందిని భద్రతా కారణాలతో దూరంగా ఉండమని చెప్పారని, మంటలు చల్లార్చిన తర్వాత కూడా తమ సిబ్బంది, కుటుంబ సభ్యులకు అక్కడ ఎలాంటి కరెన్సీ కనిపించలేదని వర్మ తెలిపారు. స్టాఫ్ కార్వర్ట్స్ సమీపంలో కానీ, ఔట్ హౌస్ సమీపంలో కానీ బహిరంగంగా నగదు నిల్వ చేయాలనే ఆలోచన నమ్మశక్యం కాదని అన్నారు. కాలిన కరెన్సీ బస్తాలను తమకు చూపించడం కానీ, ఇవ్వడం కానీ జరగలేదన్నారు. కరెన్సీకి సంబంధించిన ఆధారాలు కూడా లేవన్నారు. ఒక న్యాయమూర్తి జీవితంలో వ్యక్తిత్వం, ప్రతిష్ట చాలా ముఖ్యమని, తన ప్రతిష్టకు భంగం కలిగించేలా ఆరోపణలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
కాగా, జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంపై విచారణ జరిపాలని సీజేఐ సంజీవ్ ఖన్నా నిర్ణయించారు. ఇందుకోసం మూడు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులతో త్రిసభ్య సంఘాన్ని ఏర్పాటు చేశారు.
ప్రస్తుతం కేసుల విచారణ పరంగా జస్టిస్ యశ్వంత్ వర్మకు ఎలాంటి బాధ్యతలు అప్పగించవద్దని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సీజేఐ ఆదేశించారు.

## ప్రజలు నమ్మకాన్ని కోల్పోయిన ఈసీ

### అదొక విఫల సంస్థ అంటూ ...
### ఎలక్షన్ కమిషన్పై కపిల్ సిబాల్ హార్డ్ కామెంట్స్



న్యూఢిల్లీ : ఎన్నికల సంఘాన్ని ఓ పనికిరాని, విఫలమైన సంస్థగా రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ అభివర్ణించారు. ఈసీ తన రాజ్యాంగపరమైన బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదని దుయ్యబట్టారు. అందువల్లే ఎక్కువ మంది ప్రజల నమ్మకాన్ని ఎన్నికల సంఘం కోల్పోయిందని అన్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కపిల్ ఎన్నికల సంఘంపై నమ్మకాన్ని ఎంత త్వరగా పునరుద్ధరించగలిగితే, అంత త్వరగా ప్రజాస్వామ్యాన్ని కాపాడే అవకాశం ఉందన్నారు.
ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్, తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలతో పాటు ఎన్నికల ప్రక్రియ కలుషితమైందని, అలాగే మరికొన్ని తీవ్రమైన సమస్యలు ఉన్నాయని ప్రతిపక్షాలకు సూచించారు.

## ఇవాంకా.. మజాకా..

### బరిలో దిగితే ప్రత్యర్థి చిత్తే!



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంక ట్రంప్. అందమైన ఇంవాంక మార్షల్ ఆర్ట్స్ నిపుణురాలు. అందంతో ఆకట్టుకునే ఇవాంకలో ఈకోణం ఉందని చాలా మందికి తెలియదు. తాజాగా ఆమె మార్షల్ ఆర్ట్స్‌లో సంత్తా చాటింది. ప్రత్యర్థిని మట్టికరిపించి అభిమానుల మనసు గెలుచుకుంది. బ్రెజిలియన్ జియు-జిట్సు ) అనే మార్షల్ ఆర్ట్లో తన నైపుణ్యంతో అందరి దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు ఆమె శిక్షణలో ప్రత్యర్థిని సమర్థవంతంగా ఓడించిన దృశ్యాలను చూపించాయి. ఈ క్రీడలో ఆమె సాధించిన బ్లూ బెల్ట్ హెూదా ఆమె నిబద్ధతకు నిదర్శనం.
**శిక్షణ ప్రారంభం..:** మయామి లోని వాలెంటే బ్రదర్స్ స్టూడియోలో ఇవాంక ఈ శిక్షణను ప్రారంభించింది. ఆమె కుమార్తె అరబెల్లా స్వీయ రక్షణ నేర్చుకోవాలనే ఉద్దేశంతో మొదలైన ఈ ప్రయాణంలో, ఆమె భర్త జారెడ్ కుష్నర్, ఇద్దరు కుమారులు కూడా చేరారు. జియు-జిట్సు ఆమె కుటుంబానికి ఒక బంధన శక్తిగా మారింది. 2025 మార్చి 22న జరిగిన శిక్షణ సెషన్ లో ఆమె తన శిక్షకుడిని మట్టిలో పడగొట్టడం, కత్తి దాడిని ఎదుర్కోవడం వంటి రక్షణాత్మక టెక్నిక్లను ప్రదర్శించింది.
**సోషల్ మీడియాలో వైరల్..:** వాలెంటే బ్రదర్స్ ఈ వీడియోను షేర్ చేస్తూ, 'జియు-జిట్సు కేవలం ఒక మార్షల్ ఆర్ట్ కాదు. ఇది శారీరక ఆత్మవిశ్వాసం, మానసిక స్పష్టత, భావోద్వేగ సమతుల్యతను అందిస్తుంది' అని వ్యాఖ్యానించారు. ఇవాంక ఈ క్రీడను 'మూవింగ్ మెడిటేషన్'గా అభివర్ణించింది, ఇది శారీరక కదలికలతో పాటు తాత్విక లోతును కలిగి ఉందని చెప్పింది. ఈ శిక్షణలో ఆమె ప్రత్యర్థిని ఓడించడం అక్షరార్థ పోటీ కంటే, రక్షణాత్మక నైపుణ్యాల ప్రదర్శనగా భావించాలి. ఇవాంక జియు-జిట్సులో చూపిన పట్టుదల ఆమె రాజకీయాల నుంచి దూరంగా ఉంటూ, వ్యక్తిగత జీవితంలో కొత్త ఆసక్తులను అన్వేషిస్తున్న సమయంలో వచ్చింది. ఈ వీడియోలు ఆమె శారీరక దృఢత్వాన్ని, మానసిక దృఢత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఆమె నైపుణ్యం అభిమానులను ఆకట్టుకుంది, జియు-జిట్సు యొక్క ఆకర్షణను మరింత పెంచింది.

## మావోయిస్టుల ఏరివేత వేళ.. పెరిగిన మందుపాతరల ముప్పు!

యాంటీ నక్సల్స్ ఆపరేషన్ల వేళ భద్రతాబలగాలకు మందుపాతర(ఐఈడీ)లు సవాల్‌గా మారుతున్నాయి. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతాబలగాలు దూకుడు ప్రదర్శిస్తున్నాయి. వచ్చే ఏడాది మార్చికల్లా నక్సల్స్ రహిత దేశంగా మార్చుతామన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో తమ ఆపరేషన్‌లను తీవ్రతరం చేశాయి. గత మూడు నెలల వ్యవధిలోనే దాదాపు 120 మంది మావోయిస్టులు మృతి చెందారు. అయితే, యాంటీ నక్సల్స్ ఆపరేషన్ల వేళ రక్షణ దళాలకు మందుపాతర(ఐఈడీ)లు సవాల్‌గా మారుతున్నాయి. ఇటీవల కాలంలో ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్‌లలో ఐఈడీ పేలుళ్లు, స్వాధీనం ఘటనలు పెరిగాయి. మరోవైపు సిగ్నల్స్ ద్వారా దూరం నుంచి పేల్చగల ఆర్‌సీఐఈడీ (రిమోట్ కంట్రోల్డ్ ఐఈడీ)లూ లభ్యమవుతుండటం కలవరం రేపుతోంది.
అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది ఛత్తీస్‌గఢ్‌లో మందుపాతరలకు సంబంధించి 78 పేలుళ్లు, స్వాధీనం ఘటనలు నమోదయ్యాయి. ఈ ఏడాదిలో మార్చి మధ్య నాటికే ఈ సంఖ్య 100 దాటింది. 2020-22లో సెక్యూరిటీ క్యాంపులకు 3-7 కిలోమీటర్ల పరిధిలో ఐఈడీలు లభ్యమయ్యేవని, 2023-24 మధ్యకాలంలో అవి మూడు కిలోమీటర్లలోపే వెలుగుచూస్తున్నట్లు ఓ నివేదికలో వెల్లడైంది. 2020-21తో పోలిస్తే 2022-24లో ఈ తరహా ఘటనలు 25 శాతం పెరిగాయని తేలింది. గత ఏడాది కాలంలో ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్‌లలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 70కుపైగా కొత్త ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్‌వోబీ)లు ఏర్పాటయ్యాయి. వీటి సంఖ్య పెరిగిన కొద్దీ ఐఈడీ ఘటనలూ పెరుగుతున్నట్లు ఓ అధికారి వెల్లడించారు.

**ఆర్‌సీఐఈడీల ముప్పు..!**

ఇటీవల కాలంలో 'ఆర్‌సీఐఈడీ'ల ముప్పు ఆందోళనకరంగా మారింది. గతవారం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో సీఆర్పీఎఫ్ క్యాంప్ సమీపంలో 5 కిలోల పేలుడు పదార్థం వెలుగుచూడటం కలకలం రేపింది. బాంబు వద్ద రెండు ఖాళీ గాజు సీసాలతోపాటు దూరం నుంచి పేల్చేందుకు వీలుగా సమీపంలోని ఓ చెట్టు కింద వైర్‌తో అనుసంధానమై ఉన్న చిన్న యాంటెన్నా కూడా లభ్యమైంది. ఈ ఏడాది జనవరిలో బీజాపూర్ జిల్లాలోనే ఓ వంతెన కింద తొలిసారి ఈ తరహా ఐఈడీని సీఆర్పీఎఫ్ స్వాధీనం చేసుకుంది. ఆర్‌సీఐఈడీల వాడకం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. సాధారణ మందుపాతరలతో పోలిస్తే.. దూరం నుంచి వీటిని పేల్చే వీలుండటంతో మరింత ప్రమాదకరమని హెచ్చరించారు.

**రక్షణ దళాలకు "హై అలర్ట్"**

మావోయిస్టుల టీసీవోసీ (టాక్టికల్ కౌంటర్ అఫెన్సివ్ క్యాంపెయిన్) సమీపి



స్తున్న నేపథ్యంలో.. ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్‌లలో ఐఈడీ దాడుల విషయంలో రక్షణ దళాలకు "హై అలర్ట్" జారీ చేసినట్లు ఓ అధికారి తెలిపారు. వేసవిలో అడవి పరిస్థితులను అనుకూలంగా మలచుకుని భద్రతాదళాలపై దాడులు చేసేందుకు మావోయిస్టులు టీసీవోసీ చేపడతారు. "మావోయిస్టులను నిర్మూలించాలన్న టార్గెట్‌కు అనుగుణంగా బలగాలు పనిచేస్తున్నాయి. ముఖ్యంగా బస్తర్‌లోని మారుమూల ప్రాంతాలకూ చొచ్చుకెళ్తున్నాయి. కొత్త క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాయి. మరోవైపు.. ఆయుధాల కొరతతో మావోయిస్టులు ప్రత్యక్ష దాడులకు వెనుకంజ వేస్తున్నారు. బలగాలకు భారీ నష్టం చేకూర్చే లక్ష్యంతో మందుపాతరల మార్గాన్ని ఎంచుకుంటున్నారు" అని ఓ అధికారి తెలిపారు.



● జగన్ మళ్లీ సీఎం అవుతానని కలలు కంటున్నారన్న వీర్రాజు ● వైసీపీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామని వ్యాఖ్య ● కేసీఆర్ రాత్రిపూట నిద్రపోవడం లేదన్న వీర్రాజు

# జగన్, కేసీఆర్‌లపై సోము వీర్రాజు విమర్శలు

వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర విమర్శలు గుప్పించారు. మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని జగన్ కలలు కంటున్నారని... వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామని చెప్పారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళతానని జగన్ చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. 2014లో జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చినప్పటికీ అసెంబ్లీకి వెళ్లలేదని సోము వీర్రాజు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇస్తే సభకు వస్తానని అంటున్నారని... జగన్ ది రెండు నాల్కల ధోరణి అని విమర్శించారు. వైసీపీని ఖాళీ చేయించడమే కూటమి లక్ష్యమని చెప్పారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా వీర్రాజు విమర్శలు గుప్పించారు. కేసీఆర్ తన కుమార్తె కవిత, కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీశ్ రావు గురించి ఆలోచిస్తున్నారని... ఆయన రాత్రపూట నిద్రపోవడం లేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించారని విమర్శించారు.

# అమరావతి వేదికగా చంద్రబాబు తాజా నిర్ణయం

● ఉగాది నుంచి పీ-4 కార్యక్రమం ● 40 లక్షల కుటుంబాలకు అండగా నిలిచేలా కార్యక్రమ రూపకల్పన




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి పనులు తిరిగి ప్రారంభించే లా ఇప్పటికే కార్యాచరణ సిద్ధం అవుతోంది. అమరావతి పనుల రీ లాంచ్ కోసం ప్రధాని మోదీని ఆహ్వానించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సమయంలో చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పీ4 కార్యక్రమం పైన తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఉగాది రోజున ఈ కార్యక్రమం ప్రారంభించేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమం వెనుక చంద్రబాబు భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. భారీగా ఈ కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. పీ4 కార్యక్రమం ఆరంభం ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి అమరావతి వేదికగా నిలవనుంది. ఉగాది ముహూర్తంగా నిర్ణయించారు. ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా చంద్రబాబు ఈ విధానం అమలుకు శ్రీకారం చుట్టనున్నారు. ఉగాది నాడు వెలగపూడి సచివాలయం వెనుక భాగంలో భారీ సభ ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రం లోని ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది పేదలను ఆహ్వానిస్తున్నారు. దాదావు వెయ్యి మంది సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి పీ4 కార్యక్రమం రూపకల్పనలో చంద్రబాబు సుదీర్ఘ కసరత్తు చేసారు. విధి విధానాలు ఖరారు అయ్యాయి. అట్టడుగున ఉన్న పేదల సాధికారతకు ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని రూపొందిం చింది. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకోవడం తో పాటుగా వారికి అండగా ఉంటూ పేదరిక నిర్మూలన దిశగా అడుగులు వేయటమే ఈ కార్యక్రమ అసలు లక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల కుటుంబాలకు అండగా నిలిచేలా ఈ కార్యక్రమ రూపకల్పన చేస్తున్నారు.

ఇప్పటికే ఈ పీ4 పాలసీ పైన ప్రజల నుంచి ప్రభుత్వం సూచనలు – సలహాలు స్వీకరిస్తోంది. ప్రభుత్వం ఏర్పాట్లు ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా 11 ప్రశ్నలు ఇచ్చి వారి నుంచి సూచనలు స్వీకరిస్తోంది. పూర్తి చేసిన వారికి వారి పేర్లతో పావర్టీ – పీ4 పేరుతో ప్రశంసా పత్రం అందిస్తోంది. ఇక, ఈ కార్యక్రమం ప్రతిష్ఠాత్మకం గా నిర్వహించేలా ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఉగాది రోజున అమరావతి వేదికగా ప్రారంభించే ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలోని వారికి అవకాశం కల్పిస్తున్నారు.

# నార్నే రంగారావు జ్ఞాపకార్థం అన్న క్యాంటీన్ కు రూ.1 కోటి విరాళం



## హైదరాబాద్‌లో సీఎం చంద్రబాబు నాయుడుకు చెక్కును అందించిన రంగారావు కుటుంబ సభ్యులు

ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఫౌండర్, చైర్మన్ నార్నే రంగారావు గారి జ్ఞాపకార్థం... ఆయన సతీమణి డాక్టర్ శాంతారావు నార్నే అన్న క్యాంటీన్‌కు రూ.1,00,01,016 విరాళంగా అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్న క్యాంటీన్ తిరిగి ప్రారంభించిన సమయంలో శ్రీమతి నారా భువనేశ్వరి గారు రూ. 1 కోటి విరాళంగా ఇచ్చి తనకు స్ఫూర్తి నింపారని డాక్టర్ శాంతారావు గారు అన్నారు. అనారోగ్యం కారణంగా చనిపోవడానికి ఒకరోజు ముందు రూ. 1 కోటి విరాళం అందించే విషయాన్ని నార్నే రంగారావు గారు... డాక్టర్ శాంతారావు గారికి గుర్తుచేశారు. దీంతో ఆయన మరణానంతరం తన కుమార్తె, నార్నె ఎస్టేట్స్ డైరెక్టర్ అడుసుమిల్లి దీప, వైట్ ఫీల్డ్ బయో ఎండీ అడుసుమిల్లి నరేష్ కుమార్‌తో కలిసి వచ్చి శాంతారావు గారు ఈ విరాళాన్ని సీఈవో నార్నె గోకుల్ తోడ్పాటుతో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. పేదలకు రూ. 5 లకే అన్నం పెట్టాలనే ఆలోచనకు... ఇలాంటి వారి మంచి మనసు ఎంతో దోహదం చేస్తుంది. ఎంతో నిజాయితీగా, ఆదర్శంగా జీవితాన్ని గడిపిన నార్నే రంగారావు గారు కాలం చేయడానికి ఒక రోజు ముందు కూడా అన్న క్యాంటీన్ విరాళం గురించి భార్యకు గుర్తు చేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. రియల్ ఎస్టేట్ రంగంలో ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ.... అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన వారి కుటుంబ సభ్యులకు నా ధన్యవాదాలు, అభినందనలు తెలువుతున్నాను అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ లో పోస్ట్ చేశారు.

# రుషికొండ బీచ్‌కు 'బ్లూఫ్లాగ్' ధ్రువీకరణ పునరుద్ధరణపై హర్షం

● రుషికొండ బీచ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చి బ్లూ ఫ్లాగ్ హెూదా వచ్చేలా చర్యలు తీసుకున్న మంత్రి ● 'బ్లూఫ్లాగ్' పునరుద్ధరణపై మాట ఇచ్చి నిలబెట్టుకున్నామన్న మంత్రి దుర్గేష్ ● 'బ్లూఫ్లాగ్' పునరుద్ధరణ కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు ● ప్రోత్సహించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌లకు ధన్యవాదాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖలోని రుషికొండ బీచ్ కు బ్లూఫ్లాగ్ వునరుద్ధరణపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రుషికొండ బీచ్ కు బ్లూఫ్లాగ్ గుర్తింవు వునరుద్ధరణపై అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. బ్లూఫ్లాగ్ వునరుద్ధరణ కోసం పర్యాటక శాఖ అధికారుల కృషిని, విశాఖ కలెక్టర్ హరేంద్రీ ప్రసాద్ చొరవను, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పోలీస్, అటవీ శాఖల అధికారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ వునరుద్ధరణకు ప్రోత్సహించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతదేశంలో బ్లూఫ్లాగ్ గుర్తింవు పొందిన మొదటి ఎనిమిది బీచ్‌లలో రుషికొండ ఒకటని తెలిపిన మంత్రి దుర్గేష్ నిరంతరం రుషికొండ బీచ్ లో భద్రతా ప్రణాళిక, పర్యావరణం, ట్రాఫిక్, నీటిశుద్ధి, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. రాష్ట్రంలో మరిన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. మరి కొన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ వస్తే ఆయా బీచ్ లకు ప్రత్యేక నిధులు వచ్చి మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఇప్పటికే రుషికొండ బీచ్ పై విధించిన తాత్కాలిక ఉపసంహరణ ఆదేశాలు ఎత్తివేస్తున్నట్లు బ్లూఫాగ్ ఇండియా అధికారులు ప్రకటించి విశాఖపట్నం కలెక్టర్ కు సబంధిత ధ్రువీకరణ పత్రం అందజేశారు. మళ్లీ రుషికొండ బీచ్ కు బ్లూఫాగ్ హోదాను డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రకటించింది. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన రుషికొండ బీచ్ లో మళ్లీ నీలి రంగు జెండా రెపరెపలాడుతోంది. యుద్ధప్రాతిపదిక పర్యాటక శాఖాధికారులకు దిశానిర్దేశం చేస్తూ అనతి కాలంలోనే బ్లూఫ్లాగ్ వునరుద్ధరణకు చర్యలు తీసుకున్న మంత్రి దుర్గేష్ ను రాష్ట్ర ప్రజలు, పర్యాటకులు, ప్రత్యేకించి విశాఖ వాసులు అభినందిస్తున్నారు.

# 27న విజయవాడలో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ఇఫ్తార్




● రాష్ట్రంలో జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు ● ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఉత్తరులు జారీ చేశారు.ముస్లిం మైనార్టీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదిన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని మైనార్టీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే. హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు.

**రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు**

విజయవాడ ఎంజీ రోడ్డు ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లోసెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. జిల్లాలలో ముస్లిం మైనారిటీల జనాభా ప్రాతిపదికన ఇఫ్తార్ కోసం నిధుల కేటాయింవు జరిగింది. శ్రీకాకుళంకు రూ. 1.50 లక్షలు, విజయనగరం కు రూ. 1.50 లక్షలు, మన్యం కు రూ. 1 లక్ష, అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ. 1 లక్ష, విశాఖపట్నంకు రూ.3 లక్షలు, అనకాపల్లి కి రూ.2 లక్షలు, కాకినాడకు రూ.3 లక్షలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమకు రూ.3 లక్షలు, తూర్పుగోదావరి కి రూ.3 లక్షలు, పశ్చిమగోదావరి కి రూ.3 లక్షలు, ఏలూరుకురూ.3 లక్షలు, కృష్ణా కు రూ.3 లక్షలు, గుంటూరుకు రూ.4 లక్షలు, బాపట్ల కు రూ.3 లక్షలు, పల్నాడుకు రూ.3 లక్షలు,ప్రకాశం కురూ.3 లక్షలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు రూ.5లక్షలు, కర్నూల్ కు రూ.4 లక్షలు, నంద్యాల కు రూ.5 లక్షలు, అనంతవురంకు రూ.3. 50 లక్షలు, శ్రీ సత్య సాయిజిల్లాకు రూ.3 లక్షలు, వైఎస్ఆర్ కడపకురూ.3.50 లక్షలు, అన్నమయ్య జిల్లాకు రూ.4లక్షలు, చిత్తూరు కు రూ.3 లక్షలు, శ్రీ బాలాజీ జిల్లా కు రూ.3 లక్షలు ప్రకారం జిల్లా స్థాయి ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగింది.

# జగన్ మౌనానికి అర్థం మోడీకి మద్దతు ఇవ్వడమేనా?: షర్మిల

● డీలిమిటేషన్ పై జగన్ మౌనంగా ఉన్నారని షర్మిల మండిపాటు ● పరోక్షంగా జగన్ డీలిమిటేషన్‌కు మద్దతు ఇస్తున్నట్టేనని వ్యాఖ్య ● డీలిమిటేషన్‌పై చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట్లాడాలని డిమాండ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తన అన్న, వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. డీలిమిటేషన్ పై జగన్ మాట్లాడకుండా మౌనంగా ఉన్నారని... ఆయన మౌనానికి అర్థం నియోజకవర్గాల వునర్విభజనపై ప్రధాని మోదీకి మద్దతు ఇవ్వడమేనా? అని ఆమె ప్రశ్నించారు. జగన్ మౌనంగా ఉన్నారంటే... పరోక్షంగా డీలిమిటేషన్ కు మద్దతు ఇచ్చినట్టేనని అన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఏపీ కాంగ్రెస్ పూర్తి మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. అందరూ కలిసి ఐక్యంగా పోరాటం చేస్తేనే మోదీకి బుద్ధి వస్తుందని చెప్పారు. డీలిమిటేషన్ పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మౌనం వహించడం ముమ్మాటికీ రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. డీలిమిటేషన్ పై చంద్రబాబు, పవన్ మాట్లాడాలని డిమాండ్ చేశారు. రాజకీయాలను పక్కన పెట్టి టీడీపీ, జనసేన, వైసీపీ డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా ముందుకు రావాలని కోరారు.




# జనసేన శాసన సభ్యుల రహస్యభేటీ

● తమ ఆదేశాలను అధికారులు పట్టించుకోవడం లేదనే ఆవేదన ● టీడీపీ నేతలదే పెత్తనమంతా ● అధికారులూ వారి ఆదేశాలకే ప్రాధాన్యత ● ప్రజలు, కార్యకర్తలకు సమాధానం చెప్పలేని దుస్థితిలో జనసేన ఎమ్మెల్యేలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన శాసన సభ్యులు ఇటీవల విజయవాడలో రహస్యంగా భేటీ అయినట్టు రాజకీయ వర్గాల్లో వినికిడి. కూటమి ప్రభుత్వంలో జనసేన కీలక పాత్ర పోషిస్తోంది. ముగ్గురు మంత్రులు జనసేన నుంచి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు త్వరలో మంత్రి కానున్నారు. ఇదే సమయంలో జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రహస్య భేటీ అయ్యారనే ప్రచారం కూటమి పార్టీల్లో సంచలనంగా మారింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ నియోజక వర్గాల్లో పరిస్థితులు.. తమ మాట చెల్లుబాటు పైనే ప్రధానంగా చర్చ చేసినట్లు సమాచారం. కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. రహస్య భేటీలో ఇటీవలే ఏపీ అసెంబ్లీ సమావేశాలు ముగిసాయి. ఇటు, జనసేన ఎమ్మెల్యేలు విజయవాడలోని ఒక హోటల్ లో రహస్యంగా సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి నాదెండ్ల మనో హర్ సైతం హాజరయ్యారని సమాచారం. మొత్తం 21 మంది ఎమ్మెల్యేల్లో మంత్రులుగా ఉన్న ముగ్గురు మినహా మిగిలిన 18 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు తాము ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి వివరించారు. అధికారులు తమ మాట వినడం లేదన్న ధోరణిలో మెజారిటీ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రతి పనికి జనసేన మంత్రుల దగ్గరకు వెళ్లాల్సి వస్తోందని మనోహర్ కు వివరించినట్లుగా తెలుస్తోంది. తమ నియోజకవర్గాల్లో టీడీపీ ఇంఛార్జ్ ల మాటకే ప్రాధాన్యత దక్కుతుందని వాపోయినట్లు చెబుతున్నారు. ఎందుకీ పరిస్థితి డిప్యూటీ సీఎంగా పవన్, మంత్రులుగా ఉన్న మనోహర్ .. దుర్గేష్ నియోజకవర్గాల్లో మాత్రం వారి మాట చెల్లుబాటు అవుతుందని చెప్పుకొచ్చారు. తమ నియోజకవర్గాల్లో అధికారులకు ఏం చెప్పినా పట్టించుకోవటం లేదని మొర పెట్టుకున్నట్లు తెలుస్తోంది. కందుల దుర్గేశ్ నియోజకవర్గంలోనూ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని కొందరు ఎమ్మెల్యేలు ప్రస్తావించినట్లు సమాచారం. తాము నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నా.. పనులు అవ్వటం కోసం ముగ్గురు మంత్రుల చుట్టూ తిరిగాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇదే రకంగా భవిష్యత్ లోనూ కొనసాగితే నియోజకవర్గంలో తమకు విలువ లేకుండా పోతుందని.. పరిస్థితుల్లో మార్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం.

# శనివారం నో బ్యాగ్ డే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో విద్యావ్యవస్థను మెరుగుపరిచేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో పాఠశాల విద్యలో మరో కీలక నిర్ణయాన్ని ఆయన ఎక్స్ వేదికగా ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా అనేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు మూడో శనివారం మాత్రమే ఉన్న నో బ్యాగ్ డేని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం అమలు చేస్తామని చెప్పారు. ఆ రోజు విద్యార్థులకు క్విజ్‌లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని ఆయన ట్వీట్ చేశారు. పాఠశాల క్రీడల్లో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న వీడియోను లోకేశ్ షేర్ చేశారు. ఇందులో పలువురు ఉపాధ్యాయులు నో బ్యాగ్ డే అమలు చేసిన తర్వాత పాఠశాలల్లో పరిస్థితులను వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలకు వస్తున్నారని, హాజరు శాతం కూడా పెరిగిందని ఉపాధ్యాయులు వెల్లడించారు. లోకేశ్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. అనేక మంది లోకేశ్ నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. ఈ ట్వీట్‌కు గంటల వ్యవధిలోనే లక్షకు పైగా లైక్‌లు వచ్చాయి.

# ఆటో వాలాగా మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత ఆటో వాలా గా మారారు. ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణానికి చెందిన ఎన్.బీ.కే ఫ్యాన్స్, తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే రాముకు స్వయం ఉపాధి కోసం మంత్రి సవిత తన సొంత నిధులతో నూతన ఆటోను కొనిచ్చారు. మంత్రి ఆటోను స్వయంగా నడిపి కార్యకర్త రాముకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన విధంగా అండగా ఉండడంలో తన వంతు కర్తవ్యం గా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉండేందుకే ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు.

## టీటీడీ కీలక ప్రకటన .. 25, 30 తేదీల్లో

# వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 25,30 తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసినట్టు టీడీపీ అధికారులు తెలిపారు. 25న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 30న ఉగాది సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను ఈ నెల 23న స్వీకరించి 24న దర్శనాలకు అనుమతి ఇవ్వనున్నట్టు వివరించారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం : రజని



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెడ్ బుక్ రాజ్యంగం అమలులో భాగంగానే తన పైన ఏసీబీ కేసు నమోదు చేసినట్లు మాజీ మంత్దరి విడుదల రజనీ తెలిపారు. తనపై అక్రమ కేసు పెట్టారని మీడియాకు వివరించారు. తనపై ఫిర్యాదు చేసిన వారిని తానెప్పుడూ చూడలేదని చెప్పారు. తానంటే నరసరావుపేట ఎంపీ ఎల్ శ్రీకృష్ణదేవరాయులకు చాలా కోపమని తెలిపారు. అది ఎందుకో తెలియదని వ్యాఖ్యానించారు. ఆ ఎంపీ ఆదేశాలతోనే తనపై కేసు పెట్టారని చెప్పుకొచ్చారు. తనను, తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్ బుక్ పాలనలో భాగం గానే తనపై ఈ అక్రమ కేసు పెట్టారన్నారు. తనపై కేసు పెట్టిన వారు టీడీపీకి చెందిన వారేనని విడదల రజిని వివరించారు. తాను ఏ తప్పు చేయకపోయినా.. తనన ఇబ్బంది పెడుతున్నార ని చెప్పుకొచ్చారు. వైసీపీలో ఉన్నప్పటి నుంచి శ్రీకృష్ణదేవరాయకులకు తనపై కక్ష ఉందంటూ రజనీ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారని రజనీ గుర్తు చేసారు. తనపై విజిలెన్స్ విచారణ చేయడానికి తానేం తప్పు చేశానని రజనీ ప్రశ్నించారు. రజనీ వైసీపీలో ఉన్న సమయంలోనే అప్పుడు నర్సరావుపేట నుంచి వైసీపీ ఎంపీగా ఉన్న లావు శ్రీక్రిష్ణ దేవరాయుల తో విభేదాలు ఉన్నాయి. ఎమ్మెల్యేగా, మంత్రిగా విడదల రజినీ ఏ రోజు.. లోక్ సభ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయులను పట్టించుకోలేదు. 2024 ఎన్నికల్లో తిరిగి లావు ఎంపీగా విజయం సాధించారు. ఇప్పుడు చిలకలూరిపేట కు చెందిన మర్రి రాజశేఖర్ ను టీడీపీలోకి తీసుకోవటంలో ఆయనదే కీలక పాత్ర. కాగా, తాజాగా రజనీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా వైరల్ అవుతున్నాయి.

## కమ్మవారి సేవా సంఘం

# సేవలు విస్తృతం చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులోని వి.కె.బి రెసిడెన్సీలో ఉభయ తెలుగు రాష్ట్రాల కమ్మ ప్రతినిధుల అత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరి సత్యనారాయణ, హైదరాబాద్ గన్ని భాస్కరరావు, తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం, రాజమండ్రి జీవీ రాయుడు, గుంటూరు కొత్తపల్లి రమేష్ చంద్ర, గుంటూరు జస్టిస్ చల్లా కొండయ్య, సామినేని కోటేశ్వరరావు, అక్కిన ముని కోటేశ్వరరావు, టిటిడి బోర్డు సభ్యులు గుమ్మడి రామకృష్ణ, విజయవాడ మండలపు జగదీష్, హైదరాబాద్ కనకమెడల కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా మండవ రమ వ్యవహరించారు. ఈ సమావేశంలో రాష్ట్రస్థాయిలో అన్నీ జిల్లాల ప్రతినిధులకు ప్రాతినిధ్యం ఉండేలా కమ్మవారి సేవా సమాఖ్య, ఏపి అనే సంస్థను వివిధ సంఘాల పెద్దలతో ఏర్పాటు చేసి భవిష్యత్తులో కమ్మవారి అభ్యున్నతికై చేపట్టవల్సిన కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. 1. విద్య, వైద్యం, ఉపాధి కార్యక్రమాలపై విస్తృత దృష్టి సారించి కమ్మవారిలో ఆర్థికంగా వెనుబడిన, గ్రామీణ ప్రాంతంలో విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి ఉచితంగా అందజేయడం, రాష్ట్ర, కేంద్ర సర్వీస్ కమీషన్ ఇతర పోటీల పరీక్షలకు ఉచిత వసతి కల్పించి కోచింగ్ ఇప్పించుట. 2. ఆర్థికంంగా వెనుబడి వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు వైద్య సహాయం, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడం, మెరుగైన వైద్య సదుపాయాలు, వైద్య పరీక్షలు అందించడం. 3. నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి నైపుణ్యం పెంచేందుకు నిపుణులతో శిక్షణ ఇప్పించడం, వారికి ఉద్యోగం కల్పించుటలో సహాయం చేయటం, అర్హులైన వారికి స్వయం ఉపాధికల్పిoచడం. 4. కమ్మ వారి చరిత్ర, కమ్మ ప్రముఖుల చారిత్ర గ్రంథాలు సేకరించి భావితరాలకు తెలియచేసేలా లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయటం. 5. కమ్మవారి అభ్యున్నతిని ప్రతిబింబించేలా "రాష్ట్ర రాజధాని ప్రాంతంలో "కమ్మభవన్" నిర్మించి పైన తెలియజేసిన కార్యక్రమాల నిర్వహణ, అక్కడి నుండి పర్యవేక్షించుటం, కోచింగ్ సంస్థ మరియు వసతి కల్పించటం, లైబ్రరీ మరియు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయటం, సమావేశ మందిరం నిర్మించటం మొదలైనవి ఏర్పాటు చేయాలి.



# లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ పోడ్ కాస్ట్

# ఇక 10 భాషలలో

## రెండవ మ్యాన్ పోడ్ లో ప్రధాని మోడీ ఆసక్తికర సంభాషణలు

## అనువాదాలను పోస్టు చేసిన పబ్లిక్ బ్రాడ్ కాస్టర్ దూరదర్శన్

**ఆదివారం విడుదలైన లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ పోడ్ కాస్ట్ లో ప్రధాని నరేంద్ర మోడీ కనిపించారు. దాదాపు మూడు గంటలపాటు జరిగిన సం భాషణలో ప్రధాని మోడీ తన బాల్యం, వ్యక్తిగత క్రమశిక్షణ, దౌత్యం, నాయకత్వం మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు రష్యా కౌంటర్ వ్లాదిమిర్ పుతిన్ తో సహా ప్రపంచ నాయకులతో తన సంబంధాల గురించి మాట్లాడారు. మోడీతో కలిసి లెక్స్ ఫ్రిడ్ మాన్ పాడ్ కాస్ట్ లో జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ తో చర్చించారు. ఆదివారం నాటి లెక్స్ ఫ్రిడ్మ్యాన్ రెండవ పోడ్ కాస్ట్ గురించి మరిన్ని వివరాలలోకి వెళితే**

అమెరికన్ పరిశోధకుడు మరియు పోడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్ మాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాడ్ క్యాస్ట్ ఎపిసోడ్ ఇప్పుడు 10 కంటే ఎక్కువ భాషలలో అందుబాటులో ఉందని, దానిని వినమని ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రధాని ఆదివారం అన్నారు. " ఇటీవలి పాడ్ క్యాస్ట్ ఇప్పుడు బహుళ భాషల్లో అందుబాటులో ఉంది! ఇది సంభాషణను విస్తృత ప్రేక్షకులకు అందుబాటు లోకి తీసుకురావడానికి ఉద్దేశించబడింది. ఈ అనువాదాలను పబ్లిక్ బ్రాడ్కాస్టర్ దూరదర్శన్ వారి బహుళ ప్రాంతీయ భాషా ఛానెల్ లలో పోస్ట్ చేసింది. ఎపిసోడ్ ఇప్పుడు గుజరాతీ, తెలుగు, పంజాబీ, బెంగాలీ, కన్నడ, మరాఠీ, అస్సామీ, ఒడియా, తమిళం మరియు మలయాళంలో అందుబాటు లో ఉన్నాయి.పాడ్ కాస్ట్ మార్చి 16న యూట్యూబ్ లో అప్ లోడ్ చేయబడింది, దీనిలో మోడీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్రికెట్, ఫుట్బాల్, చైనా, యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్ మరియు అతని ప్రారంభ జీవితం వంటి వివిధ సమస్యలపై మాట్లాడారు. 2014 లోక్సభ ఎన్నికలకు ముందు 2013లో భారతీయ జనతా పార్టీ (బిజెపి) తనను ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎన్నుకున్నప్పుడు లెక్స్ ఫ్రిడ్ మన్తో ప్రధాని మోదీ తన సంభాషణను ప్రారంభించారు. విదేశాంగ విధానంపై నా అనుభవం గురించి ప్రజలు తెలుసుకోవాలను కుంటున్నారని విమర్శల మధ్య మోదీ అన్నారు.

### భారతదేశం మరియు ప్రపంచ శాంతి

"నన్ను ప్రతి ఇంటర్వ్యూలో ఈ ప్రశ్న అడిగాను. ఆ సమయంలో నేను చాలా బాగా ఆలోచించి సమాధానం ఇచ్చాను. నేను ఇలా అన్నాను, "నేను నా మొత్తం విదేశాంగ విధానాన్ని ఇంటర్వ్యూ లో చెప్పను, అది అవసరం లేదు." భారతదేశం తనను తాను చిన్నచూపు చూడనివ్వదు లేదా ఎవరినీ ఎప్పటికీ చూడదు, ఇది 2013లో నా విశ్వాసం, ఇది ఇప్పటికీ నా విదేశాంగ విధానంలో ఉంది, "అని మోదీ లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ కాస్ట్లో అన్నారు. "ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ఎవరైనా నేను మీతో పంచుకోబోయేది వినాలి. 980 మిలియన్ల మంది ఓటర్లు (2024 సార్వత్రిక ఎన్నికలలో) నమోదయ్యారు. ఆ ఓటర్లలో ప్రతి ఒక్కరికి రిజిస్టర్డ్మ ఔడి రియు అవసరమైన అన్ని వివరాలు విస్తృతమైన డేటా బేస్ లో ఉన్నాయి. ఈ సంఖ్య ఉత్తర అమెరికా మొత్తం జనాభాకు రెండింతలు. ఇది మొత్తం యూరోపియన్ యూనియన్ జనాభాను మించిపోయింది" అని ప్రధాని మోదీ అన్నారు.ఎన్నికలలో పాల్గొనడానికి ప్రజల అంకితభావాన్ని హైలైట్ చేస్తూ, మారుమూల గ్రామాలకు కూడా పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అక్కడ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి హెలికాప్టర్ల ను ఉపయోగించారని ప్రధాని మోదీ అన్నారు. గుజరాత్లోని గిర్ ఫారెస్ట్ లో కేవలం ఒక ఓటరు కోసం ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.

### కుటుంబాన్ని కవర్ చేయడానికి ఒకే ప్రీమియం

నాకు దేశమే ఎప్పుడూ ముందుంటుందని మోదీ అన్నారు. "అయితే, ఒకరిని కించపరచడం లేదా ఇతరుల గురించి చెడుగా మాట్లాడటం నా సాంస్కృతిక విలువలు లేదా నా సంప్రదాయాలలో భాగం కాదు. పైగా, మన సంస్కృతి మానవజాతి సంక్షేమాన్ని సమర్థిస్తుంది మరియు వాదిస్తుంది" అని మోడీ అన్నారు. ప్రపంచ శాంతి, సౌభ్రాతృత్వ ఆలోచనలకు భారతదేశం ఎప్పుడూ అండగా ఉంటుందని మోదీ అన్నారు. "శతాబ్దాలుగా, మేము ప్రపంచాన్ని ఒక పెద్ద కుటుంబంగా భావించాము. మన పూర్వీకులు మొత్తం ప్రపంచం మరియు విశ్వం యొక్క సంక్షేమాన్ని ఊహించారు, అందుకే మా సంభాషణల స్వభావాన్ని అలాగే నేను ప్రపంచ వేదికపై నేను అందించిన ఆలోచనలను గౌరవం మరియు సానుకూలత తో పాతుకుపోయిన ఆలోచనలను మీరు గమనించాలి," అని అతను చెప్పాడు.

### పాకిస్థాన్ ద్రోహంపై

2014లో భారత ప్రధానిగా ప్రమాణస్వీకారోత్సవానికి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ను ఆహ్వానించిన విషయాన్ని మోదీ గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ, శాంతిని పెంపొందించే ప్రతి ఉదాత్త ప్రయత్నాన్ని శత్రుత్వం మరియు ద్రోహంతో ఎదుర్కొన్నారు.

"వారిపై జ్ఞానం ప్రబలుతుందని మరియు వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని మేము హృదయ పూర్వకంగా ఆశిస్తున్నాము. పాకిస్తాన్ ప్రజలు కూడా శాంతి కోసం కోరుకుంటున్నారని నేను నమ్ముతున్నాను" అని పాకిస్తాన్ తో సంబంధాలపై మోడీ అన్నారు

### విమర్శ అనేది ప్రజాస్వామ్యానికి ఆత్మ

విమర్శలను స్వాగతిస్తున్నట్లు లెక్స్ ఫ్రిడ్ మన్ పోడ్ కాస్ట్లో ప్రధాని మోదీ అన్నారు. "విమర్శలే ప్రజాస్వామ్యానికి ఆత్మ అని నాకు గట్టి నమ్మకం ఉంది. యువకులందరికీ నేను ఈ క్రింది వాటిని చెప్పాలనుకుంటున్నాను. రాత్రి ఎంత చీకటిగా కనిపించినా, అది ఇంకా రాత్రి మాత్రమే, మరియు ఉదయం వస్తుంది," అని మోడీ 2002 గుజరాత్ అల్లర్లపై ఎక్కువగా విమర్శలపై ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

### 2002 తర్వాత గుజరాత్ లో పెద్ద అల్లర్లు జరగలేదు

లెక్స్ ఫ్రిడ్ మాన్ యొక్క పోడ్ కాస్ట్లో నిఎం మోడీ మాట్లాడుతూ, ఇవి ఎప్పుడూ లేని అతిపెద్ద అల్లర్లు అనే భావన వాస్తవానికి 'తప్పుడు సమాచారం' అని, గుజరాత్ లో ఇంతకు ముందు జరిగిన పెద్ద అల్లర్లను జాబితా చేస్తూ, 1969లో దాదాపు ఆరు నెలల పాటు కొనసాగింది.అయితే 2002లో జరిగిన ఒక విషాద ఘటన కొందరిని హింస వైపు నడిపించింది. అయినా న్యాయవ్యవస్థ ఈ విషయాన్ని క్షుణ్ణంగా విచారించింది. ఆ సమయంలో మన రాజకీయ ప్రత్యర్థులు అధికారంలో ఉన్నారు, సహజంగానే మాపై వచ్చిన ఆరోపణలన్నీ అంటిపెట్టుకుని ఉండాలని వారు కోరుకున్నారు నుండి కోర్టులు" అని లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ కాస్ట్లో మోడీ అన్నారు. అయితే అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, గత 22 ఏళ్లలో గుజరాత్ శాంతియుతంగా ఉందని మోడీ అన్నారు.అయితే 2002 తర్వాత 22 ఏళ్లలో గుజరాత్ లో ఒక్క పెద్ద అల్లర్లు కూడా జరగలేదు. గుజరాత్ పూర్తిగా ప్రశాంతంగా ఉంది. ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉ ండటమే మా విధానం. బుజ్జగింపు రాజకీయాలకు దూరంగా ఆకాంక్ష రాజకీయాలకు మారాం. దీని కారణంగా, సహకారం అందించాలనుకునే ఎవరైనా మాతో ఇష్టపూర్వకంగా చేరతారు. గుజరాత్ ను బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నాం. అలాగే నేడు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించేందుకు గుజరాత్ చురుగ్గా సహకరిస్తోంది" అని మోదీ అన్నారు. ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వ నిబద్ధత గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, సంక్షేమ పథకాలు "ఉద్దేశించిన లబ్దిదారులకు" చేరవవని, ఇక్కడ కులం, విశ్వాసం లేదా భావజాలం ఆధారంగా ఎలాంటి వివక్ష ఉండదని అన్నారు. నమ్మకమే తన పాలనా నమూనాకు మూలస్తంభం అని ఆయన అన్నారు.

### భారతదేశపు ఫుట్ బాల్ వేదికపై

మోడీ భారతదేశంలో క్రికెట్ మరియు ఫుట్ బాల్ గురించి మాట్లాడాడు మరియు క్రీడలపై వ్యాఖ్యానించడానికి తాను నిపుణుడిని కాదని అంగీకరిస్తూనే భారతదేశం ఎలా ఉందో కూడా ప్రస్తావించారు. "కానీ కొన్నిసార్లు ఫలితాలు తమకు తాముగా మాట్లాడుకుంటాయి. కొద్ది రోజుల క్రితం, భారతదేశం మరియు పాకిస్తాన్ మ్యాచ్ ఆడాయి (ఇది భారతదేశం గెలిచింది) ఫలితం వెల్లడిస్తుంది, ఏది మెరుగైన జట్టు. ఆ విధంగా మాకు తెలుసు," అని అతను చెప్పాడు.తనకు ఇష్టమైన ఫుట్ బాల్ ప్లేయర్ గురించి అడిగినప్పుడు, ఎక్కువ మంది గిరిజన సంఘం నివసించే మధ్యప్రదేశ్ లోని షాదోల్ జిల్లా గురించి మోదీ ప్రస్తావించారు. "నేను అక్కడికి చేరుకున్నప్పుడు, నేను మనోహరమైన విషయం గమనించాను. దాదాపు 80 నుండి 100 మంది యువకులు, పిల్లలు మరియు కొంతమంది పెద్ద యువకులు అందరూ కలిసి స్పోర్ట్స్ యూనిఫాం ధరించారు. సహజంగానే, నేను వారి వద్దకు వెళ్లాను. కాబట్టి నేను వారిని అడిగాను, "మీరంతా ఎక్కడ నుండి వచ్చారు?" మరియు వారు, "మేము మినీ బ్రెజిల్ నుండి వచ్చాము" అని బదులిచ్చారు. నేను ఆశ్చర్యపోయాను మరియు "మినీ బ్రెజిల్ అంటే మీ ఉద్దేశ్యం ఏమిటి?" వాళ్ళు, "దీనినే మా ఊరు అంటారు." ఆసక్తిగా, నేను అడిగాను, "వారు దీనిని మినీ బ్రెజిల్ అని ఎందుకు పిలుస్తారు?" వారు వివరించారు, "మా గ్రామంలో నాలుగు తరాలుగా ఫుట్ బాల్ ఆడుతున్నారు. దాదాపు 80 మంది జాతీయ స్థాయి క్రీడాకారులు ఇక్కడి నుంచి వచ్చారు. మా గ్రామం మొత్తం ఫుట్బాల్కు అంకితం చేయబడింది. మేము మా వార్షిక ఫుట్బాల్ మ్యాచ్ను నిర్వహించినప్పుడు, దాదాపు 20,000 నుండి 25,000 మంది ప్రేక్షకులు సమీప గ్రామాల నుండి చూడటానికి వస్తారని కూడా వారు నాకు చెప్పారు" అని లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ కాస్ట్లో మోదీ అన్నారు.

### పవర్ గేమ్స్ ఆడకూడదు

అధికారం విషయానికొస్తే, ఇది నేను ఎప్పుడూ బాధపడని విషయం అని లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ కాస్ట్లో మోదీ అన్నారు. "నేను రాజకీయాల్లోకి వచ్చాను అధికారం కోసం కాదు, సేవ చేయడం కోసం. అధికారం కోసం కాకుండా, పని చేయడం మరియు చేయడం కోసం నేను కట్టుబడి ఉ ంటాను. నేను శక్తి కంటే ఉత్పాదకతపై ఎక్కువ దృష్టి పెడతాను. నేను ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేయడానికి అంకితం చేస్తున్నాను. నేను ఎల్లప్పుడూ వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి అంకితం చేస్తున్నాను," అని మోదీ అన్నారు.



### రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పై

భారతీయ జనతా పార్టీ (బిజెపి) యొక్క సైద్ధాంతిక గురువు అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) గత 100 సంవత్సరాలుగా క్రమశిక్షణ మరియు సాధకుడి భక్తితో తనను తాను అంకితం చేసుకున్నారని లెక్స్ ఫ్రిడ్ మన్ పాడ్ కాస్ట్లో మోడీ అన్నారు."ఇలాంటి పవిత్రమైన సంస్థ నుండి జీవిత విలువలను పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆర్ఎస్ఎస్ ద్వారా నేను సద్వినియోగం చేసుకున్నాను. ఆ తర్వాత సాధువుల మధ్య కొంత సమయం గడపడం నా అదృష్టం. నాకు క్రమ శిక్షణ మరియు ఉద్దేశ్యపు జీవితం లభించింది. మరియు సాధువుల మార్గదర్శకత్వం ద్వారా నేను నా ప్రతి అడుగును ఆధ్యాత్మికంగా బోధించాను రామకృష్ణ మిషన్, స్వామి వివేకానంద, ఆర్ఎస్ ఎస్ సేవా తత్వశాస్త్రం నన్ను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించాయి" అని మోదీ అన్నారు.

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై

రష్యా మరియు ఉక్రెయిన్ లతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ కాస్ట్లో ప్రధాని మోదీ అన్నారు. రష్యా అధ్యక్షుడు (వ్లాదిమిర్) పుతిన్ తో కూర్చొని, ఇది యుద్ధానికి సమయం కాదని చెప్పగలను, నేను కూడా (ఉక్రెయిన్) అధ్యక్షుడు (వోలోడిమిర్) జెలెన్స్కీ తో స్నేహపూర్వకంగా చెప్పగలను, ప్రపంచంలో మీతో ఎంత మంది నిలబడినా, యుద్ధభూమిలో ఎప్పటికీ స్పష్టత ఉండదు.

### అధ్యక్షుడు ట్రంప్ పై

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను తన మొదటి పదవీ కాలంలో (2017-21) మరియు ఇప్పుడు రెండవసారి తాను గమనించానని ప్రధాని మోదీ అన్నారు. "ఈసారి, అతను మునుపటి కంటే చాలా ఎక్కువగా సిద్ధమైనట్లు కనిపిస్తున్నాడు. అతను తన మనస్సులో స్పష్టమైన రోడ్ మ్యాప్ ను కలిగి ఉన్నాడు, చక్కగా నిర్వచించబడిన దశలతో, ప్రతి ఒక్కటి అతనిని తన లక్ష్యాల వైపు నడిపించేలా రూపొందించబడింది" అని లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ క్యాస్ట్ లో మోడీ అన్నారు. . తన దేశం పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యొక్క అచంచలమైన అంకితభావాన్ని ప్రశంసించారు, ముఖ్యంగా గత సంవత్సరం జరిగిన హత్యాయత్నాల నేపథ్యంలో. అతను ట్రంప్ యొక్క "అమెరికా ఫస్ట్" భావజాలం మరియు అతని స్వంత "ఇండియా ఫస్ట్" విధానం మధ్య సమాంతరాలను చూపించాడు, వారి దేశాల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో వారి భాగస్వామ్య నిబద్ధతను హైలైట్ చేశాడు. ఈ సమన్వయం ఇద్దరు నేతల మధ్య బలమైన అనుబంధాన్ని పెంపొందించిందనటంలో సందేహం లేదు .

**– సత్య ఎంవిఎస్**
**హైదరాబాద్**

### ప్రారంభ జీవితం మరియు పేదరికం

లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ పోడ్కా స్ట్లో ప్రధాని మోదీ మాట్లాడుతూ తన ప్రారంభ జీవితం అత్యంత పేదరికంలో గడిచిందని అన్నారు. "కానీ మేము నిజంగా పేదరికం యొక్క భారాన్ని ఎప్పుడూ అనుభవించలేదు. మీరు చూడండి, చక్కటి బూట్లు ధరించే అలవాటు ఉన్నవారు తమ వద్ద లేనప్పుడు వారు లేరని భావిస్తారు, కానీ మన కోసం, మేము మా జీవితంలో బూట్లు ధరించలేదు. కాబట్టి బూట్లు ధరించడం పెద్ద విషయం అని మనకు ఎలా తెలుసు? మేము పోల్చుకునే స్థితిలో లేము. మేము అలా జీవించాము, "అని అతను చెప్పాడు.



# సన్‌రైజర్స్ 'వైల్డ్ ఫైర్' గేమ్

## రాజస్థాన్‌పై ఘన విజయం
## 44 పరుగుల తేడాతో గెలుపు



హైదరాబాద్: ఐపీఎల్ ( 2025 సీజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ విజయంతో ఆరంభించింది . హైదరాబాద్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది . పాకెట్ డైనమైట్

టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన సన్రైజర్స్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ఔట్ అవ్వడంతో ఇషాన్ బరిలోకి దిగాడు. వచ్చి రావడంతోనే బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఒక్కో బౌలర్ను లక్ష్యంగా చేసుకొని ఎడాపెడా బాదేశాడు. ఈ క్రమంలోనే 25 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కూడా అదే స్పీడ్ కంటిన్యూ చేశాడు. హాఫ్ సెంచరీ తర్వాత 20 బంతుల్లోనే 100 పరుగులు మార్క్ అందుకున్నాడు. ఇన్నింగ్స్లో మొత్తం ఇషాన్ 11 ఫోర్లు, 6 సిక్సు బాదడం విశేషం. అంటే బౌండరీల ద్వారానే 80 పరుగులు వచ్చాయి. ధ్రువ్ జురెల్ (70బీ 35 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సులు), సంజు శాంసన్ (66బీ 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సులు)ల పోరాటం సరిపోలేదు. యశస్వి జైస్వాల్ (1), రియాన్ పరాగ్ (4) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. చివర్లో షిమ్రాన్ హెట్‌మయర్ (42బీ 23 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సులు), శుభమ్ దూబె (34లిబీ 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సులు) దూకుడుగా ఆడినా అప్పటికే రాజస్థాన్ ఓటమి ఖరారైపోయింది. హైదరాబాద్ బౌలర్లలో సిమర్‌జిత్ సి ంగ్ 2, హర్షల్ పటేల్ 2, మహ్మద్ షమి, ఆడమ్ జంపా ఒక్కో వికెట్ పడగొట్టారు. హైదరాబాద్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ (67బీ 31 బంతుల్లో ఫోర్లు, 3 సిక్సులు) విధ్వంసం సృష్టించగా.. తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ (106లిబీ 47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్సులు) ఉప్పెనలా విరుచుకుపడ్డాడు. హెడ్ 21 బంతుల్లో అర్ధ శతకం అందుకోగా.. ఇషాన్ 45 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హెన్రిచ్ క్లాసెన్ (34బీ 14 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), నితీశ్ కుమార్ రెడ్డి (30బీ 15 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), అభిషేక్ శర్మ (24బీ 11 బంతుల్లో 5 ఫోర్లు) కూడా క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించారు. రాజస్థాన్ బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే 3, మహీశ్ తీక్షణ 2, సందీప్ శర్మ ఒక వికెట్ పడగొట్టారు.





9

జోఫ్రా ఆర్చర్ నాలుగు ఓవర్లలో ఏకంగా 76 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో చరిత్రలో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్‌గా చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు.

అయితే ఈ మ్యాచ్ లో మొదట%ొ% టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్%ొ% బౌలింగ్ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. దీంతో%ొ% సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. అయితే మొదట సన్రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ చేస్తే%ొ% చాలా ప్రమాదకరమని అందరికీ తెలిసిందే. ఆ విషయం తెలిసినప్పటికీ%ొ% మొదట బ్యాటింగ్ ను సన్రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఇచ్చింది రాజస్థాన్ రాయల్స్. ఈ తరుణంలోనే నిర్ణయిత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయిన హైదరాబాద్ 286 పరుగులు చేసింది.

అయితే మొదట బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్.. భారీ స్కోర్ చేయడానికి కారణం హెడ్, ఇషాన్ కిషన్. హెడ్ 67 పరుగులు చేయగా%ొ% అందులో 9 బౌండరీలు, మూడు సిక్సర్లు ఉన్నాయి. 31 బంతుల్లోనే 67 పరుగులు చేశాడు హెడ్. ఇక.. ఆ తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 47 బంతుల్లోని 106 పరుగులు చేసి రఫ్ ఆడించాడు. ఇందులో ఆరు సిక్సర్లు, 11 బౌండరీలు ఉన్నాయి. 225 స్ట్రైక్ గ్రేడ్ తో%ొ% రఫ్ ఆడించాడు ఇశాన్ కిషన్. అలాగే అభిషేక్ శర్మ కూడా 11 బంతుల్లో 24 పరుగులు చేశాడు. ఇందులో 5 ఫోర్లు ఉన్నాయి. నితీష్ కుమార్ రెడ్డి 15 బంతుల్లో 30 పరుగులు చేశాడు. ఇందులో ఒక సిక్సర్ అలాగే నాలుగు బౌండరీలు ఉన్నాయి.

### ఇషాన్ కిషన్ సెంచరీ

ఉప్పల్ లో జరిగిన ఇవాల్టి మ్యాచ్ లో ఇషాన్ కిషన్ సెంచరీ చేసి.. అద్భుతంగా రాణించడం సన్రైజర్స్ హైదరాబాద్ జట్టుకు చాలా ప్లస్ అయింది. ఆడిన తన మొదటి మ్యాచ్ లోనే%ొ%. సెంచరీ చేసి రాజస్థాన్ రాయల్స్ కు చుక్కలు చూపించాడు ఇషాన్ కిషన్. ప్రాక్టీస్ మ్యాచ్ లో కూడా%ొ% ఇషాన్ కిషన్ అద్భుతంగా రాణించడం జరిగింది. ఇప్పుడు ఆ ప్రాక్టీస్%ొ% ఇవాల్టి మ్యాచ్ లో పనికి వచ్చింది. అయితే ఈ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ నాలుగు ఓవర్లలో 76 పరుగులు ఇచ్చాడు. అలాగే.. తీక్షణ 52 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. తుషార్ దేశ్ పాండే.. 4 ఓవర్లలో 44 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశాడు.

### భారీ భద్రత - ప్రత్యేక కంట్రోల్ రూమ్

ఈ మ్యాచ్ కోసం పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఉప్పల్ స్టేడియంలో ఓ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేశారు. మహిళల భద్రత కోసం మఫ్టిలో షీ టీమ్స్ ఉంటాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 2,700 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. 450 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇక స్టేడియం లోకి ల్యాప్టాప్ లు, బ్యానర్లు, వాటర్ బాటిల్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, అగ్గిపెట్టెలు, పదునైన వస్తువులు, లైటర్లు, పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు, సెంట్స్, బ్యాగులు, బయటి ఆహార పదార్థాలను అనుమతించమని రాచకొండ సిపి సుధీర్ బాబు తెలిపారు. ఇక మ్యాచ్ ముగిసిన అనంతరం ప్రేక్షకులు తిరిగి వారి స్థలాలకు వెళ్లడానికి ప్రజా రవాణాను ఉపయోగించుకునేలా రైళ్లను ఆలస్యంగా నడపాలని మెట్రోను అభ్యర్థించామని తెలిపారు సుదీర్ బాబు





# ఎన్టీఆర్- నీల్ యుద్ధానికి సిద్ధం



టాలీవుడ్‌లో సాలిడ్ మాస్ కాంబినేషన్స్ సంఖ్య రోజురోజుకు మరింత పె కేజీఎఫ్ ఫ్రాంఛైజీ, సలార్ వంటి సినిమాలతో ప్రశాంత్ నీల్ కి ఉన్న ఇమేజ్, మాస్ స్క్రీన్ ప్లే'కి పేరు తెచ్చింది. అలాంటి డైరెక్టర్‌తో ఎన్టీఆర్ కలయిక అంటే యుద్ధం ఎలా ఉంటుందో చెప్పవచ్చు. ఇప్పుడే కాదు, ఈ కాంబినేషన్ గురించి వచ్చిన మొదటి వార్త నుంచే అభిమానుల్లో ఊహించలేని ఎగ్జైట్మెంట్ ఉంది. అంజలి సూపర్ స్టైలిష్ గ్లామర్ లుక్ తాజాగా దర్శకుడు ప్రశాంత్ నీల్ భార్య లికితా రెడ్డి ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ ఫోటో మరోసారి ఈ సినిమాపై హైప్‌ను పెంచింది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇద్దరూ ఒక నైట్ డిస్కషన్‌లో మునిగి మాట్లాడుతున్న ఫోటో ఒకటి.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది చూస్తుంటే.. ప్రాజెక్టుపై వారు ఎంతగా ప్యాషన్‌తో పని చేస్తున్నారు అన్నది అర్థమవుతోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ వార్ 2 షూటింగ్‌తో బిజీగా ఉన్నా, ఈ సినిమాలో కలిసే సమయంలో ప్రాజెక్ట్ స్పీడ్ మీద దూసుకెళ్లే అవకాశం ఉంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే హైదరాబాద్‌లో ప్రారంభమైయ్యింది. ప్రాథమికంగా జూనియర్ ఆర్టిస్టులపై కొన్ని సీన్లు తీశారట. వచ్చే ఏప్రిల్ రెండవ వారంలో ఎన్టీఆర్ కూడా ఈ షూట్‌లో జాయిన్ కాబోతున్నారని టాక్. ఈ లోగా మరో షెడ్యూల్ ప్లాన్ పూర్తవుతుండట. ఎన్టీఆర్ సెట్స్‌లోకి అడుగు పెట్టిన తరువాత ఇక వెనక్కు తిరిగి చూసే పనిలేదు. ఇది బిగ్ స్కేల్ పాన్ ఇండియా మూవీ కావడంతో మల్టీ లాంగ్వేజ్ టార్గెట్‌తో షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. హీరోయిన్ విషయానికి వస్తే, కన్నడ బ్యూటీ రుక్మిణిని కథానాయికగా తీసుకునే ఆలోచనలో ఉన్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె నటనకు మంచి గుర్తింపు రావడంతో పాటు, న్యాచురల్ స్క్రీన్ ప్రెజెన్స్ కూడా ఈ సినిమాకి అదనంగా ఉపయోగపడే అంశమవుతుంది. ఒకవేళ ఈ కాంబినేషన్ కన్ఫర్మ్ అయితే, ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది మరో కొత్త జోడీ అవుతుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ సినిమాకు భారీ స్థాయిలో బడ్జెట్ ఖర్చవుతుందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే సినిమా రిలీజ్ డేట్‌ను జనవరి 9న లాక్ చేశారు. సంక్రాంతి పండుగ సీజన్ టార్గెట్ చేయడం వల్ల బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ రావడం ఖాయం.

## సంబరాల యేటిగట్టు శ్రీకాంత్ ఫస్ట్ లుక్

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సంబరాల యేటిగట్టుతో తన కెరీర్‌ను న్యూ హిట్స్ కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ లో సాయి దుర్ఘ తేజ్ నెవెర్ బిఫోర్ అవతార్‌లో కనిపించనున్నారు.



బ్లాక్‌బస్టర్ హనుమాన్‌తో భారీ విజయం సాధించిన తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వెర్సటైల్ యాక్టర్ శ్రీకాంత్ ఇంపార్టెంట్ రోల్ పోషిస్తున్నారు. ఈ రోజు శ్రీకాంత్ బర్త్ డే. ఈ సందర్భంగా విషెష్ అందిస్తూ మేకర్స్ శ్రీకాంత్‌ని బ్రిటిషు పాత్రలో పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. రగ్గడ్ హెయిర్, గడ్డంతో బ్లాక్ కోట్ ధరించి ఫెరోషియస్‌గా కనిపించిన శ్రీకాంత్ లుక్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన కార్నేజ్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సంబరాల యేటిగట్టు చుట్టూ ఉన్న బజ్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళింది. సంబరాల యేటిగట్టు షూటింగ్ శరవేగంగా సాగుతోంది. భారీ బడ్జెట్‌తో సంబరాల యేటిగట్టు సాయి దుర్గ తేజ్‌కు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది.

## మార్చి 19, 2026న యష్ టాక్సిక్

రాకింగ్ స్టార్ యష్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' మీద ఉన్న అంచనాలు అందరికీ తెలిసిందే. ఈ మూవీని వచ్చే ఏడాది మార్చి 19న విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఉగాది, గుడి పడ్వాతో మార్చి 19న కొత్త సంవత్సరాన్ని ప్రారంభించడంతో పాటు, మార్చి 20/21న ఈద్ వేడుకలతో టాక్సిక్ భారతదేశం అంతటా సందడి చేయనుంది. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో టాక్సిక్ మూవీని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ ప్రాజెక్ట్‌గా టాక్సిక్ ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. భారతీయ ప్రాజెక్ట్‌గా టాక్సిక్ ఇంటర్నేషనల్ సినిమాటిక్ అనుభవాన్ని అందించనుంది. ఈ చిత్రం భారతీయ, అంతర్జాతీయ సినిమా రంగం నుంచి ఎంతో అనుభవం, ప్రతిభ ఉన్న వారినందరినీ ఒకే చోటకు చేర్చనుంది. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళం, మలయా ళంతో పాటు ఇతర భాషల్లోకీ డబ్ చేయనున్నారు. టాక్సిక్ విడుదల తేదీ ప్రకటన సందర్భంగా రాకింగ్ స్టార్ యష్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' నుంచి అద్భుతమైన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్‌లో కనిపించే మంటలు, చుట్టూ ఉన్న పొగ, హీరోని చూపించిన తీరు, ఆ గన్‌ను పట్టుకున్న విధానం, హీరో పెట్టుకున్న టోపీ ఇలా అన్నీ కూడా ఎంతో స్టైలిష్‌గా ఉన్నాయి. యష్ పుట్టిన రోజు సందర్భంగా రిలీజ్ చేసిన గ్లింప్స్ నేషనల్, ఇంటర్నేషనల్ వైడ్‌గా ఎంత వైరల్ అయిందో అందరికీ తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక వెంచర్‌కు అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన మేకర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు.







# ఉగాది స్పెషల్ ప్లాన్స్

ఒకప్పుడు ఉగాది అంటే కొత్త సినిమాల ప్రారంభోత్సవాలతో ఇండస్ట్రీ కళకళలాడేది. ఒక్క రోజులోనే 30-40 సినిమాలైనా లాంచ్ అయ్యేవి. స్టార్ హీరోల చిత్రాలతో పాటు అన్ని రకాల చిత్రాలు లాంచింగ్ లు అయ్యేవి. ముఖ్యంగా చిన్న సినిమాలు ఎక్కువగా ఓపెనింగ్ లు జరిగేవి. అయితే ఇప్పుడా పరిస్థితి లేదు. చిన్న సినిమాలు పెద్దగా నిర్మాణం జరగలేదు. నిర్మాణ వ్యయం పెరిగిపోవడంతో సినిమా నిర్మించడానికి కొత్త నిర్మాతలు ఎవరూ ముందుకు రావడం లేదు. ఉన్న పాతవాళ్లే అలాగే కొనసాగుతున్నారు. కరోనా తర్వాత పరిస్థితి మరింత జఠిలంగానూ మారింది. ఇప్పుడిప్పుడే ఆ పరిస్థితుల నుంచి బయట పడు తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఉగాదికి సినిమా ఓపెనింగ్ లు కనీస స్థాయిలోనైనా ఉంటాయని ఇండస్ట్రీ భావిస్తుంది. అలాగే ఇదే రోజు చాలా సినిమాలకు సంబంధించి నిర్మాణ సంస్థలకు అధికారికంగా అప్ డేట్ ను అందిస్తుంటాయి. మంచి గడియలు చూసుకుని విషయాన్ని మీడియాకి లీక్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో కొన్ని క్రేజీ కాంబినేషన్స్ కు సంబంధించి విషయాలు తెలిసే అవకాశం ఉంది. ప్రభాస్ హీరోగా %-%రాజాసాబ్%-, -%పౌజీ%-% తెరకకెక్కుతున్నాయి. రెండు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. అలాగే %-% స్పిరిట్%-% కి సంబంధించి సందీప్ రెడ్డి వంగా రెడీగా ఉన్నాడు. కాబట్టి ఈ మూడు సినిమాలపై ఆయా నిర్మాణ సంస్థల నుంచి ఏదైనా క్రేజీ అప్ డేట్ రావొచ్చు. అలాగే పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న %-%హరిహర వీరమల్లు%-, -%ఓజీ%-% సినిమాల రిలీజ్ విషయంలోనూ క్లారిటీ రావొచ్చు. వీరమల్లు ఇప్పటికే మే 9న రిలీజ్ గా ప్రకటించారు.%-% ఓజీ%-% కూడా రిలీజ్ తేదీ రివీల్ చేసే అవకాశం ఉంది. అలాగే అక్కినేని ఫ్యామిలీకి సంబంధించిన సినిమాలపై కూడా అప్ డేట్ ఇచ్చే ఛాన్స్ ఉంది. నాగచైతన్య హీరోగా కార్తీక్ దండు ఓ సినిమా చేస్తున్నాడు. అలాగే అఖిల్ లెనిన్ ప్రాజెక్ట్ ....నాగార్జున నటించబోయే సినిమా విషయాలు వెల్లడించే ఛాన్స్ ఉంది. అలాగే చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర రిలీజ్ ఎప్పుడు? అన్నది క్లారిటీ లేదు. దీనిపైనా క్లారిటీ వస్తుందని మెగా అభిమానులు కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.

## మహేష్ ఒడిశా షెడ్యూల్‌కి ముగింపు



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు29 సినిమాను రూపొందిస్తున్న విషయం తెల్సిందే. వీరిద్దరి కాంబోలో పుష్కర కాలం క్రితమే సినిమా రావాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల వాయిదాలు పడుతూ వచ్చింది. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కించుకున్న రాజమౌళి ఇప్పుడు మహేష్ బాబుతో సినిమాను షురూ చేశాడు. మహేష్ బాబు - రాజమౌళి కాంబో మూవీ హాలీవుడ్ సినిమాల రేంజ్‌లో ఉండబోతుందని, మరోసారి ఆస్కార్ స్టేజ్ మీద ఇండియన్ సినిమాను నిలబెట్టబోతుంది అంటూ ఫ్యాన్స్‌తో పాటు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఏడాదికి పైగా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేసిన రాజమౌళి ఇటీవలే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాడు. గత నెలలో హైదరాబాద్‌లోని అల్యూమీనియం ఫ్యాక్టరీలో మొదటి షెడ్యూల్ చిత్రీకరణ జరిగింది. మహేష్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా ఆ షెడ్యూల్‌లో పాల్గొంది. ఇటీవలే ఒడిశాలో రెండో షెడ్యూల్‌ను ప్రారంభించారు. తాజా షెడ్యూల్‌లో మహేష్ బాబుతో పాటు మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్నారు. ఇంకా పలువురు నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. ఈ షెడ్యూల్ సందర్భంగానే మహేష్ బాబు వీడియో ఒకటి లీక్ అయిన విషయం తెల్సిందే. మహేష్ బాబు లుక్ రివీల్ చేసిన ఆ లీక్డ్ వీడియోను సోషల్ మీడియాలో లేకుండా జక్కన్న టీం వెంటనే స్పందించింది. ఎన్నో జాగ్రత్తల మధ్య ఒడిశా షెడ్యూల్‌ను నిర్వహించారు. సినిమా గురించి ఒడిశా ఉప ముఖ్య మంత్రితో పాటు పలువురు మంత్రులు కూడా మీడియా ముందు వ్యాఖ్యలు చేసిన విషయం తెల్సిందే. ఒడిశా షెడ్యూల్‌ను రాజమౌళి ముగించాడు. షెడ్యూల్‌ను పూర్తి చేసుకుని హైదరాబాద్ తిరిగి రావడానికి ముందు అక్కడ ప్రభుత్వం నిర్వహించిన చెట్లు నాటే కార్యక్రమంలో రాజమౌళి అండ్ టీం పాల్గొన్నారు. మహేష్ బాబు, రాజమౌళి, కార్తికేయతో పాటు ఇతర యూనిట్ సభ్యులు సైతం ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొన్నటి వరకు షూటింగ్‌లో బిజీగా ఉన్న యూనిట్ సభ్యులు.. దాన్ని పూర్తి చేసుకుని చెట్టు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒడిశా షెడ్యూల్‌ను భలేగా ముగించారు. చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నమహేష్‌బాబు29 చిత్ర యూనిట్ సభ్యులపై స్థానికులతో పాటు నెట్టింట ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రస్తుతం మహేష్‌బాబు29 చిత్ర యూనిట్ సభ్యులు చెట్లు నాటుతున్న ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నందుకు గాను మహేష్ బాబు, రాజమౌళి ఇతర యూనిట్ సభ్యులకు ఒడిశా ప్రభుత్వం కృతజ్ఞతలు తెలియజేసింది. ఒడిశా షెడ్యూల్‌ను పూర్తి చేసిన రాజమౌళి తదుపరి షెడ్యూల్ కోసం ఆఫ్రికా వెళ్లే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి.

## "సీఎం పెళ్లాం" ప్రమోషనల్ సాంగ్

ఇంద్రజ, అజయ్, జయసుధ, సుమన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "సీఎం పెళ్లాం". ఈ చిత్రాన్ని ఆర్.కే సినిమాస్ బ్యానర్ పై బొల్లా రామకృష్ణ నిర్మిస్తున్నారు. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో "సీఎం పెళ్లాం" సినిమా ప్రమోషనల్ సాంగ్ లాంఛ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బొల్లా రామకృష్ణ మాట్లాడుతూ - రాజకీయ నేపథ్యంతో సాగే మంచి సందేశాత్మక చిత్రమిది. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి నాకు మిత్రులు. ఆయన ఇంట్రెస్టింగ్ స్టోరీ ఒకటి ఉంది అంటే విని ఇంప్రెస్ అయ్యాను. ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చాను. సీఎంగా అజయ్, ఆయన భార్య పాత్రలో ఇంద్రజ నటన ఆకట్టుకుంటుంది. మా మూవీ ప్రమోషనల్ సాంగ్ రిలీజ్ చేశ ఇంద్రజ, అజయ్ , జయసుధ , సుమన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "సీఎం పెళ్లాం". ఈ చిత్రాన్ని ఆర్.కే సినిమాస్ బ్యానర్ పై బొల్లా రామకృష్ణ నిర్మిస్తున్నారు. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి రూపొందిస్తున్నారు.




## "కింగ్ డమ్" సాంగ్ షూట్ కోసం శ్రీలంకకు విజయ్

హీరో విజయ్ దేవరకొండ తన కొత్త సినిమా "కింగ్ డమ్" సాంగ్ షూట్ కోసం శ్రీలంక వెళ్తున్నారు. ఈ సినిమాలోని ఓ లవ్ సాంగ్ ను ఈ షెడ్యూల్ లో చిత్రీకరించనున్నారు. వారం రోజుల పాటు ఈ షెడ్యూల్ జరుగనుంది. లవ్ సాంగ్స్ చేయడంలో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ స్పెషాలిటీ అందరికీ తెలిసిందే. "కింగ్ డమ్" లవ్ సాంగ్స్ కు కూడా ఆయన బ్లాక్ బస్టర్ ట్యూన్స్ రెడీ చేశారు. శ్రీలంక వెళ్తున్న విజయ్ ఎయిర్ పోర్ట్ పిక్స్ వైరల్ అవుతున్నాయి. రౌడీ ట్రెండీ సమ్మర్ వేర్ లో స్టైల్ ఐకాన్ గా కనిపిస్తున్నారు విజయ్. రీసెంట్‌గా రిలీజ్ చేసిన "కింగ్ డమ్" టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఏఐతో వీడియోతో రిలీజ్ చేసిన టీజర్ ఒరిజినల్ సౌండ్ ట్రాక్కు కూడా భారీ స్పందన వచ్చింది. "కింగ్ డమ్" చిత్రాన్ని యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి రూపొందిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. "కింగ్ డమ్" సినిమా మే 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.





షామా సికిందర్

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044